Digitized by eGangotri and Sarayu Trust. Funding by of IKS

Q23:226
35NA

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi.

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

Q23:226 8232
35NA
Srimadandhaskanda

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Q23:226
35NA
Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS
8232

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

❁❁❁❁❁

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Missing Page No. 1–70

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

60

అని చాలఁదడవు విచారించి సకలమునిజనతత్త్వవిచారమారకుం డగు శ్రీ
కుమారుని మారుని స్మరించు మాత్రి నల నారాయణకుమారుం డెదుటికి వచ్చి
నిలువంబడి వినయభయసంభ్రమంబులు ముప్పిరిగొన నిట్లనియె. 536

నను మది సంస్మరించితి ఘనం బగు నేపని గల్గె? వజ్రముల్
గాని గిరిపక్షముల్ పొడిగఁ గూల్చిన నీ కరిభీతి యంచు నుం
డునె? యది యున్నచో హరి యనుంగుసహోదరుఁ డుండె రుద్రుఁ డుం
డెను సుమబాణుఁ డెందుల? కనిం బొనరింప సహాయుఁడౌనొకో. 537

కలుకులకొలుకులె బాణము, లళికులమయమైన నారి యతిమందుఁడు నె
చ్చెలి చంద్రుఁ డిట్టి నాతోఁ, గలదే; పని శూరులకు నొకండు సురేశా. 538

భీరువు లబలలు నగు నం,భోరుహలోచనలు లేక, పురుషులు విరతిం
గూరని వారలు లేకయు, స్వారాజా! సంగరంబు సాఁగునె? నాకున్. 539

ఇట్టి నాతోడ నీవంటి బెట్టిదంపు, దట్టునకుఁ బనిగల్గుట యెట్టిదగునొ?
గోచరించుట లేదు నాకు సురనాథ! ఆనతిచ్చిన నీయాజ్ఞ నాచరింతు. 540

ఇట్లు పలుకు రతికాంతునకు శచీకాంతుఁ డిట్లనియె. 541

సురలకు నసురుల కన్యుల, కరవిందభవాది దైవతాధీశుల కె
వ్వరికిని జేయఁగరాని వొ,నరుతువు కార్యములు స్త్రీజనము బొసటగా. 542

ఎఱుఁగుదు నీ ప్రతాపము మహీయము సృష్టికి మూల మద్ది, నీ
గరిమము నీ వెఱుంగని ప్రకారముగా వచియించుచుంటి, శం
కరుఁ డతి భీముఁ డయ్యు నిను గాదిలి చుట్టముగా గ్రహించె, నా
హరి యజుఁ డేను దక్కొరు లహంకృతి వీడరె? నీదు ధాటికిన్. 543

నరనారాయణు లన్మునిప్రవరు లంతః స్తంభితశ్రీగళుల్
గర మాశ్చర్యము గొల్పు గాఢతపముల్ గావించుచున్నారు, స్వ
ర్గరమం గోరియొ? యేమొ? యే నరిగి "మీ కామంబు దెల్పుండు నే
వర మీ వచ్చితి" నన్నఁ గన్గొనరు నావంకన్ లవంబేనియున్.

కల రిలఁ దాపసుల్, వరము గైకొనుఁ డన్నఁ దిరస్కరించి మా
ర్వలుకనివారిఁ జూచితిమె? వారలగర్వ మదెట్టిదో? ధృతిన్
గలరు మహాత్ము,లీదృశము గర్వము మాపుట కేయుపాయముల్
గలుగమి నిన్ దలంచితిని, గామిను లచ్చర లుండ్రు తోడుగన్. 545

కన్నముస్న వసంతుండును మలయానిలుండును, కీరశారికాకలకంఠనీలకంఠాది
పరివారంబును జనంగలదు, నీకుం దక్క నిక్కార్యంబు దుస్సాధంబు నావుడుఁ బువ్వు
విలుకాండు. 546

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamwadi Math, VARANASI
Acc. No. ....

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

823:226
35NA

చ. వెలవెలఁ బాఱుచుం బలుకు భీముఁ ద్రిలోచను నాత్మనిల్పి యా
యలఘు లొనర్చుచుండిరి మహాతపమంచు వచించికూడ వా
రలఁ గలగుండు వెట్టుట కరంబు భరంబని యీ వెఱింగి నా
యలఁతితనంబు లోఁదలఁప కంపఁగ నెంచుట కార్యకారియే? 547

శా. ఏవాఁడేని మదస్త్రశస్త్రములఁ గై పెక్కించి సొక్కించి త
ద్భావంబుల్ గలఁగించి వామనయనాపాదాంబుజాతద్వయీ
సేవాధీనులుగా నొనర్పఁగల, నా శ్రీకంతుఁ బూజించు స
ద్భావు ల్లోఁగరు నాకు, నాయనబలె న్వారల్ కడుర్ భీకరుల్. 548

చ. మఱవఁగలేదు నేను, సురమండలమానితు నమ్మహేశు, మ
త్తరుణి ననుగ్రహించి నను దయ్యపురూపు గలట్టివానిఁగా
హరుఁ డొనరించె, నేమని యహంకృతిఁ జూపుదు సిగ్గుమాలి త
త్పరమగు భక్తకోటిపయిఁ, దప్పిది రెండవదై కలంపదే. 549

ఆ. ఇతరదైవతముల నెవరినేనియు మది,నిల్పి తపమొనర్చు నియమపరులఁ
గలఁచి రమ్మటన్న గడియ పట్టదు నాకు, హరునిభక్తు లన్న సడలువుట్టు. 550

క. ఉన్నయథార్థము చెప్పితి, మన్నింపఁగవలయు నెదిరిమాటాడుట త
ప్పన్న విశేషం బెఱుఁగుదుఁ, బన్నగభూషణుని పేరు భయమిడు నాకున్. 551

ఆ. చెమట పట్టుచుండెఁ జెలరేఁగెఁ బులకలు, గుండె యదరఁ దొడఁగెఁ గులిశహస్త!
ఇట్టి నేను బోయి యేమి సాధింతు నీ, కర్జ మొరులఁ బంపఁగలుగు శుభము. 552

చ. హరునయనాగ్ని భస్మమగు నంతకుఁ బూర్వ మెఱుంగనట్టి యీ
పిఱికితనంబు చచ్చి చెడి ప్రేతముగా జనియించుటే మొదల్
దొరఁకొనె నాకు; నీశు నెడ దోమయుఁగా నెటు లట్టులే ధురం
ధరు లగు శంకరార్చకుల దాపునఁ గా నణువేని సమ్మమీ. 553

ఆ. చేతనైన పనిని జేయంగ నేర్చునె,వ్వాడు గాని ప్రభువు పంచనేని
చేతఁగానిపనికి సిద్ధమై యేమి ప్రయోజనంబు చెప్పు మో సురేంద్ర! 554

వ. ఇట్లు కాతరుండగు పంకేజాతశరునకుఁ జేతోజాతునకు నింద్రుం డిట్లనియె. 555

చ. ఎఱుఁగవు నీ మహామహిమ, మీశ్వరుఁ డిప్పుడు నీదు నానతిన్
శిరమునఁదాల్చు, నే మగఁడు చెల్వకు నర్ధశరీరమిచ్చె? నీ
గరిమకు నింత కొండొకటిగావలెనే! ప్రబలంపు సాక్ష్య; మీ
శ్వరు జపియించు తాపసు లసాధ్యులె? నేనిది నమ్మనేర్తునే? 556

ఉ. ఈవు నిమిత్తమాత్రముగ నేగుము, సర్వము నిర్వహింతు రీ
రోవెల్లదుల్, మునుల్ సురసరోజముఖుల్ తము హెచ్చరింపఁగా

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
8232

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

భావము నిల్పఁ జాలుట యభావ్యము, నీదు మనంబు భీతికిన్
దావలమౌట యుక్తమె? వెతల్ గనిన ప్డది విస్మరింతువే. 557

వ. అని బలాత్కరించి బుజ్జగించుటకు మోమోడి మదనుం డర్ధాంగీకారమ్ము నెఱపి
నంత. 558

ఉ. కాలము కాకపోయినను క్ష్మారుహముల్ చిగురింపఁ గోయిలల్
చాలఁగఁ గూయఁ బూఁబొదలచాలు సుమంబుల జాలువాఱ ను
ద్వేలము లౌచుఁ జల్లనను దెమ్మెర లెల్లెడ నివ్వటిల్ల వా
చాలము లౌచుఁ దుమ్మెదలు స్వాదురవంబులు నించునంతటన్. 559

మ. నరనారాయణ మౌనిపుంగవులు విన్నాణంబునం బొల్చు న
ర్వర సౌభాగ్యము గాంచి యక్కజము భావంబెక్క సాక్కంప నె
వ్వరు నేనాఁడు నెఱుంగనట్టి దపురూపం బీ యకాలంపు భూ
తరుణీవిభ్రమ మేకతమ్మున నిటుల్ దైవాఱుటో? యం చొగిన్. 560

క. నలుదిక్కులు నిటునట్టును, గలయం గనుఁగొనెడి యంతఁ గలుకులు రంభా
దులు వచ్చి మ్రొక్కఁ దొడఁగిరి, తొలకరి మెఱపు లసు నీటుతో నతిముతిగన్.

తే. దగ్గఱకుఁబోక మదనుండు తద్వధూమ,ణుల దృగంతంబులం జేరి యొలపు దగ్గ
ఱకుఁ జనుచును దటస్థుఁడై రక్తిగొలుపు, భావములకుఁ దావలమయి పరిఢవిల్లె.

వ. ఈ వైఖరి యంతయుం గని నారాయణమునీంద్రుండు మనంబునఁ బొరింబొరిం
బొడము నుంకించు వికారంబును నిర్జితేంద్రియుం డగు కతన దూరమ్మున నిలిపి
జ్ఞానదృష్టి కతన నిందుని వెడఁగు జెయిదిని మూలముట్టుగా నెఱింగి యక్కు
రంగలోచనలం గాంచి సమందస్మితంబుగ నిట్లు వచించె. 563

ఉ. స్వాగతమే కదా! దివిజసంతతి నేలెడి స్వామికిన్ మహా
భాగునకున్; మఖాంశములు పంపుదురే? ద్విజపత్న్య; లెప్డు బై
రాగుల జోలికేగుఁడని రామల మి మ్మనిశొల్పకుందునే?
యో గజగామినుల్? దివిజయోషలు మీరిట కేల వచ్చుటల్. 564

ఉ. ఎందఱో మీకుఁగాఁగ యజియింతురు సోముని నగ్ని; దేవతా
బృందము సంతసించు క్రతులెన్నియొ నేతురు దీక్షతో; మరు
చ్చందనగంధులార! మది సర్వము వీడి తపించు మాపయిన్
డెందము వాఱి రాక ప్రకటించెడి మీ పొనరించు చైదముల్. 565

ఉ. ఉంపుడుకత్తె లాయనకు నో గజగామినులార! మీరు, నై
లింపవిభుండు "పొం" డనిన లేమలు వేలకువేలు తుంటవిల్ ...

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తెంపరిఁ దోడుచేసికొని తేఁకువ మాయది మాప వచ్చినా
రంపిన రాక తీరదుగదా! ప్రభుసేవకధర్మ మట్టిదే. 566

క. అతిథులు మీరిమ్యేడ ఫల,తతియుం గందములుఁ గలవు తఱితో నవి యా
హృతిగఁ గొని వచ్చినట్టులె, పతికడకుం జనుఁడు లేదు పని యిట మీకున్. 567

వ. మీ ప్రభువుతో మఱవక మా సేమంబును దెల్పుఁడని యూరుప్రదేశం
బఱచేతఁ జరచు నంతలో. 568

మ. ఒక బాలామణి చేటికాప్రతతితో నుద్భ్యాతిఁ గాంచంగ న
వ్వికచాంభోరుహనేత్రిఁ జూపి యిదిగో! వీక్షింపుఁ డీచాన మీ
సుకృతంపున్గని కాబలాఁకికి సురస్తోమంబు పాలించు నే
తకు మా యిచ్చిన కాన్కగా నిపుఁడు, మాంద్యం బేల పోపొండికన్. 569

తే. మూఁడులోకము లేలెడివాఁడు మీంద్రప్రభువు సహస్రాక్షుఁ డాత్మకుఁ బొల్చుగొనము
లం దొకటిమాత్ర మార్జించె నవులఁ గడమ,గొనము లార్జింపఁగలఁడేఁడు గొప్పవాఁడు.

తే. ఆ యలఘు సత్కరించుట యస్మదాదు, లందఱికిని నావశ్యక మక్కతమునఁ
బ్రభువునకు నిట్టిబహుమతి పంపుచుంటి,మేగుఁ డీపెను గొని మీర లింద్రుకడకు.

వ. ఇట్లు నారాయణుం డచ్చరమచ్చెకంటులతో ముచ్చటించుటయు సద్దేవవేశ్య
లించుక చనవు చిక్కటంజేసి యమ్ముని కిట్లనిరి. 572

ఉ. ఈ రమణీలలామయును నీయమ నెచ్చెలిపిండు నిప్పుడే
యీరు వచించు చొప్పునన యేగెద రింద్రుని గొల్వ; నేము మీ
తోరపుఁ బేర్మి కిక్కలయి తోయజలోచన! దేవదేవ! యిం
పారఁగ నిన్నుఁ గొల్చు పనికై యిటనుండెద మానతీఁగదే. 573

క. తపమునకు వలయు నేమే, యుపకరణము లవ్విఁ గూర్తు మొక్కింత తపో
విపరీతపుఁ జెయ్వుల నొన,రుప మింతయుఁ నిక్కమని యెఱుంగు మహాత్మా. 574

చ. కపటముగా గణింపకుము కారుణికోత్తమ! మానిచంద్ర! నీ
దుపరిచితిన్ దృజింప మదిఁ దోఁచదు స్వర్గముకన్న మిన్న నీ
కృప లభియించి నీ తపము నెల్లప్పుడుం గనుచున్ సపర్యచే
యుపదవి కన్న నొండొకటి యుండునె? స్వర్గము మోక్ష మేదియున్. 575

వ. ఇట్లుపరోధించుటయుఁ బ్రతిచెప్పనోపక నారాయణుండు తనలో, 576

ఉ. వచ్చిన వీండ్రఁ గాంచి యలవాసవు మోసమటంచు నెంచి యా
పొచ్చె మెఱింగినట్లు సురముఖ్యునకున్ విశదీకరింప నే

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

నిచ్చపలాక్షి నేల సృజియించితి? మిన్నక యుందు నేని వీం
డ్రిచ్చిన వింత గైకొనక యేగెడివాం డెట్టు వచ్చి రట్టులే. 577

ఉ. మానము మాని పోవిడిచి మానిని నొక్కతె సృష్టిచేయు టే
దీనత తే, దహంకృతియె దీనికి మూలము; దాని వీడఁ డే
మాని యతండు నావలెనె మాయకు లోనగు, సంసృతిప్రదం
బౌ నదియం చెఱింగియు నహంకృతి పాలయినాఁడ నెట్టనన్. 578

ఉ. ధీరత గోలుపోయితిని దేఁకువఁ దక్కితి లోఁకువై యహం
కారములో మునింగితిని, గానను లచ్చర లీడనుండ సం
సారము కాక యేగతిని సాఁగుఁ దపం? బది సాఁగ నేని న
న్నాఱడి వెట్ట గే? మునిజనాగ్రణు, లేమి యుపాయ మింకిటన్. 579

క. కసరినచోఁ బోవుదు రీ, బిసరుహలోచన, లహమ్ము పెంచునదియకా?
కసరుట, కోపము మిక్కిలి, విస మది మానులకు దోసఁగు వీక్షింపంగన్. 580

తే. అన్నిదోసమ్ములకు మూల మహమయౌట, మాని దానిఁ ద్యజింపఁడయేని చిక్కు
దెచ్చికొను నంచు నచ్చరతీవబోండ్లు, తెల్పి రివ్వాంఛ్రి గురువులు తెల్లమింత. 581

ఉ. నీచులనుండియుం దగిన నీతులు గొన్ని గ్రహింపవచ్చు నా
లోచన దోఁప కీచపలలోచనలం దిటు చిక్కుకొంటి సం
కోచము దక్కి యీ కుసుమకోమలు లిమ్మెడనుంట కొప్పుచోఁ
గాచము కన్న నీచమగుఁ గాని రహింపదు మత్తపం బహో! 582

ఉ. ఇంతకుమున్ను దేవపతి యెన్నియొ విఘ్నములన్ ఘటింప నా
వంతయుఁ జంచలింపమికి నాతఁడు చింతిలి వీండ్రి నంపుటల్
స్వాంతమునం దెఱింగియును జానలమాయలఁ జిక్కుకొంటి నీ
యింతులఁదోలు టెట్టు? లిపు డేది యుపాయ మపాయ మేర్పడెన్. 583

క. కోపముకన్నను మునులకుఁ, బాపం బొండొకటి లే దుపాయమున నెటో
యీ పడఁతుల నంపందగు, శాపాయుధులైన వారిసడి గనకుండన్. 584

వ. అని చాలసేపు వితర్కించి యమ్మానినుల నుద్దేశించి. 585

ఆ. ఎంతనేమ మూని యే బ్రహ్మచర్యంబు, సలుపుచున్న వేల్పువెలవెలందు
లిచటనుండుటకు సహింపదు లోకంబు, వరము గోని చనంగవలయు మీరు. 586

క. కోరికొనుఁ, డేదొ వరమును, స్వారాజ్యమునందు నుండు చానలు మీ రం
భోరుహలోచన లేవర, మారంగోరెదరొ? తెల్పుఁ డది నేనిత్తున్. 587

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. ఇట్లనిర్దిష్టంబుగా నారాయణుండు వాక్కు జాఱుటయు నాటకర్త్రి వేల్పుజవ రాండ్రిమ్మహనీయుని మూర్తిసౌకుమార్యంబునకును బలుకుల తియ్యందనమ్మునకును మరులుగొనియుండుటం జేసి మందస్మితసుందరవదనారవిందమ్ములు చెలువు వలపు సౌరు వెలువరింప నందఱు నైకకంఠ్యమ్ముగా నిట్లు ప్రార్థించిరి.

ఉ. ఇచ్చెదమంటి రే వరము నేని, తపోధను లాడి తప్పఁ బో
రిచ్చ మనంబునం దిముడ దేము నినుంగను టాది స్వర్గము
న్నచ్చుటలేదు తత్పతియు నచ్చుటలేదు యథార్థమింత మే
మిచ్చక మాడుచోఁ దెలియరే? సకలజ్ఞులు మీర లో మునీ! 589

చ. కలుగదు వేశ్యకుఁ బలపు కాముని గాంచిన యప్పుడేని, యఁట
పలుకది నిక్కమే యెఱిఁగి పల్కిరి సత్కవు; లట్టి భోగపుం
జెలులకు మాకు నీ యెడలఁ జిత్తము చిక్కెన, దేము స్వర్విభుఁ
గొలువఁగ నేగిన న్నినుఁ దగుల్కొను చిత్తము వెంటవచ్చునే? 590

ఆ. చిత్త మిచటనుంచి చెలువల మేము కే,వలము బొందితోడ స్వర్గమునకుఁ
బోదుమేని వేలుపులతేని కీగుట్టు, తెలియఁబడకయున్నె? తెలుపు మనఘ. 591

తే. సిగ్గు భూషణమగు నెల్లచెలువలకును, గాని యది వేశ్యలకుఁ గొఱగా దటనిరి
అక్కతమ్మున మా హృదయంబు విప్పి, చెప్పుచుంటిమి మనవిని జిత్తగింపు. 592

క. అశరీరస్వర్గమ్మును, బశువిశసన మాచరించి బహుళతపములఁ
గృశియించి కోరుదురుకద, సశరీరస్వర్గసుఖ మొసఁగు మా పొందుల్. 593

క. పురుషార్థంబుల నిదియుం, బురుషార్థం బగుటఁ జేసి పురుషోత్తమ! మా
వర మిట్టిది యిడి యస్మ, త్పరిచర్య పరిగ్రహింపఁ బ్రార్థన మనుడున్. 594

వ. నారాయణుండు తన మనంబున నియ్యది "చిలికి చిలికి గాలివాన"గాఁ బరిణమించినదని చింతించుచు దివ్యదృష్టిం దిలకించి భావి సమస్తము కరబదరంబుగా గోచరించుటయు. 595

ఉ. మీ వర మే నొసంగితిని మీఁదటి జన్మమునందు మీరు నఁ
భావజకేళిఁగూడి సుఖపారము గాంతురు గోపకాంతలై;
యీ వర మప్డు భుక్తమగు నీ భవమందు సమంజసంబు గా
దో వరవర్ణినుల్? త్వరగ నూర్వశిఁ దోడ్కొనిపొండు నాకమున్. 596

వ. ఇట్లు సుప్రసన్నుండు నారాయణుండు వరం బొసంగుటకు నయ్యప్సరఃకామినులు సంతసించి సఖీసమేతయగు నూర్వశిం దోడ్కొని చని గతంబు సర్వం బింద్రునకు నివేదించి యూర్వశిని నాపె చెలికత్తియలను జూపి. 597

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. ఈపె తదూరుజాత, చెలు లిందఱితో జనియించె; సమస్మహా
తాపసు తాపసప్రతిభ తన్వులకున్ వశమానె? మాన్ప; నే
శాపము పాలుగాక యిటు సన్నిధిఁ జేరితి మాతె చాలు, ని
ర్లేపుఁడు, మానులంగనమె? లే రిటువంటి మునీంద్రు లెయ్యెడన్. 598

మ. సృజియింపన్ భరియింపఁ బెంప నల మానీంద్రుండు దక్షుండు ని
ర్వృజినుం డాయన లోఁగఁజేయుటకు మే మే బ్రాఁతి? మారుం డటన్
ధ్వజమెత్తం గలఁడేమి? కోటి మదనుల్ తత్తుల్యులే? దేవ! సా
మజయానల్ మరు లొందు వాని నెటు లస్మత్కృత్యము ల్లోఁగొనున్. 599

క. ఇరువురు నిసువురె యందొ, క్కరి కొక్కరు తీసిపోరు కమనీయులు బం
ధురయౌవనులయ్యుఁగడున్, విరక్తు లస్ఖలితు లెందు విముఖులు తపసుల్. 600

ఉ. అక్కడ నుండిపోద మను నంతకు వచ్చెను మా ప్రవృత్తి, యా
చక్కఁదనంబు నెన్నుడుల జాణతనంబును మాకకాదు స
మ్యక్కవితాధురంధరుల కైన నుతింప వశంబుగాదు మే
మెక్కడ? వారి లోఁబఱచు టెక్కడ? యేమి వచింతు మో ప్రభూ. 601

వ. అని యూర్వశిం గేల నిర్దేశించి. 602

ఉ. ఈ కమలాక్షి యం దొక మునీంద్రునియూరువునందుఁ బుట్టె నీ
యాకృతి యెవ్వ రెయ్యెడలనేని గనుంగొనిరే? మహేంద్ర! నీ
కీ కమనీయమూర్తి ని మునీంద్రులు కానుక వెట్టినారు వా
రేకలికిన్ వరించి తప మెట్లు త్యజింతురొ; నీకె తెల్లమా. 603

ఉ. ఇంతకు వారు నీ పదము నిచ్చ గడించు తలంపుతోఁ దపం
బింతగఁ జేయుచుండిరని యీవు దలంచితి, తత్తపంబు శ్రీ
కాంతుపదం బొసంగినను గైకొను నట్టులులేదు కాళికా
కాంతుని గూర్చి యమ్మునులు గాఢముగాఁ దపియింతు రెందుకో. 604

క. ఏ కామమ్మును లేకయె, లోకోత్తరమగు తప మతిలోకులు మానుల్
చేకొని రని తోఁచెడి నో, నాకాధిప! కాతరతఁ గనం బని గలదే. 605

వ. అమ్మునులు నీకుఁగాని వేఱొకరికిఁగాని బాధకులుగారు. మృదుస్వభావులు, మహానుభావు; లందును నీపె క్షేముని యూరువున జనించె నాయన సౌమనస్య మన న్యాదృశము. ఆయన నారాయణుండు. అది యాఖ్యామాత్రము కాదు. సాక్షా న్నారాయణుండే. నీ యనుగ్రహమ్ముకలిమి నమస్మహనీయుని దర్శింపఁ గల్గు టయకాక యభీష్టంబగు వరంబుగూడఁ జేకొనివచ్చితి మనవుడు నిలిపేంద్రుం డా వరమ్మెట్టిది యనుటయు నయ్యచ్చరలు దత్స్వరూపంబు సర్వంబును నివేదింప వాస

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

వుండు సంతసించె నియ్యది నరనారాయణుల తపోవృత్తాంతం బని వచించు సూతుని
శౌనకాదు లభినందించి పూజించి యిట్లు ప్రశ్నించిరి. 606

ఉ. ఏ వరమిచ్చె మౌనులకు నిందుకళాధరుఁ? డే వరంబు గా
నీ వరియింపనట్టి కడు నిస్పృహు లౌదురుగాక వారు; స
ర్వావనుఁ డమ్మహేశ్వరుఁ డుదారుఁ డొసంగక మానఁడంచు మా
భావము చెప్పు నవ్వరము వైఖరి మాకెఱిగింపు నాన్రుర్మ. 607

వ. సూతుం డిట్లు వక్కాణించె. 608

క. చిరము తపించిన పిమ్మట, నరనారాయణుల కసమనయనుఁడు గనన్నై
పరమదయాకరుఁ డాదర,భర ముప్పతిలంగఁ బలికెఁ బరమేశుఁ డిటుల్. 609

క. ఏకోరికయుఁ లేకయె, లోకోత్తరమగు తపం బలోలాశయులై
పేఁక నొనరించు మీహృ, త్పాకంబెఱిఁగియును మీకు వరదుఁడ నైతిన్. 610

వ. ఏదేని వరంబు గోరికొనుం డను మహేశ్వరునకు దండవత్ప్రణామం బొనర్చి నర
నారాయణులు దేవా! యీ బ్రహ్మాండంబెల్ల నీ స్వరూపంబు, అష్టమూర్తివగు
నీకు వెలియగు పదార్థం బెందును లేదు, పంచకృత్యంబులును దత్తన్మూర్తిభేద
మ్ములచే నీవ యొనర్తువు, నీ లీల లనంతంబులు, వాని తత్త్వమ్ము నెఱింగినవారు
మృగ్యులు. 611

తే. నీభయమ్మున వీచు ననిలుఁడు, వెలుఁగు,నసలు డర్కుఁడు నమృతాంశుఁ డాకసంబు
నీకు శీర్షంబు నిన్నెన్న మాకుఁ దరమె? అఖిలగీర్వాణనుతిపాత్ర! యనలనేత్ర. 612

వ. ఇట్లు పరిపరివిధమ్ముల సన్నుతించి దేవా! ఆదిదేవుండవగు నీవు వరదుండవై
కోరుకొండనిన నేము కోరకుండుట కెవ్వరము? మా యెడల నీవు విలక్షణ ప్రభా
వంబు గలుగునట్టు లనుగ్రహింపు మనవుడుఁ బరమేశ్వరుండు. 613

సీ. నరసుర గరుడ గంధర్వ రాక్షస, యక్ష పన్నగుల్ మిముఁజయింప రని నెదిరి
అనలంబు ననిలంబు నప్పును భూమియు, గగనంబు మీకు లోఁగనివి గావు
పాశుపతాదిక పరమాస్త్ర శస్త్రమ్ము, లపకారమును మీకు నాచరింప
వాథర్వణంబులౌ నాభిచారిక దుష్ప్ర,యోగంబులెవియు మిమ్మొత్తరయ నేర

తే. వెక్కుడు వచింపనేల నన్నెదిరికూడ, మీరలు జయింపనేర్తు రమేయశక్తి
ననుచు వరమిచ్చి యంతర్ధి నందె హరుఁడు, వారె కృష్ణార్జునులుగాఁగ వఱలి రివల.

వ. అమ్మహామహు లప్పుడప్పుడు ధర్మోపప్లవంబు గలుగు నెడలఁ దదుద్ధరణార్థం
బవతరించుచుందురు, నావుడు శౌనకాదులు నారాయణావతారుండగు శ్రీ
కృష్ణుండు రుక్మిణిం బెండ్లియాడిన చరిత్రంబు వినవలంతు మని కోరుటయు, 615

రుక్మిణీ వివాహలీల

క. శ్రీమదద్రిజతధరాధర, ధామ! సుధామంజుధామ! దైవతవర్గ
క్షేమ నిధాయక! సత్య! నిరామయ! కవిజీవ! మల్లికార్జునదేవా! 616

వ. సూతుం డిట్లు వక్కాణింపం దొడంగె. 617

తే. కలఁడు భీష్మకుఁ డను ధరాతలమహేంద్రుఁ
డతని కావిర్భవించె లక్ష్మ్యంశమునఁ గు
మారి కడఁగొట్టు సంతుగా మఱియు నాపె
కన్న లున్నారు రుక్మ్యాదు లతులబలులు. 618

క. ఆ కన్నియ జన్మించిన, పాకంబెట్టిదియొ శంభుపైఁ దత్సతిపై
ధీ కడుఁ గలిగి ప్రవర్తిలు, నే కాలము వారి నోములే నోఁచుఁ దమిన్. 619

ఉ. పెండిలికాక పూర్వ మల భీష్మకనందన యాడు నాటలం
దుండెడిఁ బార్వతీపరిణయోత్సవ మాది విశేషము, ల్మదిన్
దండధరారి నెల్లపుడుఁ దత్పరతన్ జపియించుఁ గృష్ణు నా
థుండుగఁ జేయుమం చడుగు దుర్గను దోషితభర్గ నర్మిలిన్. 620

ఉ. యాదవవంశమం దుదయమందిన కృష్ణుఁడు విష్ణునంశ మం
చాదళదబ్జనేత్రికు స్వయమ్ముగ నమ్మిక యుప్పతిల్లెఁ బైఁ
గా దనుజుండు కంసు నలకంసుని యేచుఁగు మల్లురన్ మను
ష్యాదుల బాల్యమందు నతఁ డంత మొనర్చుట యాపె విన్నదై. 621

వ. ఉన్నకతస నీఘనకార్యంబులు పౌగండవయస్సునంద సాధించుట విష్ణ్వంశ
సంభూతునకుం దక్క నితరులకు సాధ్యమ్ములు గావనియు నెట్టులేని యప్పురుషో
త్తముం బెండ్లియాడి జన్మంబు కృతార్థం బొనరించుకొనవలయుననియు నందులకు
భక్తజనకల్పద్రుమాయమానంబగు నాదిమదంపతులచరణంబే శరణం బనియు
నాపె సర్వదా తన్మయంబు లగు నాటపాటలతోఁ గాలక్షేపం బొనరించుచుండు.

ఉ. అంతట యౌవనం బుదయమయ్యె లతాంగికి, నేమి చెప్ప నిం
తింతలు కన్నులేమి యొకయింతయుఁ గాని వలగ్నమేమి? య
త్యంతము వెల్లనైన రదనాళి తళత్తళలేమి! మెట్టనై
దంతములన్ బనందునకుఁ దార్చెడి వాతెఱ యేమి సర్వమున్ 623

వ. సుకవిజనవర్ణనీయం బగురీతి నొప్పారు నప్పుడఁతికిం దగిన వరుండు సర్వథా చేది
దేశాధీశ్వరుండును సమంకురితయౌవనుండును బలపరాక్రమోపేతుండు నగు
శిశుపాలభూపాలుండకా నిశ్చయించి రుక్మిణియన్న రుక్మి యనువాఁ డతనికిం

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

జెప్పి యొప్పించి తల్లిదండ్రులిల నమ్మతింపంజేసినఁ దల్లిదండ్రులు రుక్మిణికి మంత్ర
నమ్మన నెఱింగించి యిట్లనిరి. 624

ఉ. అందమునందుఁగాని మరియాదలపట్టునఁగాని బాహుశౌ
ర్యేందిరయందుఁగాని మఱి యేవిషయమ్మునఁగాని చేదిరా
ణ్ణందనుఁబోలఁ గల్గునరనాథతనూభవు లెందులేరు నీ
యందము వానికిందగిన డాతఁడు నీకుఁదగుఁ గదమ్మరో. 625

క. కంచపుఁబొత్తును మఱియుఁ, మంచపుఁబొత్తు నలరారు మనబందుగులం
దెంచినఁ దాదృశులుండరు, వంచన లేదిందు నొక లవంబును దల్లీ. 626

తే. అన్న స్వయముగఁజూచి సంపన్నుఁడైన,యతనిచందమ్ము చెప్పె మేమంతకన్న
మున్న యెఱుఁగుదు మతఁడు సమున్నతకుల, సంభవుం డాతనికి నీవు చాన!తగుదు.

తే. కొమిరె? నీ యంద మొప్పులకుప్పయగుట, నీకుఁ దగిన సంబంధమ్ము దేకతీర
దని విచారించుచుండ నీయన్న వెదకి, తెచ్చినాఁడమ్మ! మిక్కిలి ధీరుఁడతడు. 628

క. మామదికి నచ్చెఁ బూర్తిగ, నీమదికి న్నచ్చవలయు నెలఁతరో? ప్రీతిమఁ
శ్రీమంతము చూచుటకొఱకై మనరుక్మి యిటఁ దెచ్చె నరయుము తల్లీ. 629

వ. అని చిత్రపటమ్ముఁ జేతి కీఁబోవుటయు నా శీలవతీలలామంబు. 630

ఉ. అమ్మరో! నాకు నన్యుల గుణావళితోఁ బనిలేదు తేఁడు లం
దమ్ములు లేకపుట్టుదురె? తామరసాలయ యున్నచోట నం
దమ్మటుమున్నయుండెడిఁ బదంపడి యాపె ప్రవేశమా నట
న్నమ్ములకెత్తియయ్యెడఁ గసంబడు, సిద్ధుల కుండకుండునే. 631

ఉ. ఎందఱఁ బెండ్లియాడు నొకయింతి? యొకానొకనిఁ వరించు తేం
డ్లందఱు నందగాం డ్రగుదు, రానడితోఁ బనిలేదు సుంత;గో
విందుఁడు నాకు భర్త, యల విక్రమశాలి దయాలవాలు నా
డెందము సంస్మరించెడిఁ గడిందిగ; మాటలు వేయునేటికిఁ. 632

మ. అతఁడంగీకృతిఁ జూపినఁ సరియె లేదా? నేను బెండ్లాడఁ బ్రా
కృతు నెవ్వానిని, సార్వభౌమునిసుతుండే యాత మవ్వాఁడు నా
మతికి న్నచ్చఁడు బాల్యమాది యతని న్మన్నించి నుచ్చిత్త సం
స్థితుఁ గావించి యజింతు నాతనిదె మచ్చిత్తంబు నాహస్తముఁ. 633

క. చిత్తము హస్తము నొకచో, నత్తినయుపయమము యుక్త మటుగాకున్నఁ
జిత్తము శివుమీఁదఁ మఱి, బత్తి యుపానహపుటుక్తి ప్రిత్యతుమగుఁ. 634

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

వ. ఇట్లు ఖండితమ్ముగ నుడువుచు శిశుపాలుని చిత్రపటము కేలనేసి యంటక
నిరాకరించుటయు సలదంపతులు. 635

ఉ. చీ కుక్కదయించెఁ గృష్ణునెడఁ జిత్తము నించిన దాత్మజాత, య
మ్మక్క! సుతుం డతండనిన నాఁడిమాటల నాడు లేశమున్
లెక్కఁగొనండు గొల్లయను లేకియనున్ దనసచ్చు చైద్యునిన్
దక్కిన నాతఁడొప్పఁ డెటుదైవము సేయఁదలంచెనో కదా! 636

వ. ఇట్లు చింతిల్లుచు గతంబు సర్వంబు కొమరున కెఱింగించుటయు నతఁడు శ్రీకృష్ణు
నెడల నాబాల్యద్వేషి యగుటం జేసి మండిపడి యిట్లను. 637

ఉ. ఆతఁడు గొల్లఁడే యగునొ? యాదవుఁడే యగునో? యెఱుంగరా
దాతనిపుట్టు నందునిగృహమ్మున, నచ్చటనే పెరింగె నా
వ్రేతలయిండ్లనే కుడుచు వేఁదుఱు వ్రేతలఁ గూడి మాడుఁ బ్ర
ఖ్యాతులు కన్య నిచ్చెదరె? యాతని, కన్నియు దుర్గుణమ్మలే. 638

ఉ. ఆతనిపుట్టువున్ గుఱించి యందఱు నన్నివిధాలఁ జెప్పికొం
డ్రో తలిదండ్రులార! యెవఁ డున్నది యున్నటు సెప్పనేర్చుఁ, గ
వ్యాతులు గొన్ని మష్యఁగల యూరికి వేఱొక తండ్రి చేర్చె నం,
డ్రాతఁ డటుల్ పొనర్చుటకు నల్లిక లల్లుదు రేవి యేవియో. 639

తే. అమ్మవారు పుట్టినదఁట? అసలు నందు
నింట, నటు పుట్టుటకు నాపె కేమి యట్టి
యవసరము కల్గెనో? కృష్ణు నచట డించి,
తండ్రి యయ్యాఁడుసిసువును దనకుఁగాఁగ. 640

తే. తెచ్చికొనెనంట! పదపడి వచ్చి కంసుఁ
డాఁడుసిసువు నంబరమున కట్టె యెగుర
వైచి యసి యొగ్గెనఁట? యెంత వాస్తవంబొ?
ఆపె నిజరూపమును జూసి యరిగెనంట. 641

తే. వర్షఋతు వద్ది శ్రావణబహుళపక్ష, మప్పుడు యమున పాఱెడిరీతి యతిభయంక
రమ్ము పాముమీసమ్ములు రహిని దెగ్రించి, పాఱునది వసుదేవుఁ డెప్పగిదిదాఁటె?

తే. యమునపాయ యిచ్చినదఁట! అట్టి దృశ్య, మెవరుచూచిరి? మనకేల? యీయవస్థ
సంశయగ్రస్తమయినట్టి జాతివాని, కేల యీవలెఁ గన్యక నెఱిఁగి యెఱిఁగి. 643

వ. ఆమె కేమి తెలియు? నాయీయంశమ్ము లెఱింగించిన పిదప నాపెయే యీ
యుద్యమమ్ము నుండి విరమించునని తలిదండ్రుల సమాధానపఱచి యొక్క తఱి
నిట్లనియె. 644

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. వినియుందువు శిశుపాలుని, ఘనత సతం డందగాఁడు క్షత్రియజాతిన్
మనబందుగు లందఱిలో, వనజానన! యతనియట్టివాఁ డొకఁడున్నే? 645

ఆ. అతనిఁ బెండ్లియాడి యమ్మకు నయ్యకు, నాకుఁ బేరుదెమ్ము నాతిమిన్న!
కృష్ణుఁడెవఁడు? వానియెమ్మెలు కలగూర, గంపమాద్రి నుండుఁ గలుపితములు. 646

క. జాతి యొకతీరు పిమ్మట, నీతియు నొకతీరు, ధరణినేత లతనికిన్
గూఁతుల నిత్తురనుచు మ, చ్చేతమునన్ విశ్వసింప శీతాంశుముఖీ. 647

ఆ. ఇచ్చుఁగాక యెవఁడొ? యొదులకుంగొఱ, గానివాఁ డతండు కయికొనియెడిఁ
గాక మనకు నేల? ఘనకుటుంబపుదాన, వేల నీకు నిట్టి యిచ్చవుట్టె. 648

క. మరలించుకొనుము బుద్ధిని, మఱియొక మర్మంబుగలదు మనసీయఁడు ము
ష్కరుఁడు జరాసంధుండు కొ, మిరెకు వితంతుతనుగూర్చె మీఁ దరయమిచే. 649

క. కంసునిజంపిన మాతుల, పాంసుఁ డిష్వాసిన్సైఁచువాఁడగునే? యు
చ్చాంసుండు జరాసంధుఁడు, హింసించియె తీరుఁ దప్ప దేగతినైనన్. 650

మ. మొదలన్ వంగడమందు లోప, మది యామోదించినన్ బిమ్మటన్
బెద రీలాటిదొకండు, చేదిపతి కీపెన్ ముందు సూచించి యా
పిదపన్ గృష్ణున కిచ్చుచో నితనికిన్ భేదించుఁ జిత్తమ్ము వీ
రుదయచ్చౌర్యులు చంపకుండుదురె? యీ యుద్రేకి నెల్లేనియున్. 651

క. కీడెంచుచు మేలెంచుట, పాడికిదూరంబు, పైకిఁ బ్రత్యక్షముగాఁ
జీడగన పట్టుఁగద? పూఁ, బోఁడిరొ? మనకేల లేనిపోనివి యిడుమల్. 652

క. మనకు జరాసంధునకున్, వనజానన! చెల్మిగలదు వైరంబిది గూ
ర్చును వేయునేల? వైదువు, తనము నిలిపికొనుము చైద్యుదయితవయి చెలీ. 653

తే. కృష్ణుమీఁద జరాసంధుఁ డెదిరెనేని; వెట్టిగొల్లలు దక్క నే పృథివిపతులు
సాయపడరు కృష్ణుఁడు బలశాలి యయ్యు, నూఱుకాకులఁ గోకిలతీరు సుదతి. 654

క. నీ మేలుగోరి చెప్పెడి, నామాట లనాదరించిన న్నీకగు నా
బామను నేనెటు చెప్పుదు, వేమాఱు నొన్టఁ బిదప వ్రేఁగగుఁ దల్లీ. 655

క. నీయందము నీచందముఁ, దోయజదళనేత్ర! యెట్టి దుఃఖమ్మును బో
సేయవని యెఱుంగుదు స, ల్పాయుష్కుని బెండ్లియాడి యవి చెఱిచెద వే. 656

ఉ. నల్లనిరూపు మేన రతనంబులు దాల్పఁడు కేకి యీకెలన్
మొల్లముగాఁగ నెల్లపుడు ముందల మోపెఁ డలంకరించు ను
త్ఫుల్లదలాక్షుఁ డన్నదియెపో? సుగుణంబది చారునేత్రి! యా
పల్లత లంకురించు నొకపాటి యపాత్రపు లక్షణం బగున్. 657

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. "చచ్చెడివాని కన్ను" లను సామెత నీవును విన్నదే యెహో
హెచ్చుగ నాదు నోట వదరింపకు మాతని జోలి మాను మేం
బొచ్చెము నీయెడన్ సలుపం బో నిది వచ్చు విపత్తెఱింగి సూ,
నచ్చంగం జెప్పుచుంటి మది నాటినచో సుఖ మబ్బుం బిమ్మటన్. 658

వ. ఇట్లు తోంచినట్లెల్ల వ్యాకరించు నన్నకుం బ్రత్యుత్తరం బీయక రుక్మిణి యెట్లని నాకు శ్రీకృష్ణుండె పతియను మనోనిశ్చయమ్ముతోం గాలక్షేపమ్ము సేయుచు సంకులకుం బరమేశ్వరారాధనంబ కర్తవ్యంబనియు, నందును బ్రకృతమ్మను కూలించునది మానసికారాధనంబనియు నిశ్చయించికొని, సర్వదా తదేకపరాయణయై యుండె నట్లుండి వెండియు. 659

మ. జననీ! పార్వతి! నీవు శంకరు నెటుల్ సాధించి పెండ్లాడితో
వినియుంటిన్ దపముం బొనర్చితివి నీవీంకం దపంబుల్ బొన
ర్చిన స్త్రీలుండరు, లేరు పూరుషులు నిన్ సేవింతు నే మూఢభ
క్తిని, గృష్ణున్ బతిం జేయుమమ్మ? వినతన్ గేల్మోడ్తు నీకెప్పుడున్. 660

ఉ. ఆయనయందు నన్నకు ననాదృతి మెండుగ నుండె నేవియో
హేయములాడి తల్లికిని నేవము పుట్టగంజేసెం దండ్రికిన్
జేయునదేమి? యేను గడిదేఱినదాననుగాను నాకు నే
సాయము లేదు నీకృపయె సాయ ముపాయ మపాయశూన్యమున్. 661

ఉ. ఆయన కెట్లు నా హృదయ మాకలితంబగు నుత్తరమ్ములన్
వ్రాయుట కన్నెకున్ దగని వైఖరి యంతిపురంబుదాన న
న్యాయముగాం బరాత్పరునియంశము గాదని తేని నేనినో
చేయియుం జేయియున్ గలుపు చిక్కుదయించె నెటుల్ భరింతువో? 662

క. అనుకొన్న వరుని బెండ్లాడు నెడన్ గష్టించు నే పడుచు నిన్నుం దో
డనుకొని కోరంగవలె న,వ్వనంటలు సెప్పం జుమి నీతపము కన్నెలకున్. 663

క. నిను నమ్మికొంటి నమ్మరో!, ననుం జైద్యునిపాలనమ్మునం జొన్పక కృ
ష్ణునియింటిం జేసి ప్రోవుము, జననీ! సాయమ్ము లేదు సకలము నీవే. 664

క. నీవే తల్లివి తండ్రివి, నీవే సోదరుండవమ్మ! నీవే నాకే
తోవయొ చూపన్ వలె నా, శ్రీవరుతో నాకుం బెండ్లి సేయంగ వలయున్. 665

చ. కొలంది దినమ్ము లున్న దదిగో! నదె పెండ్లిముహూర్త మెట్లు నా
కొలంగని పెట్టి కృష్ణు ననుంగుం జెలిగా ననుం జేసి మన్చెదో?
లలితరో! నీదె భారము, విలంబనకున్ దఱిగాదు శౌరికిన్
దెలియు నుపాయ మెయ్యదియొ? తేకువమై నొనరింపు మంబరో. 666

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. ఇట్లు సార్వకాలమ్ముగాఁ బ్రార్థించు నప్పడంతి రుక్మిణి తనసాత్త్వికాంశమ్మగు మహాలక్ష్మి యవతారంబని యెఱింగిన పరాశక్తి యొకనాఁటి వేకువ స్వప్నమునం బొడకట్టె. 667

ఉ. నీకు భయమ్ములేదు రమణీమణి! నాదగు సంశమీవు, సు
శ్లోకుఁడు కృష్ణుఁడల్ల మధుసూదనుసంశము, రుక్మి దైవదు
ష్పాకము దగ్గుఱె యటు లవాకుచవాకులు వాగఁ జేయు నీ
వాకమలాక్షునింతివగు టబ్బెడి సందియ మంద నేటికిన్. 668

తే. అతఁడు సర్వజ్ఞుఁ డెఱుఁగు నీ యంతరంగ, మందుఁగల కోర్కె తప్పక యప్పటికిట
వచ్చు నాయాలయమున వివాహ మేనొ,నర్తునమ్ముము మాను వనట మృగాక్షి.

వ. అని వెండియు. 670

క. ఒక వృద్ధభూసురుని దప్పక యాయనకడకు నీవు బహుగోప్యముగా
వికచకమలాక్షి! పంపుము, సకలమనోరథ మతండె సాధించు నొగిన్. 671

వ. ఇట్లుపాయమ్ము నొడివి భావికార్యక్రమమ్ము సైతము సూత్రప్రాయమ్ముగ నొడువునంత రుక్మిణి మేల్కాంచి మేలికలగంటిఁగదా! యని సంతసించియు విషయంబు గోపనీయం బగుటంజేసి తనమనమ్మునంద యిమిడ్చికొని దుర్గ చెప్పిన చొప్పున వృద్ధవిప్రప్రేషణం బాచరించి. 672

ఉ. ఎప్పుడువచ్చుఁ బెండ్లితఱి, యెప్పుడు చక్రి యనుగ్రహించు నే
నెప్పుడు కన్నులార జగదేకవిభుంగని సంతసింతు నన్
ముప్పున ముంచునో? కరిని మున్నలరించిన యట్లు మంచునో
యప్పరమేశ్వరేశ్వరునియంగన నౌదునొ? కాకపోదునో. 673

ఉ. భూసురు నంబ పంపుమనెఁ బుచ్చితి నేగియ యుండు సర్వమున్
బూసను గ్రుచ్చినట్లు పొరపొచ్చెము లేదని విన్నవించు న
వ్వాసవవంద్యుఁ డిమ్మెడకు వచ్చియ తీరు ననుగ్రహించి యీ
దాసికి దారతాపదము తానొసఁగున్ రిపు లక్కజంపడన్. 674

ఉ. అన్న యెఱుంగఁ డచ్యుతునియంశ మతండని, పాలు ద్రావు నా
చిన్నతనమ్మునన్ సలుపు చెయ్వు లెఱింగిన నెట్టి మూర్ఖు నా
వెన్నుని బ్రాకృతుం డనఁడు పీఁటిఁడికన్నకు దేబె యెవ్వఁడో
యన్నళినాక్షుఁ గూర్చి యధమాధముఁగా వచియించె నీసునన్. 675

తే. నమ్మి యాతప్పుఁగూఁతలు నన్నుఁ ద్రిప్ప,నెంచి యేకరుపెట్టె నామంచి గోర
నట్టివాఁడు గాకుండియు నచ్యుతునిమ,హత్త్వము నెఱుంగకునికి నట్లనయెఁడయ్యె.

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. భగవత్తత్త్వ మెఱుంగుట, సుగమముగా దెంత యెంత సుజ్ఞానులకున్
దెగనివిషయమియ్యది యె,ట్టి గడుసులకు నిది కడున్ గడిందివిషయమే. 677

తే. అట్టిచో నన్న రాజ్యమదాంధుఁ డెట్టు, లెఱుఁగ నేర్చెడి నెఱుఁగక యేమి ముప్పు
దెచ్చికొనియెడినో? నాకు మచ్చదానఁ, గలుగునని చింతసేయు నక్కమలనేత్ర.

వ. ఇట్లు కడుంగడు గుట్టుగా సంతోషదంతురితంబగు నంతరంగమ్ముతోఁ గాలమ్ము హేలాగతిం బుచ్చునచ్చపలాక్షి ముఖవిలాసంబుం బట్టి తల్లిదండ్రులును నన్న రుక్మియుఁ దమ యుపదేశమ్ముకతన శిశుపాలుని వలనికి నాపె దృష్టి మరలినట్లకా నిశ్చయించి వివాహప్రయత్నమ్మొనర్చుచుండిరి. శ్రీకృష్ణునియొద్ద కరిగిన వృద్ధ బ్రాహ్మణుఁడు తన కర్తవ్యంబు నెఱవేర్చికొని నిగూఢమ్ముగా వచ్చి రుక్మిణిం గని. 679

ఉ. అమ్మరో! యేగినాఁడ నట, కంబుజలోచనుఁ డిచ్చె నాకు గూ
ఢమ్ముగ దర్శన,మ్మతని డగ్గఱి నంతన యక్కజంబు నే
మమ్ముగ రుక్మిణీ యువతి మమ్ము గురించి వచించినట్టి వా
క్యమ్ములు చెప్పుమంచడిగె, నాయన కెట్లిది గోచరించెనో? 680

వ. ఆ సర్వజ్ఞునికడ మరల నుపన్యసించుట పిష్టపేషణమ్మని యెఱింగియు నయ్యది నా కర్తవ్యం బగుటం జేసి పూసఁగుచ్చినట్లు తూ-చా తప్పకుండఁగతి నీ నొడివిన యంశమ్ములును సాధక బాధకమ్ములును వివరించితి. 681

క. తప్పక పెండ్లి ముహూర్తం, బప్పటికిన్ వత్తునంచు హరి నాతోడం
జెప్పె వలవంతమానుము, కప్పురవిడె మిచ్చి చూపెఁ గడు గౌరవమున్. 682

వ. ఇట్లు మంతనమ్మున నొడివిన వృద్ధబ్రాహ్మణుని గూఢమ్ముగనె యెక్కుడుగా సమ్మానించి యీ విషయమ్ము కడు భద్రమ్ముగా నుండఁదగినది సుఁడీ! యని హెచ్చరించి మాధవసందర్శనంబునకు దిన మొక యేఁడుగాఁ దొందరించు డెందంబు నెట్టకేలకు నాఁగుచు లోఁగుచున్నంత. 683

ఉ. వచ్చె వివాహపున్ మహము వచ్చెను బెండ్లికొమారుఁడౌచు బల్
హెచ్చగు సేనతోఁదగిన యేడ్తెఱతో శిశుపాలుఁ; డెందఱో
వచ్చిరి రాజబంధువులు, వారలవీరల రక్తబంధులు
ద్వచ్చతురంగసేనగొని తామరసాక్షుఁడు వచ్చె సీరితో. 684

చ. పిలువని పేరటంబుగను బెండ్లికి నేగెడివాఁడుగాసఁ దా
నలువురతోడఁ గుండినమునన్ బసవెట్టక కొంతమారమం
దలి పొలిమేరలోవిడియు తామరసాక్షుని జారులేగి య
వ్వల నల రుక్మిణికిన్ దెలుప వానికిఁ గొండొక శంక తట్టుడున్. 685

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

చ. పిలువఁగలేదు కృష్ణు, నిటుపిల్వక పెండ్లికిరారు ప్రాజ్ఞు;లే
పిలుపును లేక జన్నమును విజ్ఞులుచూడఁగ నేగు టున్న, దెం
దులకిటులేగుదెంచెనో? యదుప్రవరుం డొకవేళఁ జెల్లెలే
కలికినొ పంపి రమ్మనదుగా? తనకుండిన పేర్మి పెంపునన్. 686

వ. అని యనుమానించియు శిశుపాలుని బలపరాక్రమంబుల ముందఱ నీతని శక్తి
లవలేశంబును గాదను నిశ్చయంబుగలవాఁడగుటంజేసి యేమి, వచ్చిన ఱేండ్లలో
నెవ్వరుగాని శిశుపాలుపక్షమ్ము గాదని శ్రీకృష్ణుపక్షం బవలంబింపరని యెఱింగి
యుంటం జేసియేమి? యివి యిట్లుండ. 687

మ. తన కేలన్ ధనువందుకొన్నయెడలన్ త్రైలోక్యమం దెవ్వఁడున్
దన యగ్రమ్మున నిల్వనేరఁడను నా ధైర్యమ్మునం జేసి యే
మనుమానింపక మిన్నకుండియు వివాహాలంకృతన్ రుక్మిణిన్
జననీపూజకు దుర్గయగ్గుడికి నిశ్శంకమ్ముగా నంపుడున్. 688

వ. పరిమితమ్మగు సైనికులతోడను నపరిమితంబగు పరిచారికానివహమ్ముతోడను
బురోహితపురస్సరమ్ముగా దుర్గాలయమ్మున కరిగిన పిమ్మట. 689

క. పొనరింపించెను దుర్గా, జననీపదపూజ యట నెసంగెడి పూజా
రి నిమీలితాక్షియై కనుఁ, గొనుచున్నది దుర్గయొద్ద గోవిందు హరిన్. 690

వ. ఇట్లు. 691

మ. తన దుర్గాసహజన్మతాకలన నంతర్దృశ్యముంగా నటిం
చు నటాగ్రేసర చక్రవర్తిఁ గనుఁగొంచున్ గృష్ణుఁ దుర్గా! మహా
జననీ! వచ్చె ముహూర్త మీవపుడు మత్స్వాప్నమ్మునందోఁచి యి
చ్చిన యామేల్మివరంబు సార్థకముగాఁ జేయంగఁ బ్రార్థించెదన్. 692

ఉ. నీకడఁ దోఁచుచుండె హరి, నే వినునాకృతి గోచరించె న
ప్రాకృతుఁ డేగుదెంచె నని పాఱుఁడు చెప్పెను నూర్మిబైట న
య్యాకులతోఁటయొద్దఁ దనదా పరివారముతోడ నుండియు
న్నీకడఁ గూడఁ గన్పడెడి నీదు మహత్త్వమొ? తన్మహత్త్వమో! 693

క. అలనాఁడు రథమునందున్, జలాకరమునందు నొక్క సమయమునందున్
గలయంగనె నక్రూరుఁడు, పలుమాయలమారిఁ గృష్ణుఁ బ్రణతియొనర్చెన్. 694

వ. అని వెండియునంజలి ఘటించి. 695

క. అమ్మా! పెండిలి సుముహూ, ర్తమ్ము దరిసెనగరికేగు తత్క్షణమందే
నమ్మ శిశుపాలుతోఁ బెం, డ్లిమ్ముగ నగుఁ జెప్పి పంపుమిటకే కృష్ణున్. 696

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తే. ఇందనుక నాకు దేవత విపుడు నన్ను, నన్నుకీవు పెండిలి సేసి యీఁడుబిడ్డ
వగుము నిన్నింతకన్న సహస్రగుణము, గాఁగఁబూజింతుఁ గనుఁగొందుగాక యపుడు.

ఆ. ఆఁడుఁబడుచవైన యటుమీఁద నీ యధికార మెంతయైనఁ గనఁగఁజేతు
గాక యింతవఱకు గాలేదుగా? ఆఁడుఁ, బడుచ, వంబవగుచుఁ గడపుమమ్మ. 698

మ. అని యిట్టుల్ చెలి దుర్గమీఁదఁ గవనం బాత్మైకవేద్యమ్ముగాఁ
దనలోఁదా విరచించి వించునెడ నుద్యద్వైద్యుతజ్యోతి యో
యన శ్రీకృష్ణుఁడు తెప్పపాటున శతాంగారూఢుఁ డేతెంచి య
క్కన కన్కోమలి నెత్తి స్యందనముతో గోపాలకుల్ వెంటరా. 699

మ. చనుచుండ న్నరపాలకుల్ గనియుఁ దచ్చౌర్యంబు మున్ వించు నుం
డిన వారాట నుపేక్షచూపి నటు లన్నీలాంబుదశ్యాము మా
ర్కొన నుంకింప, రతీవరోష మెదవెన్ రుక్మిన్, మఱెవ్వానికో
తనయూనెంచిన చెల్లెలిం గొనుట యంతస్తాపమున్ బెంపదే. 700

క. అల శిశుపాలునకున్ లో, పల సంకూరించెఁ గోపభర మట్లయ్యున్
గలికి తనకు ననుకూలత, గలదని వినకున్కిఁ బెదవి గదలింపఁడటన్. 701

ఆ. పెండ్లికొమరుఁడగుచుఁ బెద్దగా వచ్చిన, వాఁడె యూరకున్నఁ జూడవచ్చి
నట్టివారము మన కాలంబిదేటికిఁ, గాలఁబోవు నెత్తి నేలగొనఁగ. 702

క. ఒకరుక్మి తక్కఁదక్కన, సుకులీనులు రాజు లురకచూచుచు లేశం
బు కదలకుండిరి రుక్మికి, సిక దాఁకెన్ గాలిమంట శ్రీకృష్ణునిపై. 703

మ. అరరే? గొల్లఁడ? పాలు వెన్నలెటులో ఆభీరులం దోఁచి సం
బరమారన్ దినుటంచు నెంచితో నిన్నున్ బాలంగ నేఁ బట్టకే
డ్తెఱఁ బోనిత్తునె? వెఱ్ఱిగొల్లనె? నన్నున్ డీకొమ్ము యుద్ధమ్మునన్
బరిమార్తు న్నినుఁ బాఱిపోదువె? వెసం, బ్రాణాలపైఁ దీపిచే. 704

తే. అంత ప్రాణాలయందు నీకాసయున్న, నిట్టి దొంగతనానకు నేల వచ్చి
తెలుఁగవో? కాక రుక్మియే డ్తెఱకు నిల్చి, పోరఁగల్గినఁ బోరుము పాఱిపోకు. 705

క. సుక్షత్రియాన్వయగు పద్మాక్షి న్నీకిడమటన్న హంకృతిచే ఫా
లాక్షునతిన్ బూజించెడి, యాక్షణమున దొంగవగుచు నబలన్ గొంటే? 706

తే. ఇల్ల లికినంతనే పండు వెన్నఁడేని, యగునె? బల్మిని రావణుం డవనిజాతఁ
బట్టె యేమయ్యె నెఱుఁగనివాఁడవౌకొ?, యొఱఁగి నిద్రించు మూర్ఖుఁడ వీవు కృష్ణ!

చ. పలువురు నిన్నెఱుంగుదురు బాల్యపుఁ జేష్టలఁ దప్పు త్రోవలన్
గలయఁ జరించినం గ్రమముగా నిపుడేనియు బుద్ధిమాలు చె

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

య్యులు నినుఁ బాసిపోవకట! పోవునటుల్ పొనరింతుఁగా కట
న్నిలు నిలు పాఱిపోకుమని నింగి ప్రతిధ్వనులీన మ్రోఁగుచున్. 708

వ. ధనుష్టంకారం బొనరించుచు నరిగి యడ్డగించుటయు బలరాముండు గడంగి చిఱునవ్వు నవ్వుచు. 709

బలరాముఁడు రుక్మిని పరాభవించుట

శా. బావా! యుద్ధముఁ గూడ నేర్చితివె? నీ బాహాబలప్రౌఢి నేఁ
డీవృద్ధుల్ యువకుల్ నృపుల్గనెద రేదీ? చూపు నీ చెల్లెలిన్
మా వాఁ డెత్తుకపోవఁ జూచుటది నీ మర్యాదకున్ లోటు గా
దా? వక్రింపక నిల్వు నీకుఁగల దార్ఢ్యం బెట్టిదో చూచెదన్. 710

వ. ఇట్లు పరాక్రమించు నా హలాయుధుని క్రొత్తల కొక్కింతసేవు తాళియు నంతలో విరథత్వమ్మును విసారథిత్వమ్మును గమురుటయు నమ్ముసలపాణి చేతికిం జిక్కుటయు రుక్మిణి భయాకులయై శ్రీకృష్ణుంగాంచి దీనదీనమ్ముగా నిట్లు ప్రార్థించె.

తే. అతఁడు నాయన్న చెలియలి నన్యు లాడు, కొనిన పట్టున విడిపించుకోఁదలంచి
యాహవమునకుఁ గడఁగుటయగునె? తప్పు, మీరు బలవంతులై గెల్చినారు గాక.

తే. అతని ధర్మమ్ము నిపుడాతఁ డాచరించె, మెచ్చి యతనికి గౌరవం బిచ్చునట్లు
బావగారికిఁ దెలుపఁగవలయునంచు, నిన్నుఁ బ్రార్థింతు నాథ! విపన్నశరణ. 713

వ. అనునంతలో నుచితజ్ఞుఁడగు బలరామదేవుండు పరాభవసంభూతాపత్రపావనతముఖుండగు రుక్మిని గృహీతకేశబంధమ్ముతో నీడ్చికొని వచ్చుటయు శ్రీకృష్ణుండు విడిపించి అన్నా! మనబావమఱంది యవమానంబు మనకుఁగూడ సంక్రమించును గావున ననుగ్రహింపవలయు ననుడు నందులకు సమ్మతించియు, 714

తే. కొలఁదికాలమ్ము దనుక దుర్విలసితాత్ముఁ,డైన బావను బ్రకటించు టవసరం బ
టంచు నతని మీసమ్ములనసికి బలిమె, సంగి పంపించె విక్రమశాలి సీరి. 715

వ. ఇట్లు రుక్మిణీసహితమ్ముగ స్వపురమ్మున కరుదెంచుటయు. 716

ఉ. పౌరులు సర్వులున్ జయము వల్కుచుఁ దా మెదురేగి పేర్మిఁ గ
ర్పూరపుటారతుల్ నెఱపి పూవులు లాజలుఁజల్లి యెంతయో
గౌరవమాచరించిరి సుఖమ్ముగ నీగతిఁ గోటకేగి రా
సారసనేత్రుఁ డాపయిని జంపకగంధిని బెండ్లియాడఁగన్. 717

రుక్మిణీ కల్యాణ మహోత్సవము

వ. తగు సుముహూర్తమ్ము విచారింపుమనునంతఁ బురోహితుండు గర్గాచార్యుండు

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

జామిత్రశుద్ధి బద్ధంబగు సుముహూర్తంబు బలవత్తరంబుగఁ జూచి యాదేశించు
టయు డెబ్బదిరోగంబుల భీష్మకనందనం బెండ్లియాడె. 718

మ. మునివర్యుల్ చనుదెంచి దీవనల నామోదింపఁగాఁజేసి రో
ప్పెనయర్ గాయనులాడుచుం బొరిఁబొరి న్నృత్యమ్ముల్ సల్పుచుర్
గనువారిర్ ముదమందఁ జేసి రటులర్ గళ్యాణముర్ నందనం
దనుఁ డుత్సాహముతోడఁ జేసికొని యానందించె భద్రాత్ముఁడై. 719

వ. ఇయ్యది రుక్మిణీ వివాహకథనమ్ము. దీని శ్రవణమననాదులు కల్యాణకారకంబు
లను సూతుంగాంచి శౌనకాదులు పంచాక్షరీప్రభావంబు విన నిచ్ఛజనించి
యిట్లనిరి. 720

సానందోపాఖ్యానము

క. పంచాక్షర్యుపదేశం, బంచద్గతిఁ గాకయున్న నఖిలజనులకుర్
గొంచెమొ! గొప్పయొ! జరిగెడిఁ, బంచశరత్పరిమితమగు బాల్యమునందుర్. 721

క. పంచాక్షరి మంత్రముగా, నెంచి జపించు మహనీయు లెవ్వారో! య
త్కించిద్వర్ణాస్యులుఁ ద, ర్కించం బనిలేద యది యెఱింగినవారే. 722

క. పంచాశద్వర్ణములు ప, ఠించుటకిది నాంది యిది పఠించనివారే
వంచితులు వారలెచటనో, కొంచెముగా నుందురిగాక కుంభినియందుర్. 723

వ. అని వెండియు సప్తకోటి మహామంత్రమ్ము లుండఁగా నీ మంత్రమునే ప్రతి
మనుజునకు వర్ణాశ్రమవివక్షతో నావశ్యకతలేకుండ నుపదేశించుటకుం గతం
బెట్టిదియో సవిమర్శమ్ముగ మాకు బోధింపుము. నావుడు సూతుండిట్లు వక్కా
ణింపఁదొడంగె. 724

శా. ఈ పంచాక్షరిఁ గూర్చి చెప్పుటకు నేనేకాదు సాక్షాత్తుగా
నాపంచాస్యుఁడుగాఁడు శక్తుఁ డిది గాయత్రిర్ దలంచాఁటు స
ర్వాపద్వారకమైన దీనిమహిమర్ వ్యాఖ్యానముర్ జేయు నే
ద్దో పౌరాణికగాథ యున్నది వినుం "డో"మంచు వాకుచ్చెదర్. 725

తే. కలఁడు సానందుఁడను మునితిలకుఁ డతఁడు,చేసెఁ బంచాక్షరి జపంబు సిద్ధి దనుకఁ
దానిసత్త యెట్టిదియొ? తన్మానసమున,కెక్కె నతనికి జనులత్య్య మింతలేదు. 726

—• సానందుఁడు పంచాక్షరీ ప్రభావంబు చెప్పుట •—

వ. అట్లు నారకభయవినిర్ముక్తుండై జీవన్ముక్తుండై తసించు నమ్మహాత్ముం డొక్క
నాఁకు ధర్మగోష్ఠీనిబద్ధచిత్తులగు మహామునుల సమక్షంబున నిట్లుపన్యసించె.

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

చ. వినుఁడు మునీంద్రులార! అరవిందజు మెచ్చని విజ్ఞులార! నే
గనుఁగొనినాఁడ మున్నెవఁడుఁ గన్గొననట్టి రహస్య, మెవ్వరుం
జనఁబనిలేదు నారకము, జాతికి నీతికి దూరగుండె య
య్యును గను సద్గతిం దదితరోత్తములం బచియింప నేటికిన్. 728

సీ. అసిపత్రనారక ద్వారమందున బొమ్మజెముడుమట్టలగుట్ట చేర్చవచ్చు
రౌరవనారక ద్వారమందునఁ బెద్ద రాతిబండను జేర్చి పాతవచ్చు
పాపాలయంబు కుంభీపాకనారక ద్వారమందునఁ గంచెఁగూరవచ్చు
వైతరణీనదీవారిమీఁదను నయోమయమైన సేతు వమర్పవచ్చు
తే. మఱియుఁ బున్నామనరకంబు తెఱవవలయు, నట్టి యావశ్యకతయు లే దన్యమైన
నరకములు దున్ని సస్యముల్ నాటి పంటఁ, జేలు గల్పింపవచ్చు నోసిద్ధులార! 729

శా. కైలాసంబున సత్యలోకమున స్వర్గమ్మందు వైకుంఠమం
దేలోకమ్మన నేని పుణ్యులకునై యేర్పడ్డ లోకంబులం
దోలిం గొత్తగ సౌధముల్ గృహములెన్నో గట్టఁగాఁ జేయుచే
వాలాయమ్ముగఁ గర్జ మింక వినుఁడీ వైషమ్యముల్ మానుఁడీ!
తే. ఎవ్వఁ డేపుణ్యలోకమం దిచ్చవొడమి, జప మొనర్చుఁ బంచాక్షరి జడుఁడయేని
వాని కాలోకము లభించుఁ బౌరమేశ్వ,రాంగభూతులె విష్ణ్వాదు లరయుఁడింత. 730

మ. యముఁడుండం బనిలేద యింక తని కన్యం బేదొ యుద్యోగ ము
త్తమ ధర్మజ్ఞుఁడు గాన నీఁదగును దత్త్వాల్యమ్ము లోకమ్మ స
ర్వము పంచాక్షరమంత్రజాపకులకుం బ్రహ్మజ్ఞులౌ వారికిం
బ్రమదంబొప్ప సదక్షిణాకముగ దానం బిచ్చి పంపందగున్. 731
తే. అతని కేపని లేనిచో నతనిభటుల, కెక్కడుండెడిఁ బని? వారలెల్ల "నోం న
మశ్శివాయ" జపించు ప్రమథుల యింటి, లెంకలై యుండురిగాక చలింపకెపుడు.

క. జముని మహిషమ్మునకు న,న్యమహిషముం బిల్చి తెచ్చి వ్యవసాయము లో
కము కఱవుదీరఁ బురుషో,త్తముండు కృష్ణుండు సేయఁదలఁచుంగాతన్. 733

ఆ. ఇట్టులొడలు మఱచునెలమితో సానందుఁ, డాత్మనామ మదియు సార్థకముగ
మునిసదస్సువినఁగ మునుకొని పలుకు వా,క్యముల కక్కజంబునంది మునులు. 734

చ. ఇతనికిఁ బిచ్చియెత్తెనని యెంచిరి కొందఱు, కారణం బెదో
మతి యిటు వీనికిం జెడఁగ; మార్పులకం డొకచే విధంబుగాఁ
గుతుకమ్మమై వచించుఁ గనుఁగొందము గాకని కొంద ఱాడి, రి
ట్లతనివితంబు చిత్రమయి యందఱకుం విశయంబు గొల్పెడున్. 735

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. ఒక్క ఋషిప్రవరుం డవ్వారి వారించి యీతని ప్రసంగమునంద యీతని
యానందమ్మునకుం గతము సూచితమగుచున్నయది. అతని మనము మెల్లఁగ
నడిగితి-మేని వచింపక పోఁడు. నాకుఁ దోఁచిన తెఱంగు వివరించెద నెట్లంటి రేని. 736

తే. మధ్యమధ్యఁ బంచాక్షరీమనువుఁ గూర్చి, కలదు సుంత ప్రస్తావన కలిహరంబు
మంత్రరాజంబు తారకమంత్రమదియు, నితఁడు పొనరించు దజ్జప మేనెఱుఁగుదు.

చ. ఇతరులు మాత్ర మాజపము నెవ్వరుఁ జేయుట లేదె? యన్న నిం
త తపము దానిఁ గూరిచి పొనర్పరు నిక్కము నేనెఱుంగుదుర్
సతి మితఁ డందు దీక్షితుఁడు, శంకరుఁ డీతని కట్టియూహ య
క్కతన జనింపఁ జేసె నని కాంచితి నే, నితఁడుర్ వచించెడిన్. 738

వ. అని యమ్మహాత్ముని మెల్లగా నారాధించి యా ఋషిప్రవరుఁడు దగ్గఱకుం జేరి
సానునయంబుగ నిట్లనియె. 739

ఉ. ఎన్నఁడు నెవ్వరుర్ బలుక రీనుడి లోకవిరుద్ధ; మాస్తికుల్
విన్నను విశ్వసింపరని వేఱుగఁ జెప్పఁగనేల?, నాస్తికుల్
విన్నను విశ్వసింప; రిది వేదములుర్ గుఱు తంత్రి దీనిలో
నున్నవి తేండ్లకుర్ హృదయ మోఁడొక నొచ్చెడునట్టి సంగతుల్. 740

శే. పారలౌకిక శిక్షకుఁ బాలుగాని, వాఁడిపోనకు లోఁగెడివాఁడుగాఁడు
దీనిఁ బ్రేరేచునట్టి నీ తీరు తేండ్లు, విన్న నిను ఋషివని గారవింతురొక్కొ. 741

క. పాపముఁ బున్నెముఁ జూడరు, భూపరిపాలనకు నడ్డు వో తేఁడులు స
త్తాపసుల నేని దండిం, తాప్రదకుర్ హేతుభూత మగు నీపలుకుల్. 742

చ. జమునధికారముర్ సయిపఁ జాలని నీవిఁక నెల్లి నేట రా
జ్యమునకుఁ గొక్కు వెట్టుటకు సందియముండదటంచుఁ గార క
క్రమమని యెంచ కంపుదురు, కాలుని కీనుడి సేరుగాని పో
యి మొఱయిడంగ నాతఁడు పయింబడ నెంచఁడె యుగ్రమూర్తియై. 743

— నారదుఁడు యమునకు నా వృత్తాంతము నెప్పుట —

క. మనలో మనమేకద? యని, అనుకొనరా దిచట నిప్పు డమ్మునిపే రెం
డునకు పృథగ, లేఁడ మ్యోను, వినునెడ జమున కెఱిఁగించి వేరము పెంచుర్. 744

క. అతనికిఁ గయ్యము పెంచుటె, సతతంబును వృత్తిగద? ప్రసంగమిటుల్ నీ
వితరులు వినఁ జేయుట స, మ్మతమెట్లగు! మంచిదనుము మను వది చాలుర్. 745

తే. యముఁడు భగవన్నియుక్తుఁ డాయనను ధిక్కరించు టన్న నీశ్వరు ధిక్కరించుటె కద?
నీ యుపన్యాస మెంతటి న్యాయయుక్త, మైన దేనియు సైరింపఁ డర్కసుతుఁడు. 746

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. "గోడలకుం జెవులుండుట," వాడుకలోఁగలదు చూడఁబడకున్న నెటో
యాడనిఁబాడెడి నీనుడి, యీడననిన దీడనుండ దెఱుఁగుదో! లేదో. 747

క. అతఁడేని పాపులనె శిక్షితులంబొనరించు రాజుచే శిక్షితులౌ
పతితు లతనిశిక్షకుఁ దప్పి తగినసుగతిఁ గను టెందు విశదమకాదే? 748

ఆ. అతనిదిక్కు వలవ దాతనిప్రభుతయు, వలదు వాహనంబు వలదు నార
కములు వలవ దతనికడనుండునట్టి కింకరులు వలదటన్నఁ గనలకున్నె? 749

క. ఇంకొకసంగతి కొందఱు, శంకరుఁ బరుఁడన్నయట్లె జముని బరునిగా
జంకుకతనఁ బూజింతురు, లెం కతఁడని వారెఱుఁగ రళికనేత్రునకున్. 750

ఆ. రాజభక్తి దేవరభజించువారికి, మార్గదర్శకంబు మాతృభక్తి
యుఁ బితృభక్తి రెండు నూర్ధ్వలోకముఁ జేర్చు, దీన నేదిగూడ మానరాదు. 751

వ. ఇట్లు పలుతెఱంగుల బోధించి నేఁడు నీవిట్లు విశృంఖలంబుగాఁ బలుకుటకున్ గల
పరమరహస్యంబేమిః గనిపెట్టితివి నొడువుమని గ్రుచ్చిగ్రుచ్చి యడుగునమ్మునివరు
నకు సదస్సెల్ల నాలకింప నిర్భయంబుగా నుచ్చైస్స్వరంబున నిట్లు సానందుఁడు
వక్కాణించె. 752

శా. పంచాక్షర్యభిధానమైన మనువే పాపాత్ముఁడేగాని య
త్కించిత్ జ్ఞానములేని శుంఠయు నెటో గేయంబుగా నెంచి సే
వించున్ వానిని గాంచు నెవ్వఁ డెవఁ డీవిశ్వైకవంద్యాత్ములం
బూంచున్ వీరికి నారకంబుగలదే పుణ్యాత్ములీ సర్వులున్. 753

చ. యమునకుఁ గోపమబ్బునని యామనురాజమునందుఁ గల్గు శ్రే
యము వచియింపమానుదునె? యాతనికిన్ బనిలేని యట్లు లో
క మది క్షయించునట్టులు నికామ మొనర్చెదఁగాక నారదుం
డమలినచిత్తుఁ డీనుతుల నాయనతో వచియించుఁ గావుతన్. 754

గీ. ఎవరికో భయమందెడి యెమ్మెలేని, వంటయింటనె చెప్పెడి వాఁడ నేను
భేరి జోకొట్టినట్లు నన్నూరకే భయంపఱుచు యత్నమును మానుఁడయ్యలార!

క. భయపడెడివాఁడనేనియు, భయపడుదుంగాని నాకుఁ బంచాక్షరి త
ద్దయు జపియించెడివానికి, భయమనుచున్ గలదె? దానిపటిమ మెఱుఁగకే. 756

వ. నావుడు ఋషు లిట్లనిరి. 757

క. పంచాక్షరి మంత్రము జపియించుట బోధించు టెంతయేనియును సమ
భ్యంచితమ నరకలోకము, గాంచెడి ఖలులుండ రనుట కడు సక్కజమా. 758

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. నరకములు నారకులు నుం,దురు తత్పాలకులు వారిదూతగణము లుం
దురు సర్వముండు నిట్టులె, చిరకాలమునుండి జగతిఁ జెల్లుచునుండెన్. 759

తే. పుణ్యమొనరించువారికిఁ బుణ్యలోక, మఘమొనర్చువారలకుఁ దదనుభవమున
కనుగుణంబగు నరకంబు నవసరంబ, యెన్నఁటికి మార్పుచెందని దీపథంబు. 760

వ. నావుడు సానందుఁడు. 761

ఉ. కొందఱు నారకంబు మఱికొందఱు స్వర్గము నొందుటన్న నా
నందము నింప, దెల్లరుఁ గనందగు సౌఖ్యము, దానికై యఘం
బెందు జనింపనీని మను వెల్లరకున్ సుగమంబు చేసి నే
నందఁగఁ జేతుఁ బుణ్యపథ,మట్టి షడక్షరి మీ రెఱుంగరే. 762

వ. ఓంకారరహితం బగునేని యయ్యది పంచాక్షరి నాఁబడు స్త్రీ శూద్రు లెల్లరకు
నిది పఠించుటయం దధికారము గలదని తమకెల్లరకు విశదంబకదా? యని
వెండియు. 763

ఉ. మన్ననమై జపించుటకు మానస ముండియు సందుబాటులోఁ
జెన్నగు మంత్రముండి గురుశేఖరు లిచ్చెడి వారలుండి యీ
పన్నిగళంబునం బడెడి ప్రాణుల దుర్దశఁ జూడనేల; నే
నన్నిరయంబు లన్నిటికి సద్దుగ నీ మనువున్ ఘటించెదన్. 764

క. ఇందనుక నరకలోకం, బందుండిన ప్రాణికోటి నణనిముసములో
నం దరియింపఁగఁ జేతు జ, ముం దరిసింపంగ నేగి ముదమలరంగన్. 765

క. పంచాక్షరికతమునఁ దరి,యించని యఘమేది యుండు? నినసుతుఁడును వా
రించఁడు నను, నటకేగెద, సంచిత మఘమెల్ల డుల్ల జపియింతు మనున్. 766

తే. ఎన్ని జన్మమ్ములందు నే యేవిధమున, సేకరించిన యఘమేని చెల్లు చీటిఁ
బుచ్చుకొని యేగు నీమను వుచ్చరించు, మాత్రమున నందియంబేల మానిసరులు?

క. ముని సానందుం డిటు ప,ల్కిన పలుకులు నారదుండొగిన్ జని యెపుడో
వినిచిన విని జముఁ డాగ్రహ,మున వక్త్రము జేగురింప మునితో ననియెన్. 768

—• యముఁడు సానందుపైఁ గినియుట •—

శా. ఔరయ్యా! ముని నన్నునే తెగడెఁగా! యీలాటివా రెందఱో
మానుల్ నాకడ కేగుదేరె? తపముల్ మానమ్ములున్ వీడి యీ
సానందుం డలవారిలో నెవఁడు తా నౌ; నంతగర్వంబె? యో
మానీంద్రా! అది నేనుఁ జూచెదనుగా? మాటల్ శతంబేటికిన్. 769

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. జ్ఞానులు లేరె? లోకమున; సాధువు లెందఱు లేరు? తత్త్వవి
జ్ఞానులు లేరె? వారల ప్రశస్తి యెఱుంగమె? యుండి యుండి యే
దేని యఘం బొనర్చి తుదకిమ్మెయి డక్కఁ జనుదేర నెగ్గి గే?
యీ నిరయంబు లూరకయె యేను వినిర్మితిఁ జేసి యుంతునే? 770

క. ఎప్పటి కప్పుడు చాలక, తప్పుల కుప్పలగు వాండ్ర దండించుటకై
గొప్పనరకముల నిర్మితి, తప్పుటయే లేదు మానితల్లజ! వింటే? 771

తే. మానిసానందుఁ డెంత వాఁ డేని యగుతఁ, దనకు శివలోకమో? యొండొ? తపముఁ బట్టి
యబ్బుత జగంబునంతకు నానవెట్ట, నీతఁ డెంత? యీతని తపం బెంతపాటి? 772

క. తానఁట! సానందుఁడఁట!, యేనఁట! జముఁడనఁట! యింక నెవ్వాఁడును మా
యీ నరకములకు రాఁడఁట!, యీ నియమము చెల్లుటెట్లొ? యేనును జూతుఁ.

తే. నీవు చెప్పకమునుముందె నేను గొంత, యీ మునిప్రతిజ్ఞ వినియుంటి నీ కనులకు
నిదియు దూరమ్ము గాదని యెంచికొంటి, నవ్వికొంటి నాలోన సానందునుడికి.

ఉ. గొప్ప ప్రతిజ్ఞ పట్టె, నిది కొంచెము లోపలఁ దేలఁబోదు, త
ప్పొప్పులు రెంటునుఁ గలిసియుండు జగమ్మున నెప్డుఁ గూడ, నం
దొప్పునకొప్పు వేఱొకటి కొండును భోగము లెంతవారికిఁ
దప్పవు తా నెవండు? మును ధాతవిధించు విధాన మాఁపఁగఁ. 775

క. సానందులు గీనందులు, నేనందులు గూడ దీని కించుక తప్పం
గా నేర రెంతవారికి, నీ నియమము తప్ప రాము యెవ రెఱుఁగనిదో. 776

తే. అక్కజము గొల్పు నితఁ డాడునట్టి మాట, లాలకించిన యది మొదల్ బేలగాఁడు,
మునివరేణ్యుండు తపసుల మ్రోల నెట్లు, పలుక సాహసించెనో? వారు పలదునారొ?

ఉ. ఎందఱొ తాపసోత్తముల కేసిట శిక్ష విధించినాఁడ వా
రందఱు తత్త్వవేత్తలె మహాత్ములె నారకమన్న భీతి లో
నంది చరించినట్టిరె కృతాధికపుణ్యులె కొద్ది గొప్ప యెం
దెందొ యఘంబుఁ జేసి యది యిమ్మెయి డకంపిన రాకతీరునే. 778

తే. అట్టిచో నారకములు దదధిపతి మొద, లసలె యక్కఱ లేదని యాగ్రహించి
పలుకు మునికి వెఱ్ఱెత్తి నట్టులుగ నాకుఁ, దోఁచు నో నారదా! నీకుఁ దోఁచు నెట్లు?

మ. శివనామస్మరణం బఘౌఘముల నుచ్ఛేదించుఁగా కెల్లరుఁ
శివనామంపు మహత్త్వముఁ దెలియు సచ్చేతస్కులే? విజ్ఞు లౌ
నెవరో యప్పరమేశునామము స్మరింతేరి వారి నెవ్వారి మ
త్స్వవిధంబందు విచారణన్ సలుపు యత్నంబే పొనర్పంగదా? 780

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. ఎందుకు నాపయిన్ గనలి యీ నరకంబులు నీ యముండు నిం
దెందుఁ జరించు కింకరులు నెయ్యదియున్ వలదంచు మించి సా
నందుఁడు వల్కె నిమ్మునికి నాయెడలన్ గనలేల? నాకుఁ జూ
డం దలఁపుండె నేనును గడంగెద శక్తిగొలంది నోమునీ! 781

వ. నావుడు నారదుండు. 782

చ. అతఁ డఘదూరుఁడే యగుత, మంతన యింతటి గర్వమేటి, కా
శితిగళు మంత్రి మట్టిదని చెప్పినఁ జాలదె; లోకబంధున
త్సుతుఁడవు దండనాధికృతితో జగమేలెడి వాఁడ విట్టి ని
న్నతఁడు తిరస్కరించు టెవ్వరైన సహింతురె? తప్పిదంబయా. 783

—• సానందుఁడు యమలోకముఁ జూడ నరుగుట •—

వ. ఇట్లు నారదుఁడును, శమనుఁడును సానందునిఁ గుఱించి విమర్శించుకొనుచుండు నెడ నాతండు భూలోకంబునందలి ఋషిప్రవరులకును దనకును గలిగిన యభిప్రాయ భేదంబు దీర్చుకొనుతలంపుతోఁ గొందఱుఋషులను వెంటఁబెట్టుకొని దక్షిణదిగీశ్వరు లోకంబున కేగుదెంచుటయు దౌవారికు లీయుదంతమ్ము ధర్మున కెఱిఁగించిరి. అయ్యది వినినంతన జమునకు మనంబున నుద్వేగం బంకురించి యర్ఘ్యపాద్యాదులతో నారదపురస్సరంబుగ నెదురేగి యర్చించి సుఖోపవిష్టుం బొనర్చి సవినయమ్ముగ నిట్లు స్వాగతం బడిగె. 784

క. మీతపములు మీజపము ల, నాతంకమ్ములుగదా? శివారాధన మీ
భూతలమున సాఁగెడినే?, పాతకదూరులుగ జనులు వర్తించెదరే? 785

క. వేదాధ్యయనము సాఁగెడి, నే? దేవబ్రాహ్మణులన నెల్లరకును బి
ట్టాదరముగలదె? కుల మ,ర్యాదలు తగనడచుఁగద? యథార్థముగ, మునీ! 786

తే. ఆగమోక్త ధర్మములకు లోఁగి నిల్పి,నట్టి దేవాలయములుఁ దదర్చనలకు
దాత లిడినట్టి వృత్తు లపేత విఘ్న,ములుగ సాఁగెడిఁగద? మహామునివరేణ్య!

ఉ. దాతలు బాటసారులకు ధర్మమనీపను నిల్పినట్టి వి
ఖ్యాతములైన సత్రము లసర్వాలపాలయి ద్రివ్య మిచ్చు నా
దాతల యిచ్చకున్ వెలిగఁదద్దయుఁ బాడఱకుండఁ జక్కఁగాఁ
జూతురె? పాలకుల్; భువికి శోభనమేగద? సర్వరీతులన్. 788

వ. అని వెండియు. 789

క. మీరు మహాత్ములరేదో, కారణ ముండనిది రా, రఖండ తపస్సం
భారులు మీ కెవ్వరితో, నారయ నేకార్యముండు? నాశాదూరుల్. 790

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

తే. అంగనలయోష్ఠమును లోష్ట మనఘ! యొక్క లెక్కగాఁ జూచునట్టి నిర్లిప్తులీరు
మీకుఁ బరమేష్ఠి జంకు నిం దేకతమ్ము, మీరు వచ్చుట కానతీఁగోరువాఁడ.

వ. ఇట్లంతర్గతంబైన భయమ్ముతోఁ బునఃపునఃప్రార్థనప్రకారంబునఁ బ్రశ్నించుటయు సానందుఁడు మందస్మితంబుతో యమనారదులవంక సాభిప్రాయంబుగఁ జూచుచు నిట్లు వక్కాణించె. 792

ఉ. దేవమునీంద్రమౌళి యరుదెంచి వచించిన మాటలే పొరి
న్నే వచియింపఁగావలయు నిక్కము సర్వము మానివల్ల నీ
భావమెఱింగె నీపురము పాఱఁగఁ జూచుట కిచ్చగల్గె సం
భావనఁ జేసి చూపుటకుఁ బ్రార్థనఁ జేసెద నాఁగ ధర్ముఁడున్. 793

తే. ఎంతమాట వచించితి రీరు చూతు,మన్నఁ జాలదె? చూపింతు నఖిల మేను
ప్రార్థనం బేల? యుష్మత్తపంబ మీకు, సర్వమును గాళ్ళకడకుఁ దేఁజాలు ననఘ!

వ. అని నారదపురస్సరమ్ముగా ధర్ముండు సానందునిఁ దదనుయాయులగు ఋషిపుంగవులతో వెంటఁబెట్టుకొని చని యేవియో తన రాజధాని యగు సంయమనీపురమ్మున కలంకారభూతమ్ములగు నుద్యానవనంబులు లోనగు దర్శనీయమ్ములు చూపుటయు, సానందుండు నిరానందుండై యిట్లను. 795

ఉ. ఈ పురమందె చూడవలె నేమి? విశేషము లిట్టి; వింక నే
యే పురమందు లేవె? కల వెయ్యెడ; నిట్టివి చూచి చేయ నా
కేపని యున్న? దేను మదినెంచిన కార్యము వేఱు; దాని కీ
గోపురముఖ్యచిత్రములు గొండొక సాయ మొనర్ప నేర్చునే? 796

క. యమలోకంబది చాల భయము కల్గించునని కథలయందు వినుట యుం
దు మదికి నట్టిభయము లేశము లేకుండుటయుఁ జూడ సందియమయ్యెన్. 797

తే. అనఘ! యమలోకమిట్టిదేయయిన యెడల, భయపడఁగ నేల? చాలసదయుఁడు శమనుఁ
డంచు నిన్నన నేల? దివ్యముగనుండె నీవు చూపిన దిది దర్శనీయ మహహా! 798

క. పాపులకిది గమ్యంబని, యేపౌరాణికులు సెప్ప, రింత నిజ మిదే
పాపులకుఁ గమ్యమగుచోఁ, బాపము లొనరింప భయము పడు టేమిటికిన్. 799

క. ఉపవాసము లొనరిచి కష్టపడి యజించి పరమేశు జపియించి తప
స్సు పొరిఁబొరింగావించి శ్రమపడుట సర్వమ్ము వ్యర్థమ యగుం గాదే? 800

సీ. అన్నసత్రములేల? అధ్యయనములేల, అతిథిపూజాసమాదృతు లవేల?
కూపనిర్మితులేల? వాపీతటాక ధర్మారామ నిర్మాణభార మేల?
దేవాలయములేల? తీర్థాటనములేల? పార్థివలింగ సభాజనమ్ము
లేల? మాఘస్నానమేల? కార్తికసోమవారవ్రతము లేల? వారణాసి

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS
CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

గీ. కరిగి విశ్వేశు దర్శించి యచట దేహ, పాతమును గోరనేల? యేపాతకములొ
కొన్ని యొనరించినంతన కూళయనెడి, పేరుగల్గెడి నది యిచ్చుఁ బెద్దపదవి. 801

మ. కలుదా ప్రివం గురుదారతోఁగలిసినన్ గాశీముఖక్షేత్ర నిం
దలు గోబ్రాహ్మణహత్య లింక నెవియో నానావిధాఘంబులన్
సలుప న్నేర్చినవార లియ్యెడల సంసారంబు గావించువా
రలె యాచో నెవఁడేని తత్కృతులకున్ రవ్వంత కొంకందునే? 802

మ. జముఁడన్నన్? జముఁడుండు చోటనిన, విశ్వంబెల్లఁ గంపించుఁ బా
పము గావించెడివారి కిద్దియగునే? ప్రాప్యంబు, నాకట్టి దే
శముఁ జూపెట్టుము చూతునన్న మదిలో శంకాకులుం డౌచు నా
శమనుం డీతని కెట్లుచూపఁదగు దేశంబద్ది, చిక్కొఁగదా? 803

చ. ఇతని ప్రతిజ్ఞ విన్నదియె, యీతనిగాలి యొకింత సోఁక న
ప్పతితులు పుణ్యులౌదు, రటుపై నరకంబులు పాడువాఱు నీ
శితిగళభక్తుఁ డన్నటులె చేయఁగలాఁడని తోఁచు వీనికిన్
గ్రతుభుజు లెంతవారు సరిగా రనుచే నిజ, మేమిసేయుదున్. 804

ఆ. అరయఁ జేసినంత నరసి యూరక యితం,డేగఁ డేదొ ముప్పు నెయిదఁజేయఁ
గానఁ జూపకెట్లొ గడపుటయే లగ్గ, టంచు నిశ్చయించి యనియె ముసికి. 805

ఉ. మీరు మహానుభావులరు మేధ్యచరిత్రులు పావనుల్ సదా
చారులు మిమ్ముబోంటి సువిచారు లమేధ్యములైన చోట్లకున్
దూరమునంద యుందురు గనుంగొన నెంచరు పాపులన్; మహో
దారచరిత్ర! యేమిటికిఁ చాదృశు లుండెడి చోట్లు చూచుటల్. 806

క. ఎవరేని సౌఖ్యమందుట, నవయుట యీ రెంటియందునన్ గడదాన్నిన్
శివ! శివ! యని రోయుదు రా, నవసెడి జీవులను జూచిన సుఖంబగునే. 807

—. యముఁడు సానందునకు నరకబాధలు చూపుట .—

క. ప్రతిజీవియు సుఖపడుటకుఁ, గుతుకపడున్ బాపులందు గోడునకై దు
ర్గతు లిందుఁగలవు తన్నిర్మితి కధికారి నని నన్ను మీ రెఱిఁగినదే. 808

ఆ. అట్టి నేను మిమ్ము నతిపుణ్యశాలులఁ, జెట్టలుండు చోట్ల కెట్టు లనుమ
తింతు, నట్టియాజ్ఞ దేవర పరమేశ్వరుండు నాకు శివుఁ డెఱుంగఁ డీఁడు. 809

వ. కావున నట్టి శోచ్యప్రదేశంబులు విడిచి మనోహరంబులగు ప్రదేశమ్ములనే వీక్షింపుఁ
డని ప్రార్థించెద నావుడు సానందుఁ డతనికాపట్యంబు గుఱితించి జమున
కిట్లనియె. 810

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

చ. జననము నెత్తి నందులకు సర్వవిధంబులఁ దాఁ దరించి యొ
క్కనిఁ దరియింపఁ జేయుటదె కర్జము, శ్రీ శివమంత్ర ముండి యే
జనుఁడు తరింపఁడో అతని జన్మము వ్యర్థము, తన్మహత్త్వమున్
జనులకునెల్లఁ బేర్మిమెయిఁ జాటుట నా పని సూర్యనందనా! 811

మ. ఇతఁడా? నాకు వచించువాఁడనుచు, నీ వీక్షింపఁగాఁ బోనిచో
నతిపాత్రింబగు బాట తెల్పెద నెపండున్ గాని పాపంబు లా
క్షితిలోఁ జేసి భవత్సమీపమునకున్ జేరన్ మహాదేవు నా
శితికంఠున్ జపియింపఁ జేయు మది భక్షించున్ దదీయాఘముల్. 812

మ. అది పంచాక్షరి నీవెఱింగినదియే అన్యుండుఁ, దన్మంత్రమ
భ్యుదయమ్ముల్ కలిగించు వ్యాధులణఁచున్ బుణ్యంబు గల్పించు శ్రీ
లొదవించున్ సకలాఘముల్ దులుచు నీ యుద్యోగమం దిట్టి మా
ర్పొదవింపన్ దలపెట్టి వచ్చితిని నాయుద్యోగ మాలించితే? 813

ఉ. ఈ వొనరించు శిక్ష కడు హేయము, పాపములన్ దొలంచుఁగా
కేపముఁ బీడయున్ గొలుపు టెవ్వరు మెత్తురు? మంత్ర మమ్మహా
దేవుని, దైదువర్ణముల దివ్యతరంబయి చెన్ను మీఱు నా
పావన మంత్రమున్ దెలిపి పాపులపాపము లాఁపు మోపికన్. 814

తే. శిక్షయన నేమి? గతమందుఁ జేసినట్టి, తప్పు వోఁగొట్టుటయు నిషిద్ధమగునట్టి
తప్పు సేయనిమార్గంబు చెప్పుటయుఁగ,దా? యుభయమియ్యదియె చేయు దండమేల.

క. హింసింపరామి తెల్పు "న,హింసాపరమ" యను వాణి, వృథగా నొరులన్
హింసించెడి యుద్యోగము, శంసాపాత్రమ్ముగా దసంగత మగుటన్. 816

ఉ. దేనిని హింససేయుమని దెల్పెఁగదా? శ్రుతి, పాపులైనచోఁ
బ్రాణుల హింస సేఁత యది పాపముకాదని చెప్పెనే? మహే
శానునిమంత్రరాజము నొసంగియుఁ దన్మనుజాపకుల్ కృపం
బూని యొకింత భస్మమును బూసియుఁ బాపఁగలేరె? పాపముల్. 817

తే. ముందునీవు పంచాక్షరి మునిముఖమునఁ, బొందు ముపదేశ మదిసిద్ధిఁబొందు దనుక
జపముసల్పుము సిద్ధించు సకలజనుల, పాపములు వాపు మిది మంచిపథము గాదె?

సీ. తప్తమహా తైలాన దనువుమాడిచి యఘమ్ము నణఁజేయ యత్నించుటఘముగాదె?
ఘోరాగ్నికుండానఁ గూలఁగాఁ ద్రోచి యే,నశ్శాంతి యనుట యేనంబుగాదె?
కత్తులబోనులో హత్తించి మేను దోషంబు వాపు టది దోసంబు గాదె?
కడుఁగశ్మలంపు దుర్గంధమ్ములో డించి, కలి నణంచుటయు దుష్కలియకాదె?

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తే. కర్మమునఁ గర్మమెన్నఁడుగాని పోద,టంచు శ్రుతివల్కు- జ్ఞానమ్ము పెంచు పంచ
వర్ణయుతమైనమనువు జపంబు సేసి, పావనులఁ జేయుమయ్యా! దుర్భగుల నెల్ల. 819

ఉ. ఏ నుపదేశముఁ సలుపు నీనుడి నీమది కెక్కెనేని ఆ
యానరకమ్ము లేవియును నక్కఱలేదు "నమశ్శివాయ"తో
మాను సమస్తదోషములు మంచియుపాయము దీనిమాని నీ
వైనసభార మూఁడ్చు పని కంతశ్రమం బిడ నేల? సూర్యజా! 820

మ. శివనామం బొకసారిఁ గూడ మదిలోఁ జింతింప రెవ్వారు, త
చ్ఛ్రవణం బేనియు జన్మమధ్యమున నాస్వాదింప రెవ్వారు, నీ
సవిధం బాదురదృష్టవంతులె జనిం జాలించి యేతెంతు, రీ
వవివేకమ్మున వారలం బఱపె దాయాసంబు లేవేవియో. 821

సీ. పంచాక్షరీ మంత్రపాటవంబున నెట్టి, పాతకమ్ములనేని పాపవచ్చు
పంచాక్షరీమను ప్రాభవంబున నెట్టి, యామయమ్ములనేని యణఁపవచ్చు
పంచాక్షరీమనూపాసనమ్మున నెట్టి, దుస్తరాపదలఁ బోఁదోలవచ్చు
పంచాక్షరీజపోదంచనమ్మున నెట్టి, యరివర్గములను దున్మాడవచ్చు

తే. ఎఱుఁగవో యేమొ? యుపదేశమిత్తు నీకు, దాన నీశానుఁ డుండు నీశానితోడ
నుండు శర్వాణితోడ శర్వుండు దాన, దానిలో రుద్రుఁ డుండు రుద్రాణితోడ. 822

ఉ. నిక్కము నీకుఁ జిక్కెడి వినింద్యులు సర్వులు జన్మమధ్యమం
దొక్కెడఁ గూడ నమ్మనువు "నో"మ్రిహితంబుగఁ దల్లకిందుగాఁ
మిక్కిలి తప్పుగా నయిన మేల్ విడనాడక మున్ను పల్కరుఁ
జక్కఁగ నాలకింప రిది సత్యము దానికి శిక్ష యిద్దియే. 823

చ. ఎఱియని యందు వేని విను మే నిది నీకిడుదుం మనూత్తమం
బెద జపియించి పాపులకు నిమ్మది మంచి యుపాయ, మంతలో
సదమదమై యఘమ్మడుగుఁ జక్కసుఖింతురు వాండ్రు నీవు, గో
ళ్ళఁ దెగెడి దాని కేటికి? లులాయతురంగ! వృథాగ గొడ్డలుల్. 824

మ. వినుచో నేవమకాదు చిత్తమున కుద్వేగంబు రెట్టించు దుః
ఖనిదానంబులు నారకమ్ము, లచటం గైంకర్యముం జేయ నీ
వును నీదూతలు వోకతప్పదుగదా! పోనేల? రానేల? యా
తనలం బెట్టఁగనేల? నామనవి చిత్తమ్మిచ్చి యోజింపుమా! 825

ఉ. ఈవు తరింతు వొడ్లఁ దరియింపఁగఁ జేతువు, నీదుపేరు సం
భావన కర్హమా నిపుడు మానవులెల్లరు నిన్ను విన్నచో

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

సేవము భీతియర్థ గనుట యీవు నెఱుంగుదు, ధర్మమూర్తివై
జీవులమెప్పు నందవట నీ! గణనీయమె? యిట్టిపుట్టువుల్. 826

శా. ఛాయాదేవికి లోకబాంధవునకున్ జన్మించి, ధర్మమ్ము లం
దేమెవ్వారును సాటిరా రను యశం బెంతేని యార్జించి, జీ
వాయాసం బొడఁగూర్చువాఁడనుట, ఛాయన్ బోలె నీ కీర్తిని
ఛాయన్ రాక కళంకితం బొనరుపన్ బ్రాజ్ఞుల్ విచారింపరే? 827

తే. ఎవనివలన లోకంబున కెడరుగల్గ, దెవ్వఁడోరుభీతిఁ జెందఁ డాయీ మనీషి
జన్మమే జన్మమందురు శాంతిధనులు, నీవు నేరని ధర్మ మెందేని గలదె? 828

చ. విను మొకమాట యేజడుఁడో విప్రునో గోవునో చంపె నన్న వా
నిని వధియించునప్పుడు మనీషికిఁ దీర్పరి కెట్టులుండునో
మన మది నీ వెఱుంగనిదె? మానుట ధర్మముగాదు, చేయఁగా
మనసు చలించు నిందులకు మంచి యుపాయము చేయఁగోరితిన్. 829

మ. గతమందుం బొనరించు పాపములు నిష్కాసించు, నామీఁద దు
ష్కృతమే చేయఁడు, నారకమ్ము కడు శిక్షించున్ బొరింజేయు దు
ష్కృత, మీసంగతి గర్భనారకము నీకెంతేని వాకుచ్చుఁ ద
ద్గతుఁడై పుట్టియుఁ బాపముల్ సలుపుటే తార్కాణ మిద్దానికిన్. 830

తే. ఎంతకఠినశిక్షను విధియించుఁగాక, అనుభవించు కాలమ్మునయందు మాత్ర
మింక నేతప్పుఁజేయసంచేద్చుఁ గాని, "కుక్క దాలిగుంట"నుడిని గొని చరించు. 831

క. తక్కిన నరకము లెఱుఁగం, డొక్కరుఁడును దల్లి కడుపునుండి వెడలుటో
చక్కఁగ నెఱిఁగియు నందుం, జిక్కెడి పనులేల? మరలఁ జేయన్ వలయున్. 832

తే. కనుక మన మొనరించు శిక్షలు ప్రయోజ,నంబు గలిగింపనేరవు నారకములు
నీవు నీభటులును వృథా నేను జెప్ప, "నోంనమశ్శివాయ''కు సాటి యొండులేదు.

తే. నీవు తరియింపవచ్చును నీదు కింక,రులు తరింతురు నీదు శిక్షలకు నవయు
ప్రాణికోట్లు తరింతురు పాపమునకు, నుండుటకు నమ్మ చోటులేకుండు నింక. 834

ఉ. ఒక్కొకప్రాణి యెన్ని జను లొంది కృశించెనో?, నారకంబులే
లెక్కవసించి వీడెనో?, కలిన్ మరలం బొనరించు సాహస
"మ్మొక్కఁడుఁ గూడ మానినటు లున్నదె?, వ్యర్థపరిశ్రమంబ మీ
చిక్కులు, నేను జూపినదె శిక్షకుఁ జక్కనిమార్గ మర్కజా! 835

వ. అని వెండియు. 836

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

చ. వినుటయె కాని మీనరకవీథులు చూచుట లేదు పాపముల్
పొనరుచు వారలయ్యెడకుఁ బోయి తపింతురటన్న నెందఱో
జనులకు లేదు నమ్మకము, సత్యము నమ్మికయున్నఁ బాపముల్
పొనరుతు రే; పరేతనృప! పోదము రమ్మవి చూడఁగావలెన్. 837

వ. అని బలవంత పెట్టుటయు దండధరుండు. 838

చ. సకల మెఱింగినట్టి మునిచంద్రుఁడ వీ, వఘముల్ పొనర్చుపా
పికిఁ గద! నారకమ్ము కృతవిద్యుఁడ వాగమవేత్త విట్టినీ
కకటకటా? యెటుల్ గనఁగ నానతి యీఁగల నట్టిచోటు, నీ
సుకృత మెఱుంగనే! హరికి శూలికి భక్తుఁడ వుత్తమానివే! 839

తే చాల బీభత్సముగ నుండుఁ జాలరోఁత, చాలజాలియుఁ బుట్టు నచ్చటుఁ గనంగ
రాని దేవుణ్యులును జూడరారు దాని, నెఱుఁగఁ జెప్పితి నీవేడ? నరకమేడ? 840

తే. ఎంత పుణ్యాత్ములకు నేని యించుకంత, పాపమున్నప్పు డయ్యది పాయు బొంకెఁ
జూపు నాచారమున్నది సుంతయేని, పాప మెఱుఁగని నీకుఁ జూపనని నమ్ము. 841

వ. ఇట్లు జముం డీతఁడు నరకమ్ములకు మూలోచ్ఛిత్తి గలిగించుననియుఁ దన్మూల
మ్మునఁ దనపైఁ గల యధికారుల యాగ్రహమునకు పాత్రుఁడఁ గావలసి వచ్చు
ననియు భయమ్ముతో నెంతగాఁ దప్పించికొన యత్నించినను నానందుండు. 842

క. "తన పట్టిన కుందేటికి", నను సామెత యనువుపడఁగ యముని నటకుఁ దగ
గొని చూపక తీరదనుచుఁ, జనువున బాధింప మానఁజాలక జముఁడున్. 843

సీ. కళపెళఁ గ్రాఁగెడి బలుతైలపుఁ* బెనాల, బుడుగు బుడుంగున మునుఁగువారు
ఎఱ్ఱగాఁ గాలిన యినుపకంబముల గా,ఢాలింగన మొనర్చి కూలువారు
తిలగింజకును జోటు కలదో! లేదో యన్న, మేనిచిల్లులనల్ల మిణుకువారు
నారికేళము కోరిన విధాన నోడ లింత,లింతలై వెతగూర్ప నేడ్చువారు

తే. గలుగుచోట్లు దూరమునుండికలయఁజూడు,మనుచుఁజూపించి వెంటనే వెనుకమరలు,
తలపుతోనున్న యలదండధరుని జూచి, యిట్టులనియె నానందుఁడు బిట్టువగచి.

తే. ఎన్నియుగములనుండియో యెండ వెంద, ఱిట్లు శిక్షింపఁబడుచున్న యెడరు పూన
గుర్చిచ్చినట్లు ఋషీశ్వరుల్ విచ్చలవిడి, వ్రాసిరే కాని భయపడువారు లేరు. 845

వ. ఇంక నొక్క విశేషంబుగల దవధరింపుము. 846

క. ఒకమాఱు నరక మనుభూ,తికి రా నటుమీఁద భయము దీరి నరకమే
సుకమనుకొను మొండి కిరా,తకులుర్ మఱికొంద ఱుందురు ధర్మజ్ఞనిధీ! 847

* (844 లో) టిప్పణి : పెనాలు = గోదావరి డి॥ లో లోఁతుగా నుండు పెద్దపాత్రలనుగూడ (చెఱకురసము గాచెడి లోఁతైనపాత్రలను) చెఱకుపెనములని వ్యవహరింతురు.

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY.
Jangamwadi Math, VARANASI,
Acc. No. 3780

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. హరినో? హరునో? లేదా, సిరినో? గౌరినో? యొకింత చిత్తమునం దీ
మొఱకులు స్మరింపరని గో,చరమయ్యెడి నీకు నంత జాలి గలుగదే. 848

క. తప్పే చేసి రను మిటుల్, నిప్పులలో జీవి వైచి నిర్దయులై మీ
రెప్పగిదిఁ జూడఁ గలిగెద, రుప్పుబలెన్ బ్రేలు నొడలి నొప్పరికింత్రే? 849

తే. శక్తిఁ గొలఁది నార్తులయెడఁ జాలిఁ జూప,వలయు నటు చూపకుండినవాఁడు పశువు
పశువునకు మనుజునకు నేర్పడెడి భేద,మిట్టి పట్టుననే విజ్ఞు లెఱుఁగవలయు. 850

— సానందుఁడు పంచాక్షరీప్రభావంబున యమబాధను దొలఁగించుట —

చ. అని కనులందు జాల్గొనెడి యశ్రువు లంఘ్రులరాల భూతి నిం
చిన తన శ్రీఫలమ్ము ముని చేనిడు పూనిక చూచి, లోకబం
ధునితనయుండు కేల మునిధూర్వహులకే ల్గబళించి, ధర్మ శా
సనము నతిక్రమించుటది సంయమిధర్మముగా దెఱుంగవే? 851

చ. ఘనుఁడవు నీవు, నిన్నొకరు గాదన శక్తులుగారు, నన్ను శా
సనమున నిల్పు పెద్దల ప్రశస్తి గణింపక యున్న నింతలోఁ
జనదిది, యెంతకో చనెడి, శాసనధిక్కృతి పెద్దనేర, మే
యనఘులో! నిన్నువంటి మును లారసి చేసిన శాస్త్రమే కదా? 852

క. అని జముఁడు శ్రీఫలమునం,దునఁగల భస్మమ్ము మునికి దొరకనిగతిఁ బ
ట్టిన "నోన్నమశ్శివాయ" ను,ఘనరవమున నుచ్చరించెఁ గరుణన్ ఋషియున్.

తే. అతులమగు గ్రీష్మతాపాన నట్టుడికిన,గతి నుడుకు నేలపైని దొల్కరిఁ గురిసిన
వానబలెనె పంచాక్షరి యానరకము, చల్లఁగా మార్చ శమనునియుల్ల మెఱియ

ఉ. కారఁ గలట్టి వాండ్ర కధికారిని నేనయి యుండ, నాయధీ
కార మితండు గర్వమునఁ గైకొనఁ డక్కట? గడ్డిపోఁచకున్,
ధీరవరుండె! యుత్తముఁడె! దేవునియాన కితం డెవండు? సం
సారులకన్నఁ జుల్కనగ శాసకు నన్నిటు లీసడించునే? 855

వ అని కోపోద్రేకంబున నేమేని యన నుంకించి మరలఁ దనయంతర్గతంబున. 856

క. కోపము చీఁకటికూపము; కోపము పాపముల కాది గురువగు, హింసా
ధూపము కోపము, గావునఁ, గోపింపఁగరాదని దెలిసికొని మనవలయున్. 857

వ. అదియునుంగాక. 858

క. పంచాక్షరి మంత్రము గల,దంచున్ వినుచుంటి గాని యద్దాని జపం
బెంచి యిటుచేసి చూపిన, కించిజ్ఞేతరులను బరికించిరె? యెవరున్. 859

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi



సానందుడు యమలోకమును శివలోకము చేయుట.

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. ఇది యెక్కడి పంచాక్షరి, రదములు మృత్యువునకేని రాలంగొట్టుం
గద! దీని మహత్త్వము కో,పిదులే యెఱుఁగరు పలువురు విప్రులలోనన్. 860

తే. భవతు; నరకమ్ము పూర్తిగాఁ బాడువాఱె, నందఱు "నమశ్శివాయ" లై యళికసీమ
భూతితో రుదురాకతోఁ జూతు రింక, నన్ను నలుసుగ నిఁక నేటి నారకంబు. 861

వ. అని యమ్మని సేమియు ననక సగౌరవంబుగ నాతనికిని నతని వెనువెంట వచ్చిన తక్కిన ఋషిప్రవరులకును గంభీరంబుగ నాతిథేయుండై విందొనర్చి యనిపి పదంపడి చిత్రగుప్తు రావించి యందలి పాపాత్ము లనుభవింపవలసిన తక్కిన శిక్షా పరిమితికిని "నమశ్శివాయ"కును "సున్నకు సున్న హళ్ళికి హళ్ళి"గాఁ జెల్లుచీట్లు వ్రాసి తత్సహితమ్ముగాఁ దనవెంట రావలసినదిగా నాజ్ఞాపించి కింకరులు తనతోఁ బ్రయాణంబుగాఁ బోవ వారల రావలదని చేసన్నన వారించి యేదో గొప్పయాపద మూఁడిన తెఱంగున నున్న తన్నుఁ దేఱిచూడ భయపడుచుఁ జిత్రగుప్తుండు మాత్రము వెన్నంటి రా బహిర్ద్వారంబుకడ కరుగుదెంచుటయు నిజవాహనంబు సన్నద్ధపఱచి భటులయ్యెడ నిలిపిరి, పదంపడి తనలో, 862

ఉ. ఎందుకు దున్నపోతుపయి నెక్కుట ? భీకరుఁడంచు నన్ను ము
న్నందఱుఁ దేఱిచూచుటకు నాత్మ వడంకెడివారు, నేఁడు సా
నందుఁ "డపీలు" నా పయిఁ గనంబడఁజేసె "నమశ్శివాయ" నే
నుందునె ? సిగ్గుమాలి యిదియున్ ఘనతన్ గలిగించు పీఠమే ? 863

తే. యుగయుగమ్ము లనుభవింపఁదగిన యఘము,
లొక "నమశ్శివాయ" కె చెల్లె నున్నయ"న్న
మశ్శివాయ"ల కేను నామస్తకంబు,
వాల్చుటయె తప్ప వేఱొండు వలనులేదు. 864

వ. అని పట్టరాని యచ్చెరువుతో గుండెలు తట్టికొనుచు. 865

ఉ. ఔర! "నమశ్శివాయ" యిది యాదరమున్ గలిగించుఁగాని నా
యూరును బేరునుం జెఱిచి "డిస్మిస" నూఁదుటఁజేసి దీనిపైఁ
"గారము మిర్యము" న్నెఱపఁగా గమకించెదఁగాక, నెగ్గఁగా
నేరను, దీనిసత్తముని నేఁటికి నా కెఱిఁగించెఁ బూర్తిగన్. 866

తే. పోయె నధికారమునఁ గల మురిప మెల్ల, నింక దీని కోడంబడు టెల్లిదంబ
"పూవులమ్మిన వీధినే పుడకలమ్మ"టగు "నమశ్శివాయ"కడ నా యధికృతిగతి.

క. అని వైరాగ్యము నవమతి, పెనఁగొన జముఁడేగె నెచట విశ్వేశుఁడు ఫా
లనయనుఁ డుండునో? కైలా,సనగంబున; కచటఁ గనియె శర్వాణీశున్. 868

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఆ. కని నమస్కరించి తనవెంటనున్న యా, చిత్రగుప్తు వ్రాలఁ జెన్నమీఱు
పొత్త మభవుమ్రోలఁ బొరి విప్పి చూప న,య్యభవుఁ డక్కజంబునందెఁ బిదప.

తే. అర్కతనయుండు నేనెందు కచటఁ బాపి
యంచు నొక్కఁడు మిగులఁ డా యఖిలనరక
ములను గైలాసములమాద్రి ముదము గొల్పె
"నోంనమశ్శివాయ''కుఁ దుల్య మొండు గలదె? 870

క. ఆ మంత్రమహిమ మెఱుఁగమి, స్వామీ! నా కడకు ఖలులు చనుదెంచిరి నేఁ
డా ముని వాండ్రకుఁ దెలిపెం,గా! మన నరకముల కింకఁ గల్గునె పనియున్. 871

శా. దేవా! నమ్మెదొ? లేదొ? శ్రీఫలము మూర్తిన్ భూత్కి రోయ, నె
ట్లో వారించితిఁ గేల, మానిమణి సుశ్లోకుండు సానందుఁ డే
దీ! వారింపు "నమశ్శివాయ" యనె నంతే మాత్రె సర్వమ్ము సు
శ్రీ వర్షించిన యట్టులయ్యెఁ దమతోఁ జెప్పంగ నేతెంచితిన్. 872

ఉ. ఎందఱులేరు మానిమణు; లేగిరి నాకము యజ్ఞయాగముల్
పొందుగఁ జేసి, వారు తమ పుష్టిని జూచిరి కాని యెల్ల వా
రిం దమతోడిపాటుగ భరించి కృతార్థులఁ జేసిరొక్కొ? సా
నందుని బోలునట్టి మునినందను లుండిరె? యేయుగమ్మునన్. 873

క. అని తనయధికృతికిన్ స్వ,స్తిని జెప్పఁదలంచు శమను శ్రీకంఠుఁడు పే
ర్మినిగని సానందుని నే, నును మెచ్చెద నతఁడు నాకనుంగే తలఁపన్. 874

తే. ఏదొ యావేశమున మును లెచ్చరింప,వచ్చి పాపుల విడిపించె నెచ్చుపేర్మి
నెల్లపుఁ బచ్చి నీకిట్టు లెడరుగొల్పఁ, డెక్కడికిఁబోవు నరకమ్ము? లేల జంకు. 875

క. ఒక్కొక్క మహాపూరుషుఁ, డొక్కొకకాలమునఁ బుట్టు నొక్కొక్కకృతి
న్నొక్కని సాధించెడి న,మ్మక్కగ! జగమునకుఁదోఁచు టదియును నిజమే. 876

తే. మరల సృష్టిగుణమ్ములు మంచి చెడ్డ, వరుసనెంబడి నడిచెడి సరణిదప్ప
దేగి నీపనిఁ జూచికొ మ్మెడరు విడిచి, యనుఁడు జముఁడేగెఁ దనపని నధికరింప.

వ. ఇయ్యది పంచాక్షరీమహిమం బిద్దాని శ్రీవణమననాదు లటుండ నేతన్మనుజాప
కుల సందర్శన సంభాషణ సంపూజనంబులవలనఁ గలుగు పున్నెమ్మునకుఁ బరిమితి
లేదని సూతుండు శౌనకాదిమునిపుంగవులకు వక్కాణించె. 878

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తరంగాంత పద్యములు

క. దేవా! "యావత్తైలం, తావద్వ్యాఖ్య" భవదీయతత్త్వము తెలియం
గా వేడ్క వాడమి నిన్నిటు, సేవించెద భుక్తి ముక్తి చేకుఱ నభవా! 879

క. శ్రీకర! శుభకర! పీయూ, షాకరనవలేఖకాంకితాంబరశీర్ష
స్వీకృత గంగాతటినీ, వ్యాకృతరుచిభావ! మల్లికార్జునదేవా! 880

మాలిని. కనకకుధరచాపా! కంజదుర్వృత్తకలాపా!
మునిజనపరిపాలా! మోహినీరూపలోలా!
వనజనయనమిత్రా! పాపవీరుల్లవిత్రా!
వినమితఖలవారా! వేదవేద్యప్రచారా! 881

గద్య॥ ఇది శ్రీ......తిరుపతి వేంకటీయ మ్మగు శ్రీమదాంధ్రస్కాందమ్మునందు
ప్రారంభలీలయు, శివలీలయు, వేంకటేశ్వరలీలయు, సుభద్రాకల్యాణంబును,
మిత్రసహోపాఖ్యానంబును, పాశుపతాస్త్రప్రదానంబును, పాశుపతవ్రత
విధానంబును, నరనారాయణుల చరిత్రంబును, రుక్మిణీవివాహలీలయు,
సానందోపాఖ్యానంబును, నను నీ యంశంబులుగల
ప్రథమ తరంగము సంపూర్ణము.

ఈ ప్రథమ తరంగములో ముఖ్యమైన సవరణలు

పుట	పద్యము	తప్పు	ఒప్పు
20	17	నుగ్రిహానుగ్రిహములా	నుగ్రిహము నిగ్రిహమునా
22	33	మిద్ది	మద్ది
30	107	వారై	వారైనను
31	141	నాశైల	యాశైల
32	158	భాస్వరమగు నీను	భాస్వరపదపద్మ
45	274	విపినచరులు	వివిధ గతుల
65	497	నికోక	నిరోక
67	501	తానాంభోజ	తాననాంభోజ
,,	502	మహేశ	ఉమేశ
78	615	వలంతుము	దలంతుము
82	651	పతి కీపెన్	పతి కీవిన్
83	661	జేయునదేమిరేను	ధీయుతనయ్యు నేను

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

శ్రీమత్పరదేవతా య్యైనమః
శుభమస్తు - అవిఘ్నమస్తు

శ్రీమదాంధ్రస్కాందము

ద్వితీయ తరంగము

— వ్యాసానుగ్రహము —

వృక్షదళసమర్చా
భావుకరక్షాప్రదాన! భవబంధహరా!
సేవకసులభా! సుకవిము
దావహ! మృదుభావ! మల్లికార్జునదేవా! 1

వ. అవధరింపుము, సూతుంగాంచి శౌనకాదు లిట్లు ప్రశ్నించిరి. 2

క. హరియంశము వ్యాసుఁడయవ, తెరమందురు దానఁ గల యథార్థము మాకుఁ
గరుణమెయిఁ దెల్లముగ వ్యా,కరింపు మనవుడు నతండు కథన మొనర్చెన్. 3

ఉ. శ్రీయును వాణి శాద్రియును శ్రీపరమేశ్వరిఁ గూడి యొక్కనాఁ
డాయయి సంగతుల్ తమహృదంతరముల్ వికసింపఁ జెప్పికో
హాయిగఁ గూరుచున్నతఱి నంబుజగేహ వచించె మానిరా
ధ్యేయుఁడు మన్మనోహరుఁ డహీనుఁడు సర్వగుఁ డప్రమేయుఁడున్, 4

క. పరమాణు వంతయేనియు, హరి మత్పతి లేని వస్తు వదిలే దతఁడే
పరమాత్ముఁడు "విష్ణు"పదం, బెఱుఁగు నతివిహ్వ్యాపకత్వ మెందుకుఁబలుకుల్. 5

ఆ. అమ్మహాత్ముఁ డెఱుఁగనట్టి రహస్యంబు,లంచు లేవు నాకు నప్పుడప్పుడు
తెలుపుచుండు దేవదేవుండు సర్వజ్ఞుఁ, డతనికన్న జగతి నధికు లెవరు? 6

క. తనపతి నిటు శ్లాఘింపఁగ, వనజోద్భవురాణి యట్టివాఁడె యగు నతం
డనఘుండు కానియెడ నీ, పె నుతించునె? యనియె శాద్రి పెదవిఁ విఱిచెన్. 7

క. పరమేశ్వరి యుల్లెట్టూ, హరి సర్వగుఁడేమి యేరహస్యంబేనిన్
గరతలగత మామలకము, కరణి నతం డెఱుఁగు నేమి? కమలదళాక్షీ! 8

తే. అతని నెవ్వరు సర్వజ్ఞుఁ డని నుతించి, నట్లు వినలేదు యౌగికమైనఁ దప్పఁ
దత్పదము యోగరూఢమై తనర దొక్క, శివునకే కాక తక్కు నింకెవరికేని. 9

క. భవతు; తలోదరి! నీనా, ధువిశేషజ్ఞత నెఱుఁగు త్రోవ యొకటి నే
నవలోకించితిఁ దెల్పెదఁ, జవిగా నున్నయెడ నట్లు సలుపం గలవే? 10

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. నేనును మత్పతి జగదీ,శానుండును రేయి నేప్రసంగమ్మును మా
యానందానుగుణమ్ముగ, మానుగఁ జేయుదుమొ? తత్క్రమము సర్వంబుల్. 11

క. నీపతికిఁ దెలియకుండదు, వ్యాపకుఁడే కాక యతఁడు పడఁతి! సమస్తం
బేపాటిరహస్యంబును, దాఁపక నీ కెఱుఁగఁ జెప్ప దక్షుం డగుటల్. 12

ఆ. అతని నీవు మా రహస్యప్రసంగంబు, లడిగి తెలిసికొని యనంతరమ్ము
నాకుఁ దెల్పవలయు నళినోద్భవునిరాణి, వాణి మనకు సాక్షి వామనయన! 13

వ. అనవుడు శ్రీదేవి యట్ల చేసెదనని సమ్మతించెఁ బదంపడి గోష్ఠి చాలించి వారి వారిస్థానమ్ములకు నరిగిరి. అనంతర మ్మమ్మహాలక్ష్మి మంతనమ్మునఁ దనకును బరమేశ్వరికిని జరిగినప్రసంగంబు చెప్పి తనకు నయ్యాదిమదంపతుల రహః ప్రసంగమ్ము తూచా తప్పకుండ రేపటియుదయమ్ము వక్కాణింపవలయు నని నిర్బంధించుటయు నమ్మహావిష్ణువు, 14

ఆ. ఆఁడువాండ్రు గొంద ఱక్కట! యెక్కడఁ, జేరి రేని పుట్టుఁ జెట్ట యెదియొ
యేను జెప్పనేర్తునే వారలరహఃప్ర, సంగ మబల! అట్టి శక్తి గలదె? 15

క. సర్వజ్ఞబిరుద మల యా, శర్వునకే తక్క నితరజగదీశుల కే
యుర్వర లేదని యెఱుఁగవె?, గర్వోక్తులు నిన్ను నన్నుఁ గస్తికిఁ దెచ్చెల్. 16

క. నిరుపపదమైన "యీశ్వర", బిరుదము "సర్వజ్ఞ" బిరుదు పెఱదేవత లె
వ్వరికిన్ జెల్లవు గౌరీ,వరుఁ డొక్కఁడె యర్హుఁ డెఱుఁగు వానిన్ దాల్పన్. 17

ఆ. గొప్పచిక్కు దెచ్చికొంటివి ననుఁగూడఁ, జిక్కులోన దింపి తిక్కతమున
నెట్లు తద్రహస్యవృత్తాంతమును నీకు, నేను జెప్పనేర్తు నీరజాక్షి! 18

క. అని పతి వచించుటయు న, వ్వనజాలయ చెప్పక సరివారలలో న
న్నను జిన్నఁబుచ్చెదవె? యే,మని నేఁ దలయెత్తికొందు నని తప్పినచో? 19

తే. ఆపె మగఁడే మొ సర్వజ్ఞుఁ డనియు నన్న,దాదులమగల్ తదీయమైనట్టి ప్రజ్ఞ
లో శతాంశములేని దురీశులనియు, నాపెగర్వము నే నెట్లు లది సహింతు. 20

తే. ఎట్టులో పార్వతియుఁ బరమేశ్వరుఁడును, నేఁటిరాత్రి రహోగృహవాటిఁ జెప్పి
కొన్నమాటలు నాకు నీవున్న వున్న,యట్టు దెల్పిన నిలుచు మర్యాద నాకు. 21

క. లేకున్న లోకమందలి, లేకులలో నేను నొక్కలేకి నగుదు నీ
లోకేశ్వరత్వమునకు న,పాకృతి చేకూరు లేదు పరు వికఁ మనకున్. 22

క. ఊరక నను వెఱపింపఁగ, సారెకు నెకసక్కెములు ప్రసంగించెదు నీ
సారము నేనెఱుఁగనె? జగ, దారాధ్యుఁడ వెట్టులైతి వమరేంద్రనుతా. 23

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. ఇట్లు సారెసారెకు వేధించు నర్ధాంగి ముగ్ధత్వమ్ము నెట్లును నివారింప నేరక వారి జాత్సుం "డట్లకాక, ప్రియత్నించి చూచెద"నని పరమేశ్వరునకు నాంతరంగిక భక్తుండగు నైగమేయుం డను ప్రమథునికడ కేగి మంతనమ్మున నిట్లనియె. 24

—• విష్ణు నైగమేయుల సంభాషణము •—

ఆ. నైగమేయ! నీదునామంబు సార్థకం, బఖిలవేదముల రహస్యసార
మీ వెఱింగినట్టు లితరు లెఱుంగరు, నిన్ను మించు ధన్యుఁ డున్నె? యెందు. 25

క. పరమేశ్వరు నిట్టూరుపు, మరుత్ప్రివాహంబ వేదమనఁ దన్మర్మం
బెఱింగినవానికి నీకిఁక, నెఱుఁగని దేమర్మ ముండునే? యెందేనిన్. 26

వ. ఇట్లు సన్నుతించు లక్ష్మీమ్రజానిం గని నైగమేయుం డాత్మస్తుతికిఁ బొడమిన మందా క్షుంబు మొగమ్మునకు వన్నెఁగూర్ప వినయవినమితుండై యిట్లను. 27

క. దేవా! దేవర నాయెడ, నేవేవియొ లేనిగొనము లీక్షించుట మీ
పావనహృదయమునకుఁ గుఱు, తేవారిన్ బోల నేర్తు నే మూఢుండన్. 28

తే. పరులగుణలేశమేనియుఁ బర్వతమ్ము, గా గణించుటయును దోషపూగపర్వ
తములఁ బరమాణువులు గాఁగఁ దలఁచుటయును,మిమ్మువంటిపెద్దలకుసాజమ్ముగాదె?

క. కావున నేను నికృష్టుఁడ, నౌవాఁడనయేని మీకు నాథ్యుఁడ నైతిన్
బావనుఁడనైతి వంశము, పావనమయ్యెన్ భవత్కృపారసవృష్టిన్. 30

క. నావంటి దీనునొద్దకు, దేవర చనుదెంచుటన్న దేవాపగ తా
నావాసము ముంగిటనే, కేవలమున్ నిల్చినట్ల కేశవ! వరదా! 31

క. పని యేమి యుండి యిటకున్, జనుదెంచితి రంచు నడుగఁజాలుదునే? మి
మ్మనఘా! వరాకసదృశుఁడ, ఘనులకు నావలన నెట్టి కార్య మ్మొందున్. 32

ఆ. ఏప్రయోజనమ్ము నేమాత్రిమును లేక, మందుఁడేని యేగఁడందు రెటకు
నట్టియుక్తి నెఱింగినట్టి మీరాక నన్, గలఁచుచున్నయది నికామ మనఘ! 33

క. పదసేవకుండ నాకిపు డెది, తాము విధించెదరొ? రమేశ! అదియు నె
ట్టిదియైనఁ జేసి తీరెద, నిది యది యనుశంక వలవ దెఱింగింపఁదగున్. 34

క. నావుడు రమేశ, యనుచు న్నీవాకారించి తిపుడు నీ నోట మహా
దేవుఁడె ఆపదమున నం, భావింపఁగఁజేసె నంచు భావింతు మదిన్ 35

వ. నాకు నీవలనఁ గాఁదగు కర్జంబునకు నెల్ల మూలంబు రమాదేవియే యని యెఱుంగుమని నలుదెసలు పరికించి, 36

క. "గోడలకుం జెవులుండెడి" నీడన్ లేరనఁగ రాద యితరులు నే నీ
తోడుత మంతనమున మా, టాడఁగవలె నిది మహారహస్య మెఱుఁగుమీ. 37

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. అని సమీపమ్మునకుం బిలిచి చెవిలో నుపాంశువుగ మంత్రోపదేశంబువిధంబునం
దనవచ్చినపనిని సూత్రప్రాయమ్ముగా నొడువుటయు నైగమేయుండు డిల్లంబోయి
విన్ననగువదనంబుతో నంతర్గతంబున. 38

క. ఇది యెక్కడి సంకట? మె, య్యదియేనియుఁ జేతు నంటి నీశ్వరుఁడును ద
న్మదిరాక్షియు వదనంబును, వదనంబును జేర్చి పలుకు పలుకులఁట? కటా! 39

క. విను మెట్టు లాల్మగలు పే, ర్మిని మాటాడుకొనునట్టి మేలినుడు లెవం
డును వినుట తప్పనుచు బుధ, జను లందురు నేను దీని సల్పుట యెట్టుల్. 40

తే. పుణ్యపాపము లెఱిఁగిన పుణ్యమూర్తి
శ్రీమహావిష్ణుఁ డీలాటి చెడ్డపనిని
నాపయిం బెట్టు నని యాది నాకు నుంత
దోఁచుచో నే నెటుల్ దలయూఁచి యుందు. 41

క. ఇఱికించుకొంటి నెడ నేఁ, గఱకుంగత్తెరను విష్ణుఁ గాదందునొ? శం
కరునినుడు లవలఁ బెట్టిన, దురితమ్మున కగ్గమగుచు దూఱు గుదుతునో? 42

క. నౌకాద్వయగతపదుఁడై, యీకడ కాకడకుఁ గాక యేటినడుమఁ జి
కాకువడు మనుజుపోలిక, నా కబ్బె న్నేఁడహో! జనార్దనుకతనన్. 43

క. పని యిట్టిది యని ముందుగఁ, గనుఁగొనకే వాగ్వ్యయంబు గావించిన నా
కెనయగు సంకటమే వెను, కొనె నేమనుకొన్న నేమగున్ మందమతిన్. 44

తే. పాలుదాగెడి పిల్లనిపగిది నన్నుఁ, బ్రేముడింతు రీశ్వరుఁడు నంబికయు మదిని
నా యెఱుంగని దుండ దేమాయమర్మ, మది బయటికేగ వా రెట్టులరిగెనంద్రు 45

ఆ. కొంపమునుక తెచ్చికొంటి నూరక కూరు,చుండి మాయమర్మ మొండెఱుంగ
నైతి "డబ్బువెట్టి యాబ్దికమును దెచ్చి, కొన్నయట్టు" లైతిఁ గొనకు నేను. 46

ఆ. ఎఱిఁగి యెఱిఁగి విష్ణువే చేసె నాయెడ, ద్రోహ మింక శంకరుండు నన్నుఁ
దనసమీపముక్తి కెనగావు బొమ్మని, కసరఁడొక్కొ? అంబ కసరదొక్కొ? 47

క. నే నేమియైనఁ దనకున్, శ్రీనాథున కేమిసేగి "చేయుదు" నని నే
సూనృతమునకున్ దప్పిన,చో నాయన నన్ శపింపఁ జూడఁడె? కిన్కన్. 48

ఆ. అట్టులాట మొదటి యాపద దప్పికో, నెంచు టుచిత మవల నీశ్వరుండు
కలఁడు పెద్ద లండ్రుగా? "అటునుండి న,ఱుకు" మటంచు నెంత వెకలినైతి? 49

వ. ఇట్లు పలువిధములఁ దనలోఁ దాను విచారించి యెట్టకేలకు ధైర్యమ్ము దెచ్చి
కొని తమయాజ్ఞ నిర్వర్తించెద నని జనార్దనునకుం జెప్పి పంపి నాఁటి రేయి
యుమామహేశ్వరులకు నడచిన రహఃప్రసంగమ్ము సర్వమ్ము తూచా తప్పకుండ

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

మంతనమ్మున మఱునాఁ డమ్మాధవునకుం జెప్పుటయు, మాధవుండు రమాదేవి కెఱిఁగించె, నాపె సరస్వతీసమక్షమ్మునఁ బరాశక్తికి వినుచుటయు వారందఱు మిక్కిలిగా నక్కజంపడిరి,పదంపడి యయ్యాదిశక్తిమంతనమ్మున శ్రీమహాదేవునితో,

—, పార్వతీ పరమేశ్వరుల సంభాషణము •—

క. మనమన మంతనములు మం, తనములుఁగా నుండ కెట్టిదారినో యవలఁ
జని నాకు లజ్జ గొలిపెడి, మనోహరా! బిగ్గఱగను మాటాడకుఁడీ. 51

ఆ. నాకుఁ జెవుడు లేదు వీఁకమై నెమ్మది, గానె మీరు చెప్పఁ డేను వినఁగ
ళ్లను సమస్తమైన జనులకు వినవచ్చు, నట్టు లేల చెప్ప టనుడు హరుఁడు. 52

క. ఏకతమున మన మనుకొను, నేకతములు బయటి కేగు టెఱిఁగితి నాతో
నాకతము దెల్పు మనుటయు, శ్రీకాంత వచించు తెఱఁగు చెప్పె నుమ వెసఁ. 53

వ. పరమేశ్వరుండు నైగమేయునివలన శ్రీహరి తెలిసికొని తనయర్ధాంగికిఁ జెప్పి యుండుట గమనించియుఁ గలనిజ మమ్మవారి కెఱిఁగించుచో నైగమేయుని కంబికతన నపకృతి జరుగు నని భక్తపరతంత్రుండగుట రహస్యంబు బయటఁ బెట్టక తత్కాలోచితంబుగఁ బరాశక్తి కిట్లనియె. 54

ఆ. అబల లక్ష్మి చెప్పె నంటివి రేపును, జెప్పఁగలదొ? లేదొ? చెప్పు మనుచు
మరల నడిగి చూడు మెఱిఁగి చెప్పినయేని, యప్పు డేమియైన ననుము నన్ను.

వ. అని చెప్పి నాఁడు నైగమేయుని కేదేని మిష గల్పించి సాన్నిధ్యమ్ము లేకుండఁ జేసి యమ్మహాదేవుండు. 55

క. నానాకల్పమ్ములలో, నానామన్వంతరములనాఁడు నడుచు న
న్నానావిశేషముల న, మ్మానినికిఁ జెప్పె మధురమంజులఫణితిఁ. 56

వ. మరల మఱునాఁడు మహాదేవి శ్రీదేవిని బ్రశ్నించుటయు నాపెకు శ్రీమహావిష్ణు వేమియుం జెప్పనికతన గుబ్రిక్కిళ్ళు మ్రింగుచు నాకసంబువంకఁ జూచుట తప్ప గత్యంతరమ్ము పొడకట్టదయ్యె, నప్పు డాశ్రీమహాలక్ష్మి తన యంతర్గతంబున, 57

క. గతరాత్రిమునం దంబకు, నితివృత్తమ్మెదియుఁగాని యేకాంతమునం
దతిలోకుఁడు చెప్పనిచో, నతి యిప్పుడు ప్రశ్న మేల సలిపి కలంచుఁ. 58

క. చెప్పుటయే నిక్కంబని, యొప్పెడి పక్షమున నిన్న నున్నది యున్న
ట్లొప్పఁగఁ జెప్పిన మత్పతి, యిప్పుడు నాతోడఁ జెప్పఁ డేయించుకయుఁ. 59

వ. ఈ విషయం బన్యోన్యాశ్రియాద్యనేకదోషమ్ముల కాలవాలమ్ముగా మంటం జేసి నా కితికర్తవ్యంబు లేశమును దోఁచకున్నయది, నే నిప్పు డేమిసేయవలయు నని వెండియు. 60

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తే. చెప్పనే ర్వైదు నీమగం డప్పరో! యటంచునా? చెప్పఁడే నెట్టు లడుగునాపె
సర్వలోకమ్ము లేలెడి శక్తి వంచ, నం బొనర్చునటన్నచో నమ్మరెవరు. 61

తే. కనుకఁ జెప్పియుండుటయె నిక్కమ్మనంగ, వలయు ననుకొన్న మత్ప్రతివలన నాకు
గతమునంబోలె నె ట్లవగతము గాదు, "గంపచిక్కుగ" నున్న దిక్కతతెఱంగు. 62

వ. ఇదమిత్థమని తేలని విషయమ్మున వాచాటతకన్న మౌనమే కొంత వర మను
కొని యప్పంకజాలయ, 63

క. వెలవెలఁ బోవుచు నేదియొ, తలఁపున యోజించు నవ్విధము నటియింపన్
లలితాంబకు నాపెమదిన్, గల తెఱఁ గవగతముగాఁ దగన్ గన్పట్టెన్. 64

తే. అపుడు వాణియు రౌద్రియు నమ్మవారి, హృదయము నెఱింగి లక్ష్మిని హెచ్చరింప
కెలమి నుండిరి సభ ముగియించి శక్తి, యమ్మహాదేవుసన్నిధి కరిగి పిదప. 65

వ. ఇట్లు ప్రశ్నించె, సదాశివా! నినొక్కమాట యడుగం దలంచితి, నిన్ను
మాయలమారి వనుటకు నాకు నోరాడదు. ఆపక్షమున నెవ్వరినేని మాయలో
ముంపఁగలవే మొ గాని నన్ను ముంపనేర వనుట సత్యం బగుటచే నిది యాత్మ
స్తుతిగా నీ వెన్నవని యే నెఱుంగుదు నని వెండియు, 66

—• పరాశక్తి నైగమేయుని శపించుట •—

ఉ. మొన్నటిరాతి రిర్వురము ముచ్చటగా ననుకొన్న సర్వమున్
నిన్న వచించెఁ బ్రొద్దుటను నీరజగేహ, యదెట్టులొక్కొ? నేఁ
డెన్నివిధాల నే నడుగ నేమొకొ? "బెల్లము గొట్టు రాయి" నా
నిన్నటిరేయి సంగతు లనింద్యచరిత్రి వచింప దేవియున్. 67

క. మొన్నటివి చెప్పఁ జొచ్చెఁ బతి, నిన్నటివియుఁ జెప్పవలయు నేనడిగెద నిం
దున్నరహస్యం బెట్టిదొ?, పన్నగభూషా! వచింపవలయున్ సరిగా. 68

క. ఒకనాఁటివి దెలియుట వే, ఱొకనాఁటివి దెలియకుంటయును గలదే? ఆ
యకమునఁ డగు విష్ణువు తప్పక సర్వజ్ఞుండె యైన బ్రహ్మజ్ఞనిధీ! 69

ఆ. చెప్పి తీరవలయుఁ దప్పక యీకీలకంబు నీదుపట్లఁ గలదు దేవ!
ఎంత మాయ పన్ని తే నెఱుంగని మాయ, కూడఁ జేయఁజాలు కోవిదుఁడవు. 70

వ. ఇట్లు సారెసారెకుఁ బ్రశ్నించు మహేశ్వరికి మహాదేవుండు కల తెఱంగు వచించుట
తప్పనివిధియై యిటువచించె. 71

క. ఎందులకు నన్ను దూఱెదు, సందర్భము చెప్పనెడల శపియింతువు వీ
నిం, దొనఁగు వీనిదగు కత, నం దన్విరొ? యంచుఁ జూపె నైగము నంతన్. 72

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తే. అంబ యీశ్వరుఁ డనుకొన్నయట్లె కనుల, జలజలని నిప్పుకలు సారెసారె రాల
నైగమేయు వీక్షింప నన్నైగమేయుఁ, డడలి బేజారయిన గుండె లడరు దెల్ప. 73

వ. మున్న కలఁగి యుంటఁ జేసి యితికర్తవ్యంబు దోఁపక యట్టె శిలాప్రతిమయుం
బోలె నిలిచి క్షమాపణంబు చెప్పికో నుద్యమించియు. 74

తే. వాక్కు బయటికి రాక యవాఙ్మనోభి,గోచరుఁడు శంకరుండు నాకుఁ గడుఁగూర్చు
నంబికయు నంతకన్న శతాంశ మెచ్చు,గూర్చు వారికి నే నెగ్గు గూర్చినాఁడ. 75

క. పరమద్రోహిని బాపిని, గురుజననింద్యుఁడను మిగులఁ గ్రూరుఁడ నంతః
పురపురహస్యము బయలం, బఱచిన చండాలుఁడను నపాత్రుఁడ జడుఁడన్. 76

ఆ. అడుగుఁగాక విష్ణు వాతని పైవాఁడె, యడుగుఁగాక చెప్పనగునె? నాకు
నెందు కడిగినాఁడ వేపని నీకు ని, ద్దానఁ గల దటంచు మాననైతి. 77

క. "లోకమొ! పాడో!" యనుకొని, వాకొంటిన్ విన్నవాఁడు భార్యకు నెట్టుల్
వాకొనెఁ బెదవిన్ దాఁటిన, పా కది నిలువ దఖిలప్రపంచము నిండున్. 78

తే. అందులో నాఁడువారి రహస్యగోప, నప్రసక్తి నుడువ నేల? సుప్రసిద్ధ
మెవ్వ రెఱుఁగరు "నవుగింజయేని నాన, దాఁడువారి నాలుక" నని యండ్రుగాదె?

క. చెప్పితిఁబో తా నడిగినఁ, జెప్పఁగఁ దగనట్టి దానిఁ జెవినే యిడుకో
కప్పురుషోత్తముఁ డేటికి, గొప్పకుఁ దనయాలిచెవిని గొఱుకఁగవలయున్. 80

తే. ఆపెతోఁ జెప్పుకున్న నాకాపద యిటు,మూఁడకుండెడి దిప్పు డెటు మొగముచెల్లు
నాకుఁ బరమేశ్వరికిని ఋణమ్ము చెల్లె, నింతకును దైవసంకల్ప మిట్టు లుండె. 81

క. అని వడవడ వడఁకుచు నే, మిని దోఁపక నైగముఁడు సమీపస్థలి ని
ల్చిన నంబిక యవ్వానిన్, గసలున శపియించె నిట్లు కటము లదరఁగన్. 82

తే. ఎంత చేసితి వఘము సామీప్యముక్తి
నీ కొసంగినందుల కిట్టులేకద? నడ
చుట, యెటుల్ క్షమియింతు నీచు నిను భూమి
లోకమునఁ బుట్టు వంచు మీ లోకము విడి. 83

వ. అట్లు శపించుటయు నైగమేయుండు పరాశక్తిపాదపద్మముల నశ్రుజలంబున నభిషే
కింపుచు గద్గదస్వరంబున నిట్లు ప్రార్థించె. 84

క. తప్పొనరించితిఁ దల్లీ, యెప్పుడు నెఱుఁగని యఘ మిటు లేర్పడె నెన్నా
ళ్లీపాపమునకు నేనిఁక, నప్పుడమి వసింతు నొసఁగు మానతిఁ గృపతో. 85

వ. అట్లు దీనదీనంబుగఁ బ్రార్థించు నాంతరంగిక భక్తునపై గనికరంబు వొడమి యప
రాశక్తి కృపావలోకనంబుల వీక్షించుచు లెమ్మని నొడువుచు నిట్లను. 86

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. భూలోకమెల్లఁ బాపా,వాలముగా దండఁ గల మహాస్థానము తా
నేలలు పెక్కులు సాక్షా, త్కైలాసము సుమ్ము కాశికాక్షేత్ర మిలన్. 87

తే. అందు క్షేమేశఘట్టమ్మునందు, శ్రీగ,ళుండు లింగరూపమ్మున నుండు నమ్మ
హాత్మ్ము సేవించుచును విన్నయఖిల కల్ప,గాథలు రచింపు మెలమి సద్గ్రంథములుగ.

క. తరియింపు మీవు భక్తులఁ, దరియింపఁగఁ జేయు మిదియె తరణోపాయం
బెఱుఁగుము పురాణగాథలు, విరచించుటెపో! తరించువిధము సుకవికిన్. 89

తే. కలరు మద్భక్తు లందునఁ గవులు తఱచు, వార లెల్లరు నీవంటివారు గారు
నేనెఱుంగుదు నీశక్తి నీవు నన్ను, గుఱిచి చేసిన స్తుతులెఱుంగుదును బెక్కు. 90

క. మృదుపాకము నీ కవనము, హృదయంగమ మట్టులగుట నెల్లరు నినుఁ గో
విదులు శిరసావహింతురు, బెదరుదు రెల్లరును నీవివేకమ్మునకున్. 91

తే. ఎన్నియో జన్మముల నన్ను నెఱిఁగి నీవు, పూజ చేసితి వప్పుణ్యపుంజ మెల్ల
నీకుఁ గవితాస్వరూపమై నెగడెఁ దగిన, తఱియు ఘటియించె నింకఁ గొదవయుఁ గలదె?

క. అవధానశక్తి గల బు, ద్ధివిశేషము గల్గియున్న ధీవరుఁడవు నీ
వెవి వింటివొ శివువలనన్, జవి గుఱుకన్ గ్రంథములుగ సల్పుము వానిన్. 93

క. దూరపుఁగొండలు నును పను, తీరున భ్రమియింతురి గాని ధీరులు; మును ల
వ్వారాణసీపురము సరి,గా రాదని పల్కుచుండ్రి కైలాసమ్మున్. 94

తే. ఎఱుఁగుదువు నీవుగూడ మహేశ్వరుండు, నేను గాశికయందునే! యేఁటికిఁ బది
మాసములు వాస మొనరించు వాసి "నీదు, రొట్టె నేతను బడిన" దెఱుఁగుము పొమ్ము.

వ. నీకు భూలోకమ్మున 'జైగవేయ'' నామమ్ము ప్రసిద్ధమ్మగు, మరలఁ గొండొకకాల
మ్మునకు నిన్ను నీశ్వరానుగ్రహ మ్మిక్కడికి రప్పించు, విచారింపకుమని
యోదార్చి వెండియు. 96

క. అలకాశి నుండువారలు, తలఁతురు కైలాస మట్లె తలఁతురు సుమ్మీ!
యెలమి నిటనుండువారును, నిలఁ గల కాశీపురమ్ము నీక్షించుటకున్. 97

క. వారల కిది యెక్కువదై, యారోహించెడి మనంబు నట్టులె ఆయీ
పౌరులకని యెఱుఁగఁగనగు, మారుచి కాశీపురమునె మఱిమఱి మరగున్. 98

వ. ఇట్లాదరపూర్వకంబుగ వచించుటయు నైగమేయుండు భూలోక కైలాసంబు
కాశికిం జనియె ననంతరమ్మునఁ బరాశక్తి శ్రీమన్నారాయణు నాకారించి,

—• పరాశక్తి విష్ణుని శపించుట •—

ఉ. ఈవు మదంశజన్ముఁడ వహీనుఁడ వేమిటి కిట్లొనర్చి సం
భావన గోలుపోతివి సమంజసమే? కపటప్రవృత్తి, లో

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

శాపనమునఁ బొనర్చు ననఘాత్మ్ములవర్తన మిట్టిదైన నిం
కేవిబుధుల్ బుజూపృకృతి నేగుదు? రింత యెఱుంగవల్వదే? 100

తే. అప్పటికిఁ గార్యసిద్ధి యౌ ననుచుఁ గపట,మూని చరియించు వారును నుం(డుగాక
అట్టివర్తన మకట! నీయట్టి పుణ్య,మూర్తి కర్హమె! తెలిసియు మోసపోతి. 101

తే. ఇంటియాలు నిన్నుఁ జగదీడ్యచరితుఁ, బట్టి సాలార్ప నిట్టి కపటము నీవు
సమ్మతించి యొనర్చితి చాలఁదప్పు, పనిసుమీ యెట్టులోనరింపఁ బోలువడితో?102

క. గతమున వామనమగు నా, కృతిఁ దాలిచి యన్నకు నుపకృతి చేసితి వా
కృతి యన్నగారి కటు లుప,కృతి యయ్యును నీకుఁ జెడ్డకీరితిఁ దెచ్చెన్. 103

క. మునులు విమర్శించుచు బలి,దనుజేంద్రునికన్న నిన్నుఁ దక్కువవాఁడం
చనినారు పురాణములం,దని యెఱుఁగుదొ! యెఱుఁగవో కో? వ్యాజము తగునే?

తే. అప్రతిష్ఠాకరమ్ము లైనట్టి పనులు, పేరుగల మానిసులు సేయఁ బేరు మాయు
మానిసుల కట్టులైనచో మనకుఁ జెప్ప,వలసి యుండునె? నీకింత తెలియదో కో?

క. సరియే యెటేఁగియొ యెఱుఁగకొ, విరచించితి గొప్ప తప్పు పృథ్వీస్థలి జా
లరికన్య సత్యవతికిఁ గొ,మరుఁడ వగుము మత్స్యగంధి మానిని కింకన్. 106

వ. అని యిట్లు మృదువచనపూర్వకమ్ముగ శాపంబు తెలంగు వివరించుటయు
శ్రీ మహావిష్ణువు కరమ్ములు మొగిచి యిట్లను. 107

క. భృగుశాపం బింకను బూ,ర్తిగఁ దీరఁగ లేదు తల్లి! కృతకృత్యుఁడ నె
ట్లగుదునో కో? యని మది నే, వగచుచునున్నాఁడ మరల వగ పైఁబడియెన్. 108

తే. "గోరుచుట్టుపై రోకలి'' తీరు కష్ట,ములకుఁ దోడగుఁ గష్టముల్ మొగియు నట్లె
సుఖముపైనొందుసుఖములుసౌరిది రెండు,గూడ ననుభవమునఁగాని కొనకుఁజనవు.

వ. అని వగలంబొగులు లక్ష్మీశ్వరుంగాంచి జగదీశ్వరి యోదార్చుచు నిట్లను. 110

ఉ. ఎంతయొ కార్య మున్నయది యీవటు పుట్టి పొనర్పఁదగ్గ దీ
మంతువు కారణమ్ముగను మానవలోకమునన్ జనించి సి
ద్ధాంతము లెన్నియో సులభమౌనటు లీవు పురాణపఙ్క్తిఁ గా
వింతువుగాక నైగమగవీపరిపాటియుఁ గొంత తోడుగన్. 111

క. ఏదో నెపమున ధర్మా,పాదన మొనరించుట మనపని కలిలోనన్
వేదములయందు నేరికి, నాదరము నశించు దాన నఘ ముదయించున్. 112

క. వేదార్థ మెఱుఁగు వారలు, భూదేవులయందుఁగూడఁ బూజ్య మగుటచే
నాదరు వన్నిటికిని దా,మోదర యగుఁజూ! పురాణమొండె శరణమై. 113

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తే. అర్థవాదమ్ము లైన కథాంశములను, గల్పన మొనర్చి ధర్మసంగ్రహణమందు
నేర్పుగా నిమిడిచి సువినీతి జనుల, కెలమి వివరింప నీకెగా కెవరి కగును? 114

క. గందరగోళముగాఁ బలు, చందమ్ముల నున్న వేదసమితి సరి యొన
ర్పం దగువాఁ డెవ్వఁడు గో, విందా! నీకన్న, వేద విభజన మనదే? 115

క. వినియుంటి నైగమేయుఁడు, వినిచిన గోప్యాంశములను విజ్ఞుఁడవు స్వత
స్సునిశితమతిశాలివి నీ, వనఘా! వ్యాసుఁ డనుపేర నలరుము జగతిన్. 116

తే. ఎల్లరును గాక యున్నను నీ విటు లొన, రించితేనియు నిలఁ గొందఱేని గలిని
దేవ విప్రభక్తి గలిగి తేజరిల్లి, యుత్తమపదార్హులగు యోగ్యు లుండఁగలరు. 117

క. క్షేత్రమ్ము లెన్నియేనియుఁ, బాత్రమ్ములు గలవు భువిని బాత్రములందున్
బాత్రము కాశిక యిందే, మాత్రము సంశయము లేదు, మాధవ! వినుమీ! 118

క. అవిముక్త క్షేత్రమునం, దు వసించుచు శిష్యగణముతో వేదములన్
బ్రవిభజన మ్మొనరింపుము, వివిధ పురాణము లొనర్చి విస్త్రితిఁ గనుమీ! 119

తే. అందు నీవు ప్రతిష్ఠించునట్టి లింగ, మలరుఁగాత వ్యాసేశ్వరాహ్వయముతోడ
దాని కభిషేక మొనరించి ధన్యులగుచు, ముక్తిఁ గందురు గాక! ముముక్షు లనఘ!

క. పదునెన్మిదిటఁ బురాణము, లొదవించెడి యోగ మొక్కఁ డుంటఁజుమీ నీ
కొదవిన దీశాపము నీ, కదియును సుకృతమ యెఱుఁగుమీ కమలేశా! 121

క. స్కాందమ్ముమాట మఱవకు, మిందు ఘరుని మహిమ నుందు నెక్కువగా గో
వింద! వివరింపు మెట్టిమ,రందము నీవాక్కుల సరి రాద యెఱుఁగుదున్. 122

తే. సులభ శైలిని రచియింపవలయుఁ గలిని, దఱచు పాండిత్యముండెడి తజ్ఞులుండ
రెఱుఁగుము తరింపవలయు నీకృతులకతన, స్త్రీలు శూద్రులు వచియింపనేల దీని.

వ. ఇట్లు పలువిధముల నుపదేశించి యనుపుటయు నతండు పరాశక్తియాదేశంబు
శిరసావహించి యరుగ నుద్యుక్తుం డగునెడ నమ్మహామాత మరల నిట్లను. 124

క. నీకాలమునందుననే, నీకలచేఁ గృష్ణుఁడున్ జనించును భృగుశా
పాకలనం బెఱుఁగుదువు క,దా! కలిహరుఁ డతఁడు తీర్చు ధరణీభరమున్. 125

తే. నీకుఁ బాన్పగు శేషాహి సోఁకుమూఁక, నడఁచుపట్టున సాహాయ్య మాచరింపఁ
గలఁడు బలరాముఁడను పేరఁ గలుగు నగ్ర,జుం డతండును లోకపూజ్యుండు మఱియు.

వ. ఆ కాలమునంద, దిక్పాలాంశమ్ములతోఁ బంచపాండవులును లక్ష్మ్యంశమ్మైన
వారలభార్య ద్రౌపదియును రాక్షసాంశమ్ముల దుర్యోధన దుశ్శాసనాదులును
శిశుపాలప్రముఖులును జనించి పరస్పర ద్వేషమ్ములతో జగంబునకుఁ జాల నలజడి

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

గలిగింతురు. వీరల చరిత్రంబులు నీకు ధర్మప్రచారమ్మునకు మిక్కిలి తోడ్పడు. ప్రతివిషయమ్మునందును వీరితో నంతయో యింతయో నీకు సంబంధ ముండి తీరు. జాగ్రత్త, యని నొక్కి చెప్పి పొమ్మనుటయు శ్రీమన్నారాయణుండు. 127

క. అరుగుచు నంబిక మిక్కిలి, బరువగుపని నాదుశిరముపైఁ బెట్టిన దె
క్కరణి నెఱవేర్తునో భూభర మడఁగించు పని యన్నఁ బైపైఁ గలదే. 128

క. వారికి వారికినిం గల, వైరమ్ములు నెపముఁ జేసి వారు నిరపరా
ధారంభుల లోకులఁ బోరిఁ, గారింతురు యుద్ధములను గల్పించి ఖలుల్. 129

క. అరిషడ్వర్గులతో నఱి, మఱి దుర్మార్గు లొనరించు కుమ్మరతల ను
ర్వర మునుఁగకుండఁ గాచుట, భరమా మఱి యంత్రకన్న భరమా తరమా. 130

క. వంచింపవలయుఁ గొందఱ, వంచింపంబడఁగవలయు వశమా? మఱి ప్రా
పంచిక విషయమ్ముల మఱి, నుంచి చరింపవలె నన్న నొకతెర వున్నే. 131

వ. ఇట్లు విచారించుచు వ్యాసుండై యవతరించి తనకుఁ బరాశక్తి యిడిన ముదలను మఱవనివాఁడయ్యు నాపె నీకు స్వాతంత్ర్యముఁగూడఁ గలదని యించుక సూచించుటచేఁ గొన్నిచోట్ల వేదంబు ననుసరించియుఁ గొన్నిచోట్ల స్వతంత్రించియు జీవేశ్వరులకు ద్వైతంబనిగాని, యద్వైతంబనిగాని నిశ్చయించి వచింపక పెరుగును వడ్లును గలిసిన తెఱంగున నున్న యప్పారాశర్యుని సిద్ధాంతమ్ములను నైగమేయాపరావతారుండగు జైగవేయుఁడు సైఁపక యుద్ధతగుణులుటయు నిరువురకు వివాదంబు పెరిఁగె నందు శివవిష్ణువులలో నెవ్వరధికు లను వాద మ్మొక్కటఁ బ్రస్తుతంబగుడు వ్యాసుం డేదియో చెప్పఁబూనుటయుఁ జైగవేయుండు. 132

ఆ. ఇచ్ఛవచ్చినట్టు లెల్ల నసత్యకల్పనలు సేయ భయము పడవ నీవు
విశ్వనాథునెదుట వినిపింపు నీదు సిద్ధాంత మేదో? యూతఁ డాలకించు. 133

చ. అనుటయు నట్లకాక యని వ్యాసుఁడు శిష్యులతోడ నేగి నె
మ్మనమును దిటమ్ముఁ జేసికొని మందిరమెల్ల ధ్వనింప సభ్యు లె
ల్లను వినుచుండ మిన్నలగు లాఁతివిశేషము లెన్నియో వచిం
చినపిదపన్ వచించె నిటు చేతుల నెత్తి నభమ్ము ఘూర్ణిలన్. 134

ఉ. ఎందుఁ గలట్టి వేదముల నెల్లను నేఁ బఠియించితిన్ మునుల్
కొందఱె కాదు సర్వులును గూర్చిన గ్రంథములన్ బఠించితిన్
విందురుగాక నామతము వీనులవిందుగ నెల్లవారు గో
విందునికన్న నెక్కుడగు వేలుపు లేఁడు జగత్త్రయమ్మునన్. 135

తే. ఏను విశ్వేశునెదుటఁ బ్రమాణమిట్లు, సేయుచున్నాఁడ ననుటయు శ్రీగళు నప
రావతారమ్ము తండు వేమంటి మరల, ననుమనుచు రంకెవైచె నహంకరించి. 136

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. ఎత్తినచేతు లెత్తినటులే తటకాపడియుండి మౌని నో
రెత్తి మొదో వచించుటకు నేడ్తెఱ యత్న మొనర్పఁబోవఁ గిం
చిత్తును లేవదయ్యె నది శిష్యులు గన్గొని యేమి చిత్రము
వ్వెత్తుగ నిట్టులయ్యెనని యేమియుఁ దోఁపక యుండి రయ్యెడన్. 137

క. తక్కిన ఋషులెల్లరు శివు, డక్కయి ప్రార్థించి రరుగుదెంచె నజుండున్
మిక్కిలికను దేవర వినుఁ, డిక్కస్తి ద్రొలంగు నంది కేశుకతమునన్. 138

వ. అని హస్తసంజ్ఞం జేసి సూచించె నంత బ్రహ్మదు లాతని స్తుతింప నతఁడు వ్యాసుని చేతులు విడఁదీయుటయు శిష్యులును దక్కుంగల ఋషిముఖ్యులును గడుంగడు సంతసించిరి. 139

క. పిమ్మట వ్యాసేశ్వర లిం, గమ్ముఁ బ్రతిష్ఠించి మౌని గడుభక్తి యజిం
చె మ్మదిమాత్రమ్మలక్షే, త్రమ్ముపయిన్ గొంత మచ్చరముతో నుండెన్. 140

క. శివవిద్వేషము మున్నే, తవిలెన్ క్షేత్రమున నిపు డొదవె ద్వేషం బీ
యవగుణము హేతువై రి, త్తవడి కృశింపంగ వలసెఁ దన్మునిమణికిన్. 141

క. దారిద్ర్య కారణమ్మల, నారయ శివవైర మాద్య మైశ్వర్యంపుం
గారణముల నల్లె శివు, నారాధన మాద్యమైన దని యెఱుఁగనగున్. 142

వ. వ్యాసుండు, తానును, శిష్యులును గంగాస్నానం బొనర్చి భిక్షకరుగుటయు. 143

—• అన్నపూర్ణ వ్యాసు నాదరించుట •—

ఉ. పిమ్మట నేడ కేగినను బిచ్చము వెట్టరు మౌని శిష్యవ
ర్గమ్మునకున్ మునీంద్రునకుఁ గాళ్ళరిగెన్ దగ నెక్కనట్టి గు
మ్మమ్ముమ్మను డిగ్గుగుమ్మ మయి మాధుకరమ్ము లభింప కంతరం
గమ్మునఁ గోప మెక్కుడయి కైఁగలపాత్రము వీధిలఁ గొట్టుచున్. 144

తే. ఎందు కీకాశికాపురి యిందు రిక్త, గణములకు నెల్ల మొనగాఁడు గరళకంఠుఁ
డుంట నిప్పచ్చరమునకు గెంటరాని, కారణ మ్మంచుఁ జెప్పుట నేర మగునె? 145

తే. ఇట్లాడలు మండి ముని శపియించుచుండు, ధోరణిని నన్నపూర్ణ యిందుధరురాణి
యాలకించి ముత్తైదువలీలఁ దోఁచి, పిలిచె రమ్మని వ్యాసునిం బ్రేమ మొలుక.

క. అన్నముఁ గూరలు భక్ష్యము, లెన్నియొ పచ్చడులు సర్వ మిట సిద్ధముగా
నున్నయవి స్నానమయి కూ, ర్చున్నన్ వడ్డింతు నేటికో? యిఁకఁ దడయన్. 147

తే. రండు శిష్యులు నీవు కరమ్ము నాఁకటను గృశించెడి చందమ్ము గనఁగనయ్యె
వైశ్వదేవమ్ము చేసి మావారు నతిథు, లెవరు లేరని చూచెద రింట నరుగో! 148

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. వ్యాసుం డావిశాలాక్షిని సామాన్యవిప్రపురంధ్రియకాఁ దలంచి, 149

ఉ. నీవని యుండఁ బట్టితుమి నేఁ డశనంబు లభించె మా కహో
దేవరరాణిరూపు భవదీయసుఖమ్మునఁ దాండవించుఁ గా
శీవిషయమ్మునందు నొకచేడియ నిర్ణి బురణింప లేదు నీ
చే విలసిల్లు నీపురము చెట్టలు పల్వురతోడ నేమగుర్. 150

వ. అని సన్నుతింపుచు సచ్ఛాత్రమ్ముగాఁ బాదప్రక్షాళనం బొనర్చికొని లోనికిం జనుటయు నయ్యెడ వృద్ధబ్రాహ్మణరూపమ్మున నున్న విశ్వేశ్వరుండును నాతిథే యుండై గౌరవంబు నెఱపె ననంతరంబున. 151

సీ. పర్ణపాత్రమ్ములు పఱచి నీళులు చల్లి, యభిఘార మొనరించి యన్న మాది
తత్తత్పదార్థముల్ దగ వడ్డన యొనర్చి, పునరభిఘార మొప్పుగ నొనర్చి
హస్తోదక మొసంగి "అమృతమ" స్తనిపించి, మరల హస్తోదకాచరణ నెఱపి
పంక్తిపంక్తికిఁ దాను బరమాదరమ్మునఁ, బలుమాఱు చని యేమి వలయు నంచు

తే. నడిగి యయ్యయి భక్ష్యభోజ్యాదికముల, నెన్ని యోసార్లు వడ్డించి యెలమిని ఘృత
కుల్య మధుకుల్య యనునట్లు కొసరికొసరి, దేవదేవి వ్యాసునకు నాతిథ్య మిచ్చె.

తే. ఏమహాదేవినామమ్ము నెవఁడు జన్మ, మధ్యమున నొక్కమాఱేని మహితభక్తిఁ
దలఁచి పూజింప దారిద్ర్యములు తొలంగు, నట్టిదేవియె వ్యాసున కన్న మిడెను.

క. పరితృప్తిగ నిటు భిక్షా, చరణము నెఱవేఱు పిదప ఛాత్రులు దారల్
హరిఁగూరిచి హరుఁగూరిచి, పురాణగాథలను బ్రొద్దు పుచ్చిరి వేడ్కన్. 154

వ. జైగవేయుండు గూడ నయ్యెడ కరుదెంచి తన రచించిన గాథలు తానును వినుచు చుండ వృద్ధబ్రాహ్మణరూపమ్మున నున్న శంకరుండవియు నివియుఁగూడ నాలించు చుండె నంత వ్యాసునకును జైగవేయునకును వివాదంబు పొసఁగి. 155

క. ఈవే చకారకుక్షివి, నీవే నేఁ గాను గాదు నీవే నీవే
యీవిధమున నిర్వురు రోషావేశమ్మునఁ బెనంగం నంబయు శివుఁడున్. 156

వ. స్వస్వరూపముల నవ్వారికిఁ బ్రత్యక్షమ్మయి వారల వివాదమ్ము లుడిపి సమాధానపఱిచిరి. జైగవేయుఁడు శ్రీకంఠుని దనకపితాతత్త్వంబు వెల్లిఁ బరియ నుతింప నది విని సభ్యులైన ఋషు లానందపరవశులై యతనికిఁ బుష్పదంతుఁడను బిరుదంబు నొసంగి గౌరవించిరి. ఆ స్తవంబ* మహిమంబు, మఱియును జైగవేయుం డొనర్చిన యితరగ్రంథములు సత్యమ్ములయ్యు నయ్యవి కలికాలమ్మునఁ బ్రచారమ్మునందున్న చో ధర్మము నాలుగు పాదముల నడువవలసి వచ్చుననియు నట్లు

* టిప్పణి॥ లోకమున మహిమ్నంబని దీనిని వాడుదురు.

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

నడచుట కాలప్రవృత్తికి విరుద్ధంబనియు నెంచి పరమేశ్వరుండు వాని నెల్ల గంగ
గలిపింపుమని శాసించి యతనికి శాపముక్తి ననుగ్రహించిన నతండు యథాపూర్వ
మ్ముగఁ గైలాసమ్మున కరిగి యందు సుఖమ్ముండె ననంతరమ్మున. 157

తే. అన్నపూర్ణామహాదేవి యున్నమిట్లు, స్వయముగా నిడి తన్ను సచ్ఛాత్రకముగ
గారవించినదౌ నీ యక్కాశియందు, వ్యాసున కదేమొ! ద్వేషంబు వదలదయ్యె.

క. తీరక వ్యాసుఁడు వేఱొక, వారాణసి నవలిదరిని బ్రతిబింబముగా
నారంభించి రచించెడి, దారుణకృత్యమ్ము రోసి తా గణపతియున్. 159

తే. శిష్యరూపమ్మునం జేరి చికిబికిగను, బ్రశ్నములు వేయుచును నుత్తరములు వినుచు
నడిగినట్టిదె యడుగుచు వ్యాసుమదికిఁ, జాలవిసుగుదోఁపించితత్సమయమెఱిఁగి. 160

క. గురువర! నూతన కాశీ, పురమున మరణించువారు పొందెడి జన్మాం
తరము వినవలతు ననవుడుఁ, జరచర గణపతిని జూచుచున్ బలికె నిటుల్. 161

క. పొరిఁబొరి నడిగెద వెదియో, దరియంచును లేని ప్రశ్నతతి, నిచ్చోటన్
మరణించి గాడ్దలగుదురు, సరియేనా? పొమ్మటని కసరె వినువు మెయిన్. 162

తే. గణపతి "తథా" స్తటంచుఁ బకపకనగుచు, స్వస్వరూపంబు ప్రకటించి చనియె వ్యాసుఁ
డక్కటా! మోనమయ్యె నటంచు నుద్యమమ్మునుండి మరల్చె మనమ్ము పెలుచ.

తే. క్షేత్రవైరమ్ముఁ దద్గతశివవిరోధ, మేరికిని గూడదని మది నెఱిఁగి పిదపఁ
గాశిఁ గాశీశ్వరునియెడఁ గడుఁ బ్రపత్తి, గలిగి యయ్యెడ వసియించి గణన కెక్కె. 165

వ. అని సూతుండు వ్యాసావతారకథన మెఱింగించె నంత.

శ్రీ

సీతాకళ్యాణము

ఆ. శౌనకాది మునులు సభచేసి కూర్చుండి, సూతుఁ జూచి యనఘ! సూత! మాకు
సీత పెండ్లికతను జేతమ్ము లలరంగఁ, జెప్పవలయు శంక చొప్పడెడిని. 166

వ. అశంకాస్వరూపం బెట్టిదనిన? విశ్వామిత్రుండు బాల్యవయస్సు గొండొక యతి
క్రమించు తరుణమున శ్రీరామలక్ష్మణులను దన యాగసంరక్షణ వ్యాజమున
దశరథుని గోరి వెంటఁదీసికొని చని వారికి బలాతిబలాహ్వయంబులగు విద్యలనే
కాక జృంభకంబు లనియెడి యనన్యదుర్లభంబులగు నస్త్రంబులను గూడ
నొసంగి దేవదానవుల కసాధ్యులనుగా దిద్ది వారి సాయంబున దన యాగంబు
నెఱవేర్చికొని యనంతరంబు గౌతమాశ్రమంపు మార్గమ్మున మిథిలానగరంబున
కేగి యయ్యెడ శివధనుర్ధారణము పణంబుగా నున్న సీతావివాహమ్మునుగూడ

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

నెఱవేర్చుట యసకృదావృత్తిగా విన్నదియే. ఇఁకఁ బ్రహ్మవ్యాంశ మేమనఁగా? విశ్వామిత్రుఁడు శ్రీరామలక్ష్మణుల కుపదేశించిన యస్త్రవిద్య లాతని కిచ్చిన వారెవరో? యని యడుగు చుంటిమి, నావుడు సూతుండు. 167

చ. నగి యిటు పల్కు విద్దియల నామము పల్కినతోడనే శివుం
డగుపడుఁగాక బ్రహ్మ హరి యన్యులు వేల్పులు గోచరింప రే
రు గురువులైన వారల గురుండు పురారియె బ్రహ్మదేవుఁ బు
ట్టఁగ నొనరించి వానికిఁ గడంగి యొసంగఁడె వేదజాలముల్. 168

ఆ. విష్ణునంశమైన వీరాధివీరుండు, పరశురాముఁ డల్లహరుని శిష్యుఁ
డతని శిష్యుఁ డెఱుఁగుఁ డల్లగాంగేయుండుఁ, గర్ణుఁడితరులైన ఘననృపతులు. 169

ఆ. అగ్నివేశ్యునొద్ద నభ్యసించెను ద్రోణుఁ, డగ్నివేశ్యుఁ డెవనియంతికమున
నభ్యసించె ననిన నభవుఁడే గురుపరంపర గణింప నాదిగురుతఁ గాంచు. 170

చ. ఎవఁడు తపం బొనర్చినను నీశ్వరుఁ గూర్చియె, సైంధవుండు పాం
డవుల నర్కి జయించుటకు నాఁ డలద్రౌపది కారణంబుగా
నవమతిఁ గాంచి యీశ్వరుఁ బురారిగుఱించి తపంబొనర్చి యొ
క్కవిజయుఁదక్క నల్వురను గాసిలఁజేసె రణాంగణమ్మునన్. 171

వ. పరమేశ్వరుండు * తనయాంతరంగిక భక్తుఁడగు శ్రీకృష్ణునందును నర్జునునందును బక్షంబు గలవాఁడగుటంజేసి సైంధవునకు వరంబిచ్చుచో వారలను వినాకరించెం గాని యట్లే కానిచో భారతయుద్ధంబు తలక్రిందులై యెట్లో పరిణమించెడిది, యని వెండియు. 172

చ. నరుఁ డొనరించినాఁడు గద! నాఁడు తపం; బది హేతువై యుమా
వరుఁ డిడె నస్త్రరాజమగు పాశుపతం, బదిగాక తాను సం
గరమున శూలముం గరముఖంబునఁ గ్రాలఁగఁ గౌరవేంద్రుఁ డు
క్కఱఁగఁ దదీయులం గెడపు టందఱు విజ్ఞు లెఱింగినట్టిదే. 173

క. తామసిఁ జీఁకటి నశ్వత్థామ శిబిరములను జొచ్చి తల లందఱ వే
ధామమున నఱకె నది శివు,ధామము, మఱియొండు గామి తథ్యంబకదా. 174

వ. వేయి వచింపనేల? యియ్యది వినుండు. 175

ఉ. రామునిశక్తి యప్పరశురామునిశక్తియు నాంజనేయు బా
హామహిమంబు రావణునహంకృతి వాలిబలంబు బాణుబా
హామద మింకనుం గల బలాఢ్యుల శౌర్యము సర్వమున్ ద్విప
ద్భీముఁడు భీము తేజమును జేర్చి యెలర్చెడివే యెఱుంగుఁడీ. 176

---

*172 టిప్పణి : *ఇందులకు ద్రోణపర్వము చూడుఁడు.

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. నావుడు విశ్వామిత్రునకు నీశ్వరుం డెక్కటితంబున సత్త్రంబు లొసంగె; నక్కతము విస్తరించి వచింపు మనవుడు సూతుండు పురాయుగంబున గాధిజుండు రాజై పృథ్విజలనేలుచు నొక్కనాడు వేట కరిగి శ్రమంపడి సేనాసమేతుండై యరుగుచు మార్గమధ్యంబున వశిష్ఠునాశ్రమంబు పొడకట్టుటయుం బూజ్యపూజాతిక్రమణం బది దొసంగని యాగి యమ్మునికులతిలకునకుం బ్రదక్షిణనమస్కారంబు లొనర్ప నేగుటయు నాయసుంధతీదయితుండు గారవించి. 177

—• వశిష్ఠుడు విశ్వామిత్రున కాతిథ్య మిచ్చుట •—

చ. అతిథివి నీవు మాకు నృప! యట్లగుటం బరివార మీావు మ
త్కృతమగు సత్కృతిం గని యొకింత పరిశ్రమ మేది మీాద నీ
ప్సితముకొలంది నేగుట యభీష్టము నావుడు గాధిజుండు నే
నతిథిగ నుండు సేన చను నాజ్ఞ యొసంగుడనా వశిష్ఠుడున్. 178

ఆ. పేదతాపసుండు వేలకొలంది రా, జ్భటుల కెట్లులిడెడి భక్త మనుచు
సంశయింప వలదు జననాథ! మాహోమ, ధేను వందఱికిని దెచ్చు భుక్తి. 179

క. వినుము "తదన్నం తద్రస" మను తెఱంగునం గాదు మీామహాశనములకున్
వెనుకం బడనిరీతిని భోజనమును సమకూర్చు మదద్రిసన్నుతి గాంగన్. 180

వ. సందేహపడనలవదు, నిలువుండని వెండియు. 181

ఉ. "కేసరిభాతు" లోనగు నకించనదుర్లభముల్ గనుంగడున్
భాసురమైనరీతి తెపపాటునం బక్వపుటన్నముల్ నిరా
యాసముగన్ సృజింపం గల దావు మదీయ, మటంచుం జెప్ప నే
నాసము పేతుం డాగె నరనాథుం డిదెట్టిదొ! చూత మంచనన్. 182

వ. పదంపడి ఘృతకుల్యయుం దధికుల్యయుంగా ననేకంబులగు పిండివంటలతో నొసం గిన యాతిథ్యంబు గైకొని యత్యాశ్చర్యపరీతుండై గాధేయుండు. 183

తే. ఒకరుగా దిర్వురును గాద యొక్కపదుగు, రైదుగురుగాదు శతము గా దద్భుతంబు
వేలకొలందిసేనకు నెట్లు విందొనర్చె, బహుగుం దాపసి యితనిమైశ్వర్య మరరె.

వ. ఈ మహిమంబు సర్వంబును హోమపుటావుదని యాతండ వచియించె నిట్టి యావు. 185

క. బహుజన పోషకులగు ధూ,ర్వహులకు, రాజులకు నుండవలసినయది ని
స్పృహులకుం దాపసులకు ని,ర్వహించు పనిలేదు దీనివలనం దలంపన్. 186

తే. యుద్ధముల తఱియందు నీ యుత్తమంపు, గోవు సాయంబు గల్గినం గోట్లకొలంది
సేనలకు భుక్తి తుటిలోన సిద్ధపఱచు, నక్కతమ్మున ముని దీని నడుగువాడ.

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

వ. అని కొంకుచుఁ గొంకుచు యాచన క్షత్రియధర్మంబుగాదని యెఱింగియు లోభంబు ప్రేరేచుకతన నాగాధేయుం డాతిథేయుండగు వశిష్ఠునితో. 188

మ. అనఘా! మీ కెదియేని యిచ్చి చని ధన్యత్వంబు నార్జించు చొ
ప్పునకుం బుట్టిన క్షత్రియుండ మిము గోవుం గోరుచున్నాఁడఁ గా
దన కీనన్నుఁ గృతార్థుఁ జేయుఁ డయుతం బాలన్ సమర్పింతు మీ
దినకృత్యంబగు హోమకార్యమునకున్ దేదీప్యమానంబులన్. 189

వ. సతతోపవాసంబులతోఁ గాలమ్ము గడపఁ గల్గిన మీకు దీనితో నెప్పుడో గాని పని కలుగనే కలుగదు. మాకో నిత్యమును దీనితోఁ బని యుండెడి నని వచింపం బని లేదు. నావుడు వశిష్ఠుండు గాధేయులౌభ్యంబునకు నసూయ జనించియు నేమియు ననక యిందుఁ గొంత స్వయంకృతాపరాధంబు సైతము కలదని తన్నుఁ దానే లోలోన మందలించికొనుచు. 190

క. తిని "తిన్న యింటి వాసము, లను లెక్కింపఁగల" జను లిలం గలుగుట యీ
జనపతివలన నెఱిఁగెన్, మన మనఁగొని మిన్నకుండె, మహీపతి మరలన్. 191

వ. "అప్రతిషిద్ధన్యాయంబునఁ" దమయంగీకృతి వడసినట్లయినది యని సంతసంబు వెలిఁబుచ్చుచు భటులం బిలిచి హోమధేనువుం దోలికొనిపొం డనుసంతట వాండ్రు రాజాజ్ఞ నట్లొనరింపఁ గడంగుటయు నాదివ్యధేనువు మనుష్యభాషణంబులతోఁ దనస్వామియగు వశిష్ఠుతో. 192

ఉ. ఏమి మహాత్మ! యీనృపతి కిచ్చితివే? నను, గన్నబిడ్డగా
నోమెడి నీదు ప్రేమ మది యూరక యింతట నేడ కేగె? నో
స్వామి! నినున్ ద్యజించి నిముసంబును నే మనఁజాల స్వర్గమం
దో! మహి నీదుసన్నిధినొ? యుందు మఱొక్కెడ నుండ నేర్తునే? 193

వ. ఇట్లు వగలం బొగులు నందినికి నందినీనిర్విశేషకు నరుంధతీదయితుం డిట్లను.

— విశ్వామిత్రుఁడు హోమధేనువు నపహరింప యత్నించుట —

మ. బలవంతుండగు ఱేఁడు దుర్నయముమైఁ బట్టించి తోలించు నేఁ
గల కార్యం బెది నీకుఁ? దాపసుఁడ, శక్యంబైనచో నీతనూ
బలమున్ జూపి నృపాలుసేనలఁ బరీభావించి యిందుండు మీ
ఖలు నిర్జించు నుపాయ మీవెఱుఁగవే? కంపింపఁగా నేటికిన్. 195

ఉ. నావుడు నందినీతనువునన్ జనియించెఁ దురుష్కజాతి స
ద్భావవిదూర మామపలభక్షణశీలము గోద్విజాతినిం
దావహవర్తనం, బది క్షణార్థములో నలగాధిజన్ముసై
న్యావళినెల్ల మాపె, నృపుఁ డాజికి దూఁకి గడించె న్యక్కృతిన్. 196

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. స్వయంకృతాపరాధంబుకతన గడించికొన్న యప్పరాభవంబువలన "క్షత్రియ తేజంబు బ్రహ్మతేజంబుముందు పరాకంబుపాటియైనను గా" దని తెలిసికొని వశిష్ఠుని జయించు తలంపుతో నస్త్రసంపాదనంబునకై మహేశ్వరుఁ గుఱిచి పెద్దకాలంబు తపించుటయు నమ్మహాదేవుండు సుప్రసన్నుండై* పాశుపతంబు లోనగు నస్త్రంబులెల్ల ననుగ్రహించె, నీశ్వరదత్తంబులైన యమ్మహాస్త్రంబులును దమయన్వయంబునఁ గొన్నితరంబులనుండి యవిచ్ఛిన్నసంప్రదాయంబుగా వచ్చుచున్న జృంభకంబులనియెడి మహాస్త్రంబులును గాధేయుండు రాక్షససంహారంబునకునై శ్రీరామలక్ష్మణుల కుపదేశించుటంజేసి. 197

క. ధాత్రీడు హరునకు విశ్వామిత్రుఁడు సాక్షాత్తుగా, నమేయుఁడు రాముం డాత్రీక్షణుని ప్రశిష్యుఁడు, గోత్రామరులార! తెలిసికొం డిదియెల్లన్. 198

తే. ఈశ్వరుని తేజ మట్లు రమేశుసత్త్వత, రంబు రాఘునియందు నస్త్రములనెపము నం బరిఢవిల్లె శివునిచాపంబు నెత్తఁ, గలఁడె? యటుగానిచోఁ జులుకనఁగ నతఁడు.

వ. నావుడు శౌనకాదులు జనకునకు నాపురహరుచాపం బెట్లు లభించె నని యడు గుటయు సూతుం డిట్లు వక్కాణించె, దక్షాధ్వరంబునాఁడు శివపూజావిరహితం బగు యజ్ఞంబునకు హవిర్భాగంబులు గొన నేతెంచిన యమరుల శిక్షించుతఱిని దేవతలు భయభ్రాంతులై శరణంబుచొచ్చి సుప్రసన్నుం జేసికొని యాచాపంబు తమ కీఁదలసిన దని ప్రార్థించుటంజేసి భక్తపరతంత్రుండు పరమేశ్వరుండు వారల కది యొసంగెననియు నాయాగంబు చూడ నేగిన జనకవంశ్యుండు దేవరాతి యను భూపతి యాచాపమ్మును నిత్యంబు నర్చించు తలఁపుతో వారల నది తన కిమ్మని యడుగ వారలొసంగిరనియు నెఱుఁగుఁ డని వెండియు. 200

ఉ. అప్పటినుండి చాపమది యాజి యెఱుంగదు బూజు వట్టి బల్
తుప్పున కాలయంబగుచు ధూపము దీపము నాహరించు నా
చొప్పున కగ్గమై నృపతిసూనుల కెల్ల భయంకరంబుగా
నప్పృథివీశుగేహమునయందు నివాసముగాఁగ నుండుడున్. 201

వ. జనకుండు మహేశ్వరారాధనతత్పరుండగుటంజేసి మాఱట మహేశ్వరునిగాఁ దన పూర్వులంబలెఁ దానును బూజించుచుండె నంతఁ గొంతకాలమ్మునకు మహేశ్వర ప్రీతికై యొండొక యాగంబు సేయం దలంచి యాగశాలానిర్మితికై యాభూమి చక్కఁబఱచునెడ నానాగటిచాలులో నొక్క కన్నియ పొడగట్టుటయుఁ దదను గుణంబగు నామంబు సీతయనునది యాపెకుఁ బెట్టి జనకుండు జనకుడుంబోలె

197 టిప్పణి : *వాల్మీకి రామాయణము చూ.

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

మిక్కిలి గారాబమ్మునఁ బెంచికొనుచుండఁ బలువురు రాజన్యులును దేవరక్షో యక్ష గంధర్వాదులును నక్కనకాంగిని దమ కిమ్మని కోరుటయు జనకుండు. 202

ఆ. ఈ యయోనిజాత నీయఁగాఁ దగినవాఁ, డా యుమామహేశు నంతవాఁడు
గాక యితరుఁ డెంత లోకోత్తరుండేని, తగఁడు తగఁడటంచు దలఁచుచుండె. 203

చ. అడిగిన వారికెల్లరకు నాతఁడు త్ర్యంబకు చాపరాజ మె
వ్వఁడు గుణయుక్తముగా నలుపఁ బొల్పకు నట్టి ప్రసిద్ధ రాజనూ
నుఁడు గ్రహియించు మామకతనూజ కరాంబురుహం బటంచుఁ బ
లుకఁడు నృపులెల్ల నప్పనికిఁ గొంకి నిరుత్తరులైరి పిమ్మటన్. 204

సీ. గాధిజుయాగంబు కడమ లేకుండఁ దాటకను దత్తనయులఁ బ్రకటబలుల
నలవోకగ జయించినట్టి పిమ్మటఁ ద్రికాలజ్ఞుండు మౌని కళ్యాణకాల
మెఱిఁగి విదేహాధ్వరముచూడఁగ, రాము, ననుజులక్ష్మణుఁ వెంటఁగొనుచుఁ జనుచుఁ
ద్రోవలో గౌతము తోయజాక్షికి శాప, మోక్షంబు గలిగించి మునికళత్రి

తే. మిడిన దీవన భావికి నెసఁక మొసఁగ, శివుని చాపంబుగల నృపసింహుపురము
మిథిల కరుగుటయును బేర్మిఁ బృథివిధవుఁడు, జనకు డర్ఘ్యపాద్యాదుల సత్కరించి.

మ. అపురూపంబగు తేజుతోఁ గనుల కాహ్లాదంబు గల్పించు రూ
పపు సౌభాగ్యము వొల్చు రాట్సుతుల నేవంభూత తేజస్కు లే
నృపువంశంబునఁ బుట్టిరో? యెపుడు నే నీక్షింప, వేదాంత సా
రపు ముద్దల్ మహనీయులంచు గనులారన్ జూచి లో మెచ్చుచున్. 206

తే. ఉపనిషత్తులకే తప్పఁ దపస్సులైన, వారి యితర వాక్యములకుఁ జేరరాని
తేజమునఁ బొల్చు వీర లేరాజుకొమరు?, లేల నీకడనుండిరో? యెఱుఁగఁ జెపుమ.

క. ఇట్టి మహాతేజమ్ము వి, రాట్టునకే తక్క భూమిరాట్టుసుతుల కె
వ్వట్టునఁ జొప్పడు నెవ్వరి, పట్టులో? యివ్వారు వారి భాగ్యంబనదే. 208

క. జ్యోతిర్లింగము ప్రాదు, ర్భూతం బగుటను గుఱించి పూర్వపుగాథల్
గీతంబులయ్యె వీరా, జ్యోతిర్లింగంబు లగుదురో మునినాథా! 209

వ. అని రాము నుద్దేశించి. 210

తే. గళముమాత్రము నలుపగు కాలగళుఁడు, గాఁడు, సమనేత్రుఁ డీతఁడుగాఁడు త్ర్యంబ
కుండు విషమాంబకుండగుఁ గొమరువట్ల, యాతనికి లేదు దేహమిం కేతఁ డీతఁడు.

క. శివమగు తేజమ్ముండియు, శివుఁ డీతఁడుగాఁడు గొన్నిచిహ్నమ్ములు గే
శవుఁడని బోధించెడిఁ బ, ద్మవిలాసము లక్షు లెట్లు దాఁప వశంబా. 212

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

మ. కడు ధన్యుండవు, నీకు శిష్యులబలెం గన్పట్టుచున్నారు వీ
"రడియర్ " దాసులవేసమూని, జని ధన్యంబయ్యె వేదాంత మె
క్కుడు నాస్థం బఱియించియుం దుదకుఁ గన్గోలేక చింతించు నా
కడకుం దెచ్చితి వట్టి తేజము, నమస్కారంబు లర్పించెదన్. 213

వ. నావుడు గాధేయుండు రాజా! వీరెవ్వరోగారు. సంతానంబు లేకలేక చిరకాలంబు నకు ఋష్యశృంగుం డొనర్పించిన పుత్రికామేష్టికి ఫలంబుగా దశరథునకు జన్మించిన నలువురలో జ్యేష్ఠుం డీతండు రాముండు, అతఁడు లక్ష్మణుండు. నీనమస్కారంబు నాకగుచో శంకింపం బనిలేదు. అనిర్దిష్టంబుగా నుండు కతన నీ కాశాస్యుండని వక్కాణింపవలసివచ్చినది యని వెండియును. 214

ఉ. అల్లుని కోసమై మది నహర్దివమున్ దపియించుచున్న నీ
యుల్లము పల్లవించుటకు నోనృప! యాపరమేశ్వరుండు సం
ఫుల్లనలాక్షు నాత్మసఖుఁ బుత్రికి భర్తగఁ బంపియుండె నా
విల్లు మఱొక్కఁడెట్టెఁడను విష్ణువుదక్కఁగ నెత్తనేర్చునే. 215

వ. నీవు పెట్టిన పణంబు చాలదుర్ఘటమైనది; ఆపణంబు ధూర్జటికి దక్క మఱొక్కనికి వశంబుగాని దే యైనను. 216

మ. చిచికెం గాలము చాలఁ బోవుకతనన్, శ్రీవిష్ణునంశంబు భూ
ధవమూర్ధన్యుఁడు రాముఁ డెత్తఁగల దోర్దర్పంబు దై వాఱునాఁ
డవనీశుల్ పెఱవారియట్టిఁడె? యిటండంచున్ విచారించి నీ
సవిధమ్మందునఁ బెట్టితిన్ ధను విటన్ సాక్షాత్కృతిం గాంచుతన్. 217

తే. నీవు పరమశైవుఁడవు నేను సరియె, నీకొమార్త సీతయు భవానీపదాంబు
జాతసంసక్త సాత్త్వికశక్తి రాముఁ, డితఁడు శివభక్తుఁడు కొఱంత యిందులేదు.

—॰ శ్రీరామచంద్రుఁడు శివధనుస్సంధాన మొనర్చుట ॰—

తే. చిపుక నక్కఱయే లేదు చేవతోడ, నున్న శివుని చాపంబేనియును నితండు
గుణముదగిలించిమ్రోఁగించికోలఁదొడిగి,జయముగాంచఁగలాఁడు నిశ్చయము భూప.

క. పని లేక మూలఁబడి, యుం,డినకారణమున నితఁడు గడింది బలముమై
గొనము దగిలించి కర్ణాం, తనిరూఢిలాగ నాఁగునా? యని మొతున్. 220

క. "తినఁబోవుచు రుచు లడుగఁ, బని తే" దాచాప మిటకుఁ బట్టించుక రాఁ
జను నన జనకుఁడు భటులం, గొని తెమ్మనఁ బలువురేగి కొని తెచ్చిరొగిన్. 221

చ. ఇది సకలంబు నెచ్చెలులు పృథ్వితనూభవకున్ వచించి ర
మ్మ్మదితయు నంతకు న్మనుపె మోదముమై మునిచెంత నున్నయ

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

మ్మదనునిఁ గన్న మాధవుని మాటట రూపగు రాముఁ జూచె, న
మ్మదవతి వింక దక్క జనమాన్యుఁడు రాముఁడు చూడఁ డెమ్మెయిన్. 222

ఉ. సౌరణగండ్లనుండి స్మరసుందరు రామునిఁ జూచి సోకు నా
శ్రీరమణీస్వరూప మలసీతను నెచ్చెలులెల్ల మూఁగి ని
న్నారయఁ జేయు మాయసకు నాయన నిన్ గనకుంట మేలె? యం
చూరక గేలిసేయ శిర మొయ్యన వంచె లతాంగి సిగ్గునన్ 223

క. తల వంచి ధరాత్మజ లో, పలను ధరాత్మజఁ దలంచి పార్వతి! మనకున్
గలచుట్టరికం బెఱుఁగుము, తలఁతు న్ని న్నెపుడు ధన్యతన్ గలిగింపన్. 224

ఆ. నీ వొనర్చు తపము నేనెకా దేలతాం, గియును సలుపఁ జాల దయమునూర్చి
అగుము వరద విపుడు నగజాంబరో! రాము, నాకుఁ బెండ్లిసేయు మేకవీరు. 225

క. నీపతి కేలం దాల్చెడి, చాపంబది యెత్త నేరు శక్తి గలరు! త
ల్లీ! పరమేశ్వరి! యీశ్వరు, నాపైఁ గృప చూపున ట్లొనర్పుము తటితో. 226

క. పరశక్తి వీవు నీదగు, కరుణ గలిగెనేని తృణము కనకనగంబౌఁ
దటి యిది నాపై నీదగు, పెరిమం జూపుము మహేశి ! వేవేలనతుల్. 227

— । సీతాదేవి మహాదేవిని బ్రార్థించుట ।—

ఉ. రాతికిఁ గూఁతు రీవని పురాణము లాడిన నాడుఁగాక, నీ
చేతముఁబట్టి చూడఁ గడు శీతల, మాతఁడు రాయి యయ్యెఁ బ్ర
ఖ్యాతుఁడు శీతలత్వమున కాస్పద మంచును, నీకు నాగొనం
బే తగిలెన్ జగజ్జనని! యెట్లొ ననుం గృపఁ జూడు మిత్తఱిన్. 228

చ. వలచితి విశ్వ రేశ్వరుని వాసవిలోచన! నీవు, హవ్యభు
క్తిలకుఁ డతండు, ప్రాకృతులదృష్టి గ్రహించు వికారిగాఁగ, నే
తలునికి నచ్చు నాశశివతంసుఁడు దిగ్వసనుండు, సర్పముల్
మెలఁగెడి పుట్ట నీ వతని మెచ్చి వరించితి తత్త్వవిత్తచే. 229

ఉ. ఈనవు డాచరించు తప మింతులకెల్లను నోజ్జబంతియై
భూవలయమ్ము నెల్లెడలఁ బొల్చుచునున్నది దేవదేవి! గా
రీవరుచాప మెత్తెడి పరీక్షకుఁ దాళునటుల్ పొనర్పు మీ
పావను రాఘవాన్వయజు భద్రగుణాలయు రామభద్రునిన్. 230

ఆ. నాకు నితనియందు నాటుకొన్నది మది, పణ మసాధ్య మేరుపఱచెఁ దండ్రి
నీదు సాయమున్న నెగ్గెడి పణమిద్ది, గాన నీబలంబు కాంక్షసేతు. 231

క. సీత యిటు మాటిమాటికిఁ, జేతము గారీతపంబుఁ జేయఁగ నంభో
జాతాక్షు రాముఁ జూచుచు, నాతఱిఁ దన్మయతనుండె నారాముఁ డొగిన్. 232

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

— సీతాకల్యాణము —

మ. హరు విల్లెక్కిడనెంచి శ్రీగళుని జత్త్రాంభోజ మందుంచి త
త్వరుఁడై భక్తి నమస్కరించి గొనముల్ బంధించు నల్లంత దు
ర్భరమౌ రావ మెలర్ప విల్లు విఱిగెన్ భద్రంబు సూచించుచుం
బోరి వర్షించిరి పుష్పముల్ సురలు విస్ఫూర్జద్ధ్వనుల్ తోడుగన్. 233

ఉ. అంతటఁ బూలమాలిక ధరాత్మజ మైథిలి తండ్రియాజ్ఞ ది
గ్దంతులు పండితుల్ గల సదస్సునకున్ దలవంచి వచ్చి శ్రీ
కాంతుని తేజు రామునకుఁ గంఠమునన్ వయివంగ నెల్ల భూ
కాంతులు మానివర్యులును గాంచి నుతించిరి భాగధేయమున్. 234

వ. అనంతరము విశ్వామిత్రానుమతంబున దశరథున కాహ్వానమంపి సపుత్రమిత్ర
కళత్రపరివారంబుగా వచ్చిన రాజర్షిని రవికులతిలకుని మిక్కిలిగా గారవించి
జనకుండు సీతను రామునకును నూర్మిళను లక్ష్మణునకును మాళవీశ్రుతకీర్తులను
భరతశత్రుఘ్నులకును నొసంగి విధివిహితంబుగా వివాహమహం బొనర్చి వెండియు,

ఉ. ఏనుఁగులన్ గుఱాల్ ధనము లెచ్చువెలల్ గల రత్నహారముల్
మానినులన్ గొమార్తలకు మక్కువమై నరణం బొసంగి భూ
జానులు మెచ్చ సంపుటయు సంతసమొప్ప నయోధ్య కేగి ర
మ్మానవనాథనందనులు మానినులన్, గురు లుత్సహింపఁగన్. 236

వ. ఇయ్యది సీతాకళ్యాణోదంతంబు, దీని వినువారికిఁ బఠించువారికి సర్వశుభంబులును
గలుగునని సూతుండు శౌనకాదులకు వచించుటయు నమ్మునులు, 237

తే. రాత్రిలందున నలశివరాత్రివోలె, వారములయందుఁగూడఁ బురారి కెందుఁ
బ్రీతియో వినఁగోరెద మోతపస్వి! నిన్నుఁబోలెడి విజ్ఞాననిధులు గలరె? 238

శా. వ్యాపారమ్ములు లేవు మాకు, వినఁగా నాసక్తియున్ మెండు, నీ
వా! పాండిత్యము గల్గుపుణ్యుఁడ వగణ్యంబైన మాపుణ్యరే
ఖాపారీణత లభ్యమైతి, శివవిజ్ఞానప్రదంబుల్ శుభా
లాపంబుల్ వినఁగాఁ దలంచెదము వాలాయంబు నీపేరిమిన్. 239

క. శివునికథ లాలకించుచు, శివునిన్ బూజించి శివు భజించి శివునిపై
భవము గణించెడివారికి, నవినాభావముగ ముక్తి ప్రాపించుఁగదా! 240

క. కావున నీవిప్డు మహా, భావుఁడు శివుఁగూర్చి సోమవారవ్రతపు
ణ్యావిర్భూతిని దెల్పుము, పావనమౌ మాభవంబు పరమమునీంద్రా! 241

వ. అని ప్రీతిపూర్వకంబుగా నడుగుటయు సూతుం డిట్లు వక్కాణించె. 242

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఆ. చిత్రవర్మ యనెడి క్షితినాథుఁ డొక్కండు, వఱలు నలనృపాలువంగడమున
కెల్ల భూషణం బహీనగుణాకర, పొలఁతి యొకతె పుట్టె భూమిపతికి. 243

ఆ. ఈపెతల్లి చేసె నెన్ని నోవ్రతములు, గౌరిఁగూర్చి యాపెకాంతుగుఱిచి
అష్టపుత్రిజనికి నావల నీకన్నె, పుట్టువాఁదవెఁ బుణ్యపుంజమగుచు. 244

ఆ. ఆపెయందమేమి? ఆచందమేమి? బల్, తళుకుబెళుకులేమి? కులుకులేమి?
చెలువులేమి? నాకుఁ జెప్ప శక్యమ్ముగా, దాపె కాపె సాటి యావధూటి. 245

క. సీమంతిని యనుపేరున, నా మెలఁతం బిలుతు రాపెయానిర్భవ మా
భూమిశున కెంతేనియు, నామోదముఁ గలుగఁజేసె నది యట్లుండెన్. 246

వ. ఆపె జనియించిన కొలఁదినాళ్ళలోనన జాతకశాస్త్రజ్ఞులం బిలిచి జననసమయ
మ్మెఱింగించిన నాద్దైవజ్ఞులు రాశిచక్రాంశచక్రారూఢచక్రాదులు లిఖించి యేయే
గ్రహం బేయేరాశిలో నేయేభాగమం దున్నదియుఁ జక్కఁగా నిరూపించికొని
ఆయుర్భావాదులు బాగుగఁ బరిశీలించి దీర్ఘాయుర్దాయమే కాక రాజయోగ
సంతానసౌభాగ్యాదులు గల జాతకమని చెప్పి నృపాలు నలరించిరి. అందొక్కండు.

—। సో మ వా ర వ్ర త మ హి మ ।—

చ. వినుము నృపాల! లోకమున విద్య లనేకములుండుఁగాక యెం
దును ననృతంబు లాడెడి బుధుల్ గనుపట్టరు, జ్యోతిషంబునం
దున ననృతమ్ములాడి తఱితో నృపుమన్ననలేమి? అన్యమ
న్నన లవి యేమి? గాంచుట గనంబడు నిక్కమ చెప్పితింజుమీ. 248

వ. ఇందుల కనేకకారణంబులు గలవు, కొన్ని వక్కాణింతు, గ్రహచారంబు పరిశీలించి
ఫలనిరూపణం బొనర్పవలయు, నెంతటి యుత్కృష్టజాతకంబునందును యావద్యో
గంబులును సుయోగంబులుగనే యుండవు, కొన్ని యవయోగంబులుగూడ మంచి
తోఁ జెడుగుగా దీపకాంతితో నీడయుంబోలె నుండితీరుననుట నిర్వివాదాంశము
గదా! యని వెండియు. 249

చ. "పలుపగు కోటివిద్యలును బొట్టకుఁ బట్టెఁడుకూటి" కన్న య
ప్పలుకునుబట్టి విద్దియలు బంగరు వార్జనసేయ నేర్చికొం
డ్రిలమి ఘటించు నీ కనిన నెవ్వఁడుగాని ధనంబునిచ్చు నీ
తల పగులు న్నృపాల! యన దమ్మిడి ముట్టదు నిక్కమేనియున్. 250

వ. కావున జాతకచక్రమ్మునఁ గనంబడు నవయోగమ్ములు గప్పిపుచ్చియో, లేక
యేకొలఁదిగనో తేలఁబల్కియో, సుయోగమ్ములను విపులీకరించి వ్యాఖ్యానించు
టయే తచ్ఛాస్త్రజ్ఞులధర్మంబు, అదియునుంగాక మంచినిజెప్పినంత చొరవగాఁ జెడ్డను
జెప్పుటకు నభియుక్తులయాజ్ఞయును గానరాదు, ఆ యీరహస్యంబులు తా
మెఱుంగనివి కావని మఱియును. 251

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. రయమున "నాశ్లీలంకీ, ర్తయే" త్తనెడి శ్రుతిని గలయథార్థ మెఱుఁగ కే
నియొ నుడులు జాతకజ్ఞులు, "వయం వయ"మటంచు నరక వానిడిచెదరే? 252

తే. జాతకమునందుఁ గల్గునిజమ్ము దెలిసి, కొనవలయు నన్నఁ దచ్ఛాస్త్రమున స్వయమ్ము
గాఁ గృషి యొనర్పవలయు నొకరు వచించు, చో శుభము తేలుఁ దేలదశోభనంబు.

తే. ఎంతసేపు వచించిన నెవరిజాత, కమ్ము చూచిన మంచినేగాని చెప్ప
రన్నియును మంచియోగము లందు నుండి, చెడ్డ లేదని యర్థమా? చెప్పఁగలరె.

క. భోగాయతనం బగును గ, దా! గణుతింపఁగ శరీర మన్నది సుఖ మొం
డే గాదు భోగయోగ్యం, బేగతులు వలు తెల్పువార లిడుమ లలమునిఁకన్. 255

తే. గణిక జీవితమును జాతకములు చెప్పు, విజ్ఞజీవితమును గండవిప్లవంబు
దినదినము గలవనె నొక్క ఘనుఁడు పరుల, మనము నలరించుటయె వృత్తిమాకునధిప.

క. అనృతం బాడక తీరద, టని యనృతం బాడఁ బిదప నది బాధకమా
జననాథ! నిజమునే చెప్పిన నది చెడు గేని ముప్పు వెంటనె తెచ్చున్. 257

తే. ఖతలమం దున్నగ్రహగతిఁ గాంచి మేము, చెప్పవలె నేది చెప్పినఁ; జెప్పినట్లు
లాగ్రహమ్ములు వినునె? మా; కవి యెటుండు, నట్టులే మేముగని చెప్పుటెట్లు తప్పు.

క. ఏది యెట్లులైన శుభసం, వాదిగ దైవజ్ఞుఁ డుండవలయు మహేశుం
డాదిమఋషిఁ దలఁచి ఫలం, బేదియు వచియింపవలయు నెవ్వరి కేనిన్. 259

ఆ. ఏయరిష్టమేని యేజాతకమునయం, దేని గానఁబడిన నీశు నాయ
రిష్ట ముడుగుపొంటె రేపునుమాపు య, జింపవలయుఁ బౌరి భజింపవలయు. 260

వ. ఇట్టు లంటీయంటనియట్టు లేదియో యక్కన్నియజాతకచక్రమ్ము చూచి యనుమానించు నా వృద్ధదైవజ్ఞునకు తేఁ డిట్టులనియె, నార్యా! మీ వాక్యమ్ములు గొండొక యాపత్సూచకమ్ములయ్యు మరల నాశాజనకమ్ములుగాఁగూడ నగుపట్టుచున్నయవి, కావున నీజాతకమ్మునందలి దోషమ్మును వివరించి తన్నివారణోపాయంబునుగూడ వ్యాకరింపవలయు నావుడు, నాదైవజ్ఞుండు. 261

క. కుజదోషం బున్నది యీ, పె జనించినచక్రమందుఁ బెనిమిటిదియు న
ట్టి జని యయిన నాదోషం, బు జనింపదు జంపతులకుఁ బొదలు శుభంబుల్. 262

ఉ. నావుడు తేఁడు చాల జతనంబొనరించిన నట్టివాఁడు స
ద్భావుఁడు రూపురేకలకుఁ దద్దయుఁ బేర్వడువాఁడు నెల్లభూ
మీవరులందు నగ్రిమున మెచ్చుకొనంబడు నన్నలాఖ్యభూ
మీవరుమన్మఁ డాసతికి మేటి మనోహరుఁడయ్యెఁ బిమ్మటన్. 263

వ. అతనిపేరు చంద్రాంగదుండు, తానును భార్యయు నిష్టభోగంబుల నందుచు నత్తవారింట నుండుతటి నొక్కనాఁడు. 264

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

మ. యమునాశైవలినీతటానకు విహారార్థంబుగా నేగి తో
యమునందున్ దరి నెక్కి భార్యయును నెయ్యంపుంజెలుల్ తాను బ్రా
యమునానంద మెసంగఁ గ్రుమ్మరుతఱిన్ హా! యేమనన్వచ్చు నా
యమునానీరమునం బడెన్ మునిఁగె నా యబ్జాక్షినాథుం డొగిన్. 265

క. మునిఁగిన దే మునుకగ నా, జననాథుఁడు లేవఁడయ్యె జాలరులు గడున్
వనమున గాలించిరి వెందును నాథుఁడు గానరామి దుఃఖిత యగుచున్. 266

ఆ. భార్యకూడ దానఁబడి దేహము త్యజించు, పూన్కితోడ నున్నఁ బూర్వమెవరు
జాతకమ్ము చూచి సదసద్విశేషముల్, చెప్పినారొ వారు చెప్పిరిట్లు. 257

వ. మా దోషంబు లేదు, మే మీ కన్నియ జాతకచక్రమ్మునందుఁ గుజదోషం బున్న
దనియు నందుల కొకయుపాయంబు కుజదోషంబున్నవరునిం దెచ్చుటయు,
రెండవది సకలారిష్టవారకుండగు పరమేశ్వరు నారాధించుటయు నని ఖండితంబుగా
వాక్రుచ్చియుంటిమి, మీ దోషం బంతకన్నను లేదు, ఏమనిన నట్టిజాతకుని
దెచ్చి పెండ్లి చేసియుండుటయేకాక పరమేశ్వరారాధనంబుఁ గూడ యథోచితం
బుగఁ జేయుచుంటిరిగదా! యని వెండియు. 268

క. సామాన్యదోషమునకున్, సామాన్యార్చనము చాలు, సామాన్యముగా
దీమానినికుజదోష మ,సామాన్యం బైన వ్రతము జరుపఁగవలయున్. 269

తే. ఈపె దీర్ఘసుమంగలి యిదియు మొదలు, సోమవారమ్ములందున సోమసూర్య
వహ్నిలోచనుగుఱిచి తా వ్రతము జరుప,వలయు నట్లైన పతి యెట్లొ వచ్చు బ్రతికి.

క. ఆమాటలువిని కొందఱు, యామునజలమందు నక్ర మాహారము గా
భూమిపునందనుఁ గొనె నెటు,సోమునివారపువ్రతం బసువులిడి తెచ్చున్. 271

వ. అని తమలోఁ దాము గుజగుజలు వోవుచుండిరి, ఆపత్సముద్రమ్మున మునిఁగియున్న
చిత్రవర్మమహారాజు పరమార్తికుం డగుకతన నల్లునకు నుత్తరక్రియలు నిర్వర్తిం
చుటగాని కూఁతునకు సుమంగలీత్వనిర్వాపకంబు లగు నాచారంబులు గాని
లేశమును జరుపక జాతకఫలమ్ములు చెప్పిన దైవజ్ఞులకుఁ దోడుగా మఱికొందఱు
విద్వాంసులను రప్పించుటయు నమ్మహనీయులు. 272

తే. సోమవారంబులందు హెచ్చుగను నితర, వాసరమ్ములయందు సపర్య కొంత
తగ్గుగను దీక్షఁబూని యధ్వరవిదారిఁ, దుష్టిఁ బొందించుచుండి రరిష్టహారి. 273

వ. అట్టితఱి రాజబంధువులు లోనగువారు. 274

ఉ. ఏదియొ కల్పనమ్ము నొకఁ డించుక సేయకయున్న రాజుగా
రాదరికుల్ దినంగ ధన మాదట నూరక గ్రుమ్మరింతురే?

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

యే దెసనో తినన్వలయు నెవ్వరొ కొందఱు జేసిద్రవ్య మే
దో దురితంబు వోవునఁట ? యుగ్మలికిన్ విభుఁ డబ్బునం టెఁకన్. 275

క. చచ్చినవారలు మరలన్, వచ్చినటుల్ వినము, శ్రొత్రసత్రమిది దీనన్
వచ్చునఁట ? రాజుగారికిఁ, బిచ్చి యెదో పట్టెఁ దిండ్రి విప్రులు ధనమున్. 276

క. ఇంతకు సద్వినియోగ మొకింతయు దుర్వ్యయము లేద యిది వ్యర్థము గా
దంతయు సార్థక మనఁదగు, మంతువు లేశమును లేదు మానఁగ నేలా ? 277

వ. చిరకాలం బిట్లే జరుగుఁగాక యని కొందఱును, లోకవిరుద్ధంబుగఁ బతివిరహితయగు
నీపెకీవ్రతాధికారం బెక్కడిది యని కొందఱును, పైపెచ్చీబ్రాహ్మణులు
కర్మఠులయ్యును నారాచకొమరునకు నౌర్ధ్వదైహికకృత్యంబులు లేకుండఁజేసి రని
మఱికొందఱును; నెవరికిఁ దోఁచినట్లు వారు "పంచశుభం పంచాశుభ" మన్న
తెఱంగునఁ దమలోఁ దా మనుకొనఁజొచ్చిరి, యమునలోఁ బడిన నృపాలకుమా
రుండు దైవవశమ్మున నొక నక్రమునకుఁ జిక్కెఁగాని ఆయుశ్శేషమ్మునకతనఁ
గేశపాశమాత్రగృహీతుండై పాతాళమ్మునకుఁ దీసికొనిపోఁబడియె. 278

— చంద్రాంగదుఁడు పాతాళమ్మున కేగుట —

ఉ. ఔర! యొయార మెంత సొబగక్కజ మీతనిబొమ్మలోని సిం
గారము మోముసౌరు గనఁగా నలచందురుఁ డేటిసాటి? ల
క్ష్మీరమణావతారమని చిల్వలచెల్వలు గారవించి శృం
గారపుభావముల్ విరివిగాఁ బయికిన్ బొరలంగ నేర్తురన్. 279

వ. ఆ నక్రమ్మునోటనుండి విడిపించి యతని నొక కప్పంగాఁ దమమాయాబలమ్మున
నాసాదించి కనకకలశమ్మునం దిడికొని తోడ్కొనిపోయి మరల రాజపుత్రుంగా
నొనరించి తమ తండ్రిమ్రోల నిల్పుటయు నన్నాగేంద్రుండు తదీయరూపరేఖా
విలాసంబుల కచ్చెరువడి సాదరాలోకనంబుల నతని మన్నించి వెండియు. 280

ఉ. ఎక్కడివాఁడ వీవు? పరమేశ్వరునంశము నీముఖమ్మునం
దెక్కుడుగాఁ గనంబడెడి నీదృశులైతగు పుణ్యమూర్తు ల
మ్మక్కఁగ నుండ్రుగాని తలపబ్బరు, మాసుకృతంబె నేఁడు ని
న్నిక్కడఁ దెచ్చె నీయువతు లిందఱు నీసతు లింద యుండుమా! 281

వ. అని యాదరించి తన్ను జామాతగాఁ బరిగ్రహించిన నాగలోకాధిపతికి నమస్క
రించి తనవృత్తాంతమ్ము సమస్తమును జెప్పి విస్మృతాత్మపూర్వచరిత్రుండై చిర
కాలం బచ్చటన యుండెఁ గాని తనభార్య సీమంతిని జ్ఞప్తికి రా నప్పుడప్పుడు
తనలో నిట్లు వగచుచుండు. 282

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

చ. నిను విడనాడి వచ్చితిని నీరజనేత్రి! సమస్తసౌఖ్యముల్
వనరుహలోచనల్ మఱియు వర్ణనకెక్కిన రాజభోగముల్
ధనమును రత్నరాసులు నుదగ్రముగాఁ గల వెన్ని యున్న నా
ననముఁ ద్వదీయమూర్తి గనమి నామదికిన్ వలవంత గ్రమ్మెడిన్. 283

తే. అందగత్తెలెకాని నాగాంగనలు వి,షంబుమాట దలంచిన సాధ్వ నమగు
మనుజజాతికి మానవాంగనలె గాని, నచ్చెదరె? చిల్వచెల్వలు నాతిమిన్న. 284

తే. నెత్తి నున్న మణులు దీపనియతిఁ దగ న,దా చరింతురు వీరిది దామనగుణ
మెపుడుఁ జీకటిలోఁ జరియింతురిటకు,రాఁడు సూర్యుఁడు తన్నుఁగలతురొ యేమొ?

తే. ఆఱుమాసముల్ చీఁకటి యాఱుమాస,ములు రవి చరించుచోటులుఁ గలవు భూమి
లోకమున, నిందు సర్వదా చీఁకటియె వె,లుఁగు వెలుఁగుండదిది యేమిలోకమొక్కొ?

క. వింటిఁ బురాణమ్ములఁ, వా,ల్గంటిరొ? యీ లోక మరయఁగాఁ దగు, వాసం
బుంటకుఁ దగులోకము గా, దొంటరినై యిచట నుంటి నుగ్మలి! వెతతో. 287

క. శృంగారరసము నీము, ద్గాంగనలం దుండుఁగాని యధర మధర మం
టం గను భీతియడరు క్షుతి, కిం గరళము సోఁకఁబిదపఁ గీడగు ననుచున్. 288

ఉ. మాయలమారులంచు వెలమానినులన్ మన మాడ్చుచుందు మీ
చాయఁ గలట్టి యెల్లరును జాలఁ బ్రవీణలు మాయలందు; న
న్నోయువతీలలామ! యిట కొయ్యనఁ గప్పను జేసి తెచ్చి శే
హాయిగ నున్న నేమి? తలఁపయ్యెడి నీపయి నేమి సెప్పుదున్. 289

క. మలయాళమేగినపు డే, యెలనాగయొ వలచెనేని యిఁక రానీ దం
చెలమిని వచింతు రేకద? యిలయే వేఱయ్యె, నచటి కేగతి వత్తున్. 290

తే. ఎవరితోఁ జెప్పికొందు నిందెల్లయుందు, సర్పములె వారి తేనికిఁ జాలఁ బ్రీతి
పాత్రుఁడను గాన నాకొండు భయము లేదు, గానియొండొరుఁడెవ్వఁడిక్కడ వసించు.

క. బలిచక్రవర్తి యిచ్చటఁ, గలఁ డాతనిద్వారమందుఁ గాపుండెడి నా
జలజాక్షుఁ డతనిఁ దపమున, నలరింపక చక్రవర్తి నరయం గలమే? 292

వ. అక్కారణమ్మున నతఁ డుండులోకమ్మున కేతెంచికూడఁ దద్దర్శనం బొనరింప
లేనైతి. తపంబొనరించి జలజాక్షుని బ్రసన్నుం జేసికొందు నన్నను. 293

ఉ. ఒక్కటె గాదు చిల్వచెలు లొక్కనిమేషము నన్నుఁగూడి పె
న్మక్కువ నాటపాటలను మన్ననఁ జేయుచుఁ దన్మయుండఁగాఁ
జెక్కువిధాలఁ బేర్మి గనుపింపఁగ లాలన చేయుచుందు రా
టక్కరులందు లేనివి బెడంగులు వేఱొకచోట నుండునే? 294

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తే. కాని సర్వమ్ము మాయగాఁ గానిపించు, నరయ నియ్యది సర్వంబు నహిమయంబ
కాని గుఱ్ఱమ్ము లేన్గులు గానిపించు, మానవులుగూడఁ గొందఱు గానిపింత్రు. 295

క. మానిసులేకద? యని మన, మానందము మీఱఁ జేర నంతటిలో వా
రూనుదు రేదోయాకృతి, దానికి భయ మంది యెవరిఁ దాఁకర వెఱతుర. 296

క. నను నేకన్నెలపుడు యా, మునజలమున నుండి కొనిరో? ముచ్చటమై వాం
ఛ్రినెకాని యితరనాగులఁ, గనియుఁ బలుకరింప నేను గాంతామణిరో. 297

ఉ. మంగళరీతి గాయకసమాజము పాడెశీఘ్రాటలా? శుభా
పాంగతరంగరంగహృదయంగమసంగధనాంగనా రహ
స్సంగతులా? ముదం బెద కొసంగునుగాని భవత్ప్రియంగ్రిహా
లింగన మొక్కఁడే కొదవ లేనివి లేవిఁక నాకు నెచ్చెలీ. 298

సీ. రమణి! నీయాలింగనము చొప్పడమి నాకు, రాత్రులెల్లను శివరాత్రులాయె
పూఁబోణి! నీదు తాంబూల మబ్బమి నాకు, దినములెల్లను హరిదినములాయె
తెఱవ! నీకెమ్మోవి తేనె లబ్బమి నాకు, ఋతువులెల్లను గ్రీష్మఋతువులాయె
కలికి! నీతోఁ బొత్తుఁ గలిగి యుండమి నాకు, క్షణములెల్లను గతక్షణములాయె
తే. లలన! నీ నెన్నగవువెన్నెలలకుఁ జొక్కు, భాగ్య మబ్బమి నా కెల్లపక్షములును
గృష్ణపక్షమ్ము లయ్యె నీరీతి వేగు, కాల మేరీతి వేగింతు నోలతాంగి! 299

మ. కలలోఁగన్పడె దీవు నేఁ గవుఁగిటన్ గైకొంగ నుంకింప న
వ్వలకో యన్నటు మాయమయ్యెద వహా! పూఁబోఁడి! నాగాంగనా
తిలకంబేదియొ కామరూపమున నేతేఁ బోలు నం చేను గొం
దల మందన్ నిసి తెల్లవాఱు నది మిథ్యాభూతమై రూపఱన్. 300

తే. అప్పుడప్పుడు నిదురలో నతివ! నిన్నుఁ, గూర్చి పలవింప నాతేనికూఁతు "లెవ్వ
రావె"యనిప్రశ్న సేతు రే నను మినుము, చెప్ప కే మాయనిద్దురఁ జెందియుందు.

క. పుట్టినదేశం బయ్యది, యెట్టిదియే నగునుగాక యెల్లరకుం గ
న్పట్టు నటఁ బ్రీతి మనదో? పెట్టినపేరయినభూమి, పేర్మి విడుతునే. 302

తే. పున్నె మొనరించికొన్నట్టి పురుషులూర్ధ్వ, లోకములుపాప మొనరించులోకులుకడుఁ
గడు నధోలోకములకుఁ బోఁగలుగుదురని, వినెడిమాటయె పాతాళమున నెటుందు?

క. జేని యనుగ్రిహపాత్రిము, నే నగుటంజేసి యిచట నేసిలుగులు నేఁ
గాన మటొక్కఁడుఁ డిచటికి, రానేరఁడు వచ్చుచో మరణము ధ్రువంబౌ. 304

తే. కాశికాక్షేత్రిమందు లింగములు వోలె, నడుగుతప్పించి పెట్టుట కలవిగాని
గతినెచటఁజూడసర్వరాడ్గణముపొలుచు, నొకటి పది వేయి పడగలు నుండుఁ గూడ.

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. ఎప్పుడుఁగూడఁ జీఁకటియె యేలెడి రాజ్యము నందుఁ; గాని యా
సప్పపుతేండ్లశీర్షములు స్తంభపుదీపములట్లు వొల్చుటన్
జెప్పఁగనేల యయ్యది నిశీథముగాఁ గనుపట్ట దెల్లెడన్
సప్పములాట వేఁటకరు చంపెద రన్నభయంబు లేదిటన్ 306

ఆ. ఏనుదక్క మనుజులే లేరు నేనేని, బోను మేడవిడిచి బోనులోని
సింగ మట్టు లుంటిఁ జెలిమిన్న! యేమని, చెప్పికొందు నిచటఁ జిక్కినాఁడ. 307

వ. ఇట్లు తనలోఁ దాను దలపోయునవసరమున నతని ప్రియురాండ్రలోని యొక్క నెలంత వచ్చి సహజంబులగు విలాసంబుల నలరింపఁ బ్రయత్నించి విఫలమనోరథురాలై నీచింతకున్ గతంబేమి? యని గుచ్చిగుచ్చి ప్రశ్నించుటయు నతండు ప్రత్యుత్తరంబు చెప్పక యూరకుండె, మరల నా నాగాంగనయు. 308

ఉ. ఇయ్యెడ నీకు లోప మెదియేని ఘటించినఁ దండ్రితోడ నే
నొయ్యనఁ జెప్పఁ దీర్చు నతఁ, డూరక నీమదిఁ జింత నొందుచున్
డయ్యఁగనేల? చెప్పుము, కడంగెదఁ గర్జము సిద్ధిఁ జెంద, మా
నెయ్యము నీకు నచ్చదొకొ? నీమది నీసతిమీఁది కేగెనో. 309

ఆ. మమ్ముఁ బట్టి నిన్ను మన్నించుటయ కాదు, నీదుగుణగణములమీఁదఁగూడఁ
జాలఁ బ్రేమఁ జూపు జనకుండు నత్తిల్ల, టన్నసంశయంబు నందవలదు. 310

క. అంతిపురి నున్నయుడిగపుఁ, గాంతలు నినుఁ జులుకఁజూచుకతమో? మే మే
కాంతమునఁ దప్పొనర్చిన, వింతయొ? నీచింతకతము వేఱెయ్యదియో. 311

క. మాయమ్మకు మాయయ్యకు, నీమెడలన్ గలుగుప్రేమ నిక్కమెఱుఁగుమీ?
మాయన్నలపై లేదు సు,మీ! యనృతము గాదు దీని నీవు నెఱుఁగవే? 312

తే. ఒట్టు నామీఁదఁ జెప్పుమీ?యున్నదున్న, యట్టు లనుచును బ్రియురాలు పట్టుఁబట్టఁ
జెప్ప కెట్టులుతప్పక చెలిమికాఁడు, కాంత కిట్లని వచియించెఁ గలతెఱంగు.

శా. ఏలోపమ్మను లేదు నా కిచట సర్వైభ్యంబుగా నుంటి నే
మీలోకమ్మున కేగుదెంచిన మొదల్ మీసౌధమే సర్వమై
వాలాయమ్మను బంజరస్థగితమా పక్షీంద్రుఁడున్ బోలె నో
బాలారత్నమ! యున్నవాఁడను మిమున్ బాయంగ లే నెమ్మెయిన్. 313

క. జననియును జన్మదేశము, నని పెద్దలు పల్కుదురు హృదంతర మటకున్
జనఁ బ్రేరేచెడి నెట్టుల్, చన నేరుతు మార్గ మెఱుఁగఁజాలను గాదే. 314

తే. నక్రమీఁదుచుక వచ్చి నన్ విక్రమించి, చంపుతఱిని గాపాడి నెయ్యంపునెలఁత
లగుచు సర్వవిధమ్ముల నాదరించు, మీకు నిది చెప్పుటకు మది రాక కుందు. 315

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. ఏమనుకొందురో ? యనుచు నిచ్చక మాడుట గాదు, కొంకు నర్గ
భామిమి యలంచు నొక్కతటి బందుగు లందఱఁ జూచి వచ్చెదర్గ
మామకుఁ జెప్పి నీవు చనుమానముకల్మిని గోర్కిఁ దీర్ప మిం
కేమియుఁ గోర మీరలును నేగుట యుక్తము నేను నుగ్మలీ. 316

వ. ఇట్లు దయనీయంబుగఁ బ్రార్థించు దయితుమనోరథంబు గారవించి, యేల ? యిది యెంతపని ? తప్పక మా తండ్రికిఁ జెప్పి యెల్లి నేటఁ బ్రయాణంబు సాగింతు ననియుఁ జెప్పి వెండియు. 317

ఉ. చెప్పఁగలేదు నీకిపుడు చెప్పెద మీభువనంబుఁ జూడ మీ
చప్పరముల్ సుసౌధములు సాలములున్ గజశాలలున్ గదుర్గ
గొప్పగ మిన్నుముట్టఁగల గోపురముల్ పురముల్ గనంగ మా
కెప్పటినుండియో పొడము నిచ్చకు మేరయె లే దెఱుంగుదే ? 318

తే. ఎన్నియో దర్శనీయంబు లున్నవనుచుఁ, జెప్పవినుటయ కాని మా కెప్పు డటకు
వచ్చెడి పరిస్థితిగలిగె ? మామచ్చ మాపు,దురుగదా ? వత్తు మేనియు దోషమెంచి.

క. ఏవో చెడుపురుగులు విష, మేవారికొ నించె ననుచు నెల్లర నట్లే
భావించుట తగునే ? నీ, వీవిషయమునందు నుండి యెఱిఁగితివి కదా ! 320

క. ఒకలే శరీరమన్న, ట్లకదా ? నీవేము నిచ్చటర్గ మెలఁగుదు మే
వికృతి గనుపట్టె నీ కిట, నెకసక్కెము గాదు చెప్పు మేఁ బ్రశ్నింతుర్గ. 321

ఆ. మనుజులందుఁ బాపులను గాంచరే ? అట్లె, కలరు భుజగులందు ఖలులు గొంద
ఱేము మీభువనము నేలాగుచూతుము, నిర్భయముగఁ జూడ నేడు గలిగె. 322

తే. భూమి పాలించు ఱేఁడవు పున్నె మెంతొ, పెట్టిపుట్టిన కతమునఁ బ్రియుఁడ వగుచు
మమ్ముఁ బాలించుచున్నావు మాయదృష్ట, మెంతని నుతింపనేర్తు నరేంద్రచంద్ర!

క. మీతాతగారు నలుఁడన, నేతన్మాతుండె యతని యెమ్మెలు నతమున్గ
గీతములు బాల్యమందునఁ, జేతో మోదముగ నొజ్జ చెప్పెడి మాకుర్గ. 324

క. మీ నాయనమ్మ దమయం, తీనారీతిలకమును గణించిననోర్గ
మానుగ నీఁకనొకయాపెకు, స్థానం బిడలేరు సుకవితల్లజు లెవరుర్గ. 325

క. మా కర్కోటకుఁ డతనికి, నేకాంతపుమిత్రుఁ డెఱుఁగుమీనుఁడి నలరా
జేకారణమునఁ జెప్పఁడొ!, మీకాయన చెప్ప మఱపు మేకొనెనేమో ? 326

తే. కలవుచుట్టఱికమ్ములు గలిగినంత, నేమియగు రాకపోకలకే కొఱంత,
జాతివైషమ్యములఁ బట్టి జంకుచుందు, రింతియే కారణము మఱొండేది లేదు. 327

క. నీకారణమునఁ దప్పక, మాకుర్గ ఘటియించు మధ్యమము భువన మ్మా
లోకించెడి భాగ్యము రే, పే కదలుద మందఱ మటకేగెడి పూన్కిర్గ. 328

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

—• చంద్రాంగదుఁడు పాతాళమునుండి భువికి వచ్చుట •—

వ. అని యవ్వరవర్ణిని యతనియిచ్చ కనుగుణంబుగాఁ బలికి తండ్రికి విన్నవింప నేఁగ, నృపాలకుమారుండు సీమంతినీదిదృక్షాపరతంత్రమ్మగు నంతరంగమ్ము సంతోష దంతురితమ్ముగా యానోత్సాహమ్ముతో నుండె నంత మఱునాఁడు. 329

చ. తన ప్రియురాండ్రు దాను బ్రమదం బలరారఁగ భార్య యాశుఁ బూ
జనమునఁ గొల్చుచోటికి వెసన్ జనుసంతట వీర లెవ్వరో
యని కనువార లద్భుతమయాత్మతఁ జూడఁ దొడంగి రాపె భ
ర్తను గుఱితించి మొక్కుఁడు ముదంబున లోన నమస్కరించుచున్. 330

వ. తల్లిదండ్రుల కాయుదంతంబు విన్నవించుటయు వారతని గారవించిరి గాని పామరలోకంబున కీయది యస్మత్కుమారిక యొనర్చిన సోమవారఫలితంబని బోధపడుట యెట్లని సంశయపడుచుండిరి, అట్టిసమయంబున. 331

చ. అది గ్రహియించి యయ్యతివ యంబరకేశు రమేశమిత్రుఁ గో
విదజననుత్యు నీశ్వరుని వేదమయున్ మహనీయ! నీవ యా
పద గడఁద్రోసి తీవిశయపంకము సైతముఁ బాయఁద్రోసి నీ
సదయత చూపఁగా వలయు శంకర! లేదు మఱొక్క దిక్కుఁ డన్. 332

తే. ఎన్నఁడో నీటిలో మున్గి మృతిని గనిన, భర్త యిన్నాళ్ల కేరీతి వచ్చె? ననెడి
సందియము లోకులకుఁ గల్గు శంకఁ బాపి, శంకరా! ప్రోవు మావు నే సాధ్వినేని.

తే. ఇలఁ గలపతివ్రతలవ్రత మేని తపము, సల్పువారల సత్తవస్సత్తయేని
సత్యవంతుల సత్యప్రసక్తియేని, నీవలనఁ గాదె? నెగ్గుట దేవదేవ! 334

చ. ఇనుఁడు తపించు వహ్ని జ్వలియించును వాయువు వీచు వర్షముల్
ఘనములు నించు భూమి కలకాలము స్థావరజంగమమ్ములన్
దనమెయిఁ దాల్చు సర్వమును దావక మానతిఁజేసి కాదె? ఫా
లనయన! పాలనంబు సకలంబు ప్రవర్తిలు భోగిభూషణా. 335

క. నిను నమ్మి చెడినవారును, నిను నమ్మక చెడనివారు నిటలనయన ! లే
రని నే శపథ మొనర్చెద, వనితను ననుఁ బ్రోవు భక్తవత్సల! యభవా! 336

తే. ఇట్టితఱిఁ గృపఁ జూడవయేనియును బు,రాణకథలఁగుఁ బుకటపురాణకథలు
సతులపాతివ్రతికి నీదు సాయమబ్బ,నున్న వేఱొక్కఁ డెక్కడ నున్న దభవ! 337

వ. ఇట్లప్పరమపతివ్రతాతిలకంబు పలువిధంబుల సన్నుతించునంత. 338

క. అంబరకేశుఁడు హరుఁడు ది,గంబరుఁ డంబరముచేత ననిపించెను వృ
త్తంబంతయు సభ్యులు చి,త్రంబని మోదంబు చెంది తన్విని బొగడన్. 339

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. పదంపడి చంద్రాంగదుండు సీమంతిని పట్టమహిషియు,నాగాంగనలు భోగినులుగాఁ దన్ను సేవింపఁ బుత్రపౌత్రధనధాన్యసమృద్ధమ్మగా నిరీతికంబుగాఁ జిరకాలంబు రాజ్యభోగంబు లనుభవించుచుండె, నియ్యది సోమవారవ్రతప్రభావంబు, దీని శ్రవణమననాదులు సకలశ్రేయోనిదానంబు లని సూతుండు శౌనకాదులకు వక్కాణించె. తదనంతరము పురాణశ్రవణాదరులు శౌనకాదులు నిఖిలపౌరాణిక గాథాకుశలుండగు సూతుంగాంచి యిట్లు ప్రశ్నించిరి. 340

జాబాలిచరిత్రము

భస్మమహిమము

క. భస్మమునెడఁ బ్రేమము పుర,ఘస్మరునకుఁ జాల హెచ్చుగాఁ గనుపడు నీ
భస్మమహాత్త్వము వినఁగా, నస్మన్మనములు యతించు నలఘువిచారా! 341

వ. నావుడు సూతుండు మౌనుల దిక్కు మొగంబై. 342

తే. కలఁడు జాబాలియను మునితిలకసుతుఁడు, తప్పఁబుట్టెనుమునికి నా మొప్పె కొడుకు
గాఁగ; నవ్వాని చర్యలు గణనసేయఁ, గటికవానికి సుతుఁడౌట కడు హితంబు.

తే. కటికవాఁడొక్క పెట్టునఁ గంతమో? మ, తొండో,ఛేదించి చంపు నీదుండగీఁడు
చావకుండఁగ జంతుల జాలివుట్టు, నట్లు మోఁదుచునుండు దయారహితుఁడు. 344

క. కటికకుఁ గోపము లేద,క్కటికమ్మను లేదు వీని కటుగాదు మహా
జటివుత్రుఁడయ్యు గో వేఁగుట గనుపడినంతఁ బుట్టుఁ గోపమ్మోడఁదర్. 345

క. యమదండసదృశమగు దం,డ మొకటి బుజమందు దాల్చి నడయాడుచు వీ
ధి మొగ మొదవుగనుపడ వి,క్రమము గనంబఱచి దానిఁ గాఱియ వెట్టున్. 346

క. ఇది యేమి పాపమని యే, సదయుఁడు దను మందలింపసాఁగినఁ బోరి న
మ్మదమత్తుఁడు పడఁ గొట్టెడి, నదియే యొకతప్పిదముగ నాత్మఁదలఁచుచున్.347

తే. "తులసివనమున గంజాయిమొలక మొలిచె,నెక్కడివిరుద్ధ మిదియని యెల్లమునులు
కాక తదితరులునుగూడఁ గడు విచార,పడుదు రవ్వాని చెయిదికి, బలియుఁడతఁడు,

తే. తండ్రిమందలింపఁగఁ బోవఁదండ్రిఁగొట్టు,వానికిఁకఁ దల్లిగుఱియించి వ్రాయనేల?
పనికి మాలిన సంతతి గనుదు రంద,మితరు లీదోన మల మునికేల పొసఁగె. 349

క. ఎన్నో సుముహూర్తములు మ,రెన్నో యోగములు చూచి యిల్లాలిపయిన్
గన్నిదుదురు మునివర్యులు, దున్నలబలెఁ గవయఁ బోవుదురె! వా రకటా! 350

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. కనఁగలరు వారు తేండ్లను, గనవలెనని తోఁచెనేని కనఁగల రట్లే
మునిచంద్రులు విద్వాంసుల, ననఘులు సుతు నట్లె మఱియు నట్లే సుతలన్. 351

తే. కాని ముని కెప్డు గలిగెనో? కామవికృతి, కడుపుచెడఁబుట్టెవట్టి మొక్కలుఁడు సుతుఁడు
వానికతమున నలమునిపల్లి సకల, మట్టుడికినట్లు లుడికెడి ననుదినంబు. 352

తే. పనికిమాలిన సంతును బడయుకన్న, భార్య గొడ్డుదియగుటయే బహుసుఖంబు
బుతువు లేకుంట గర్భవిచ్యుతియుఁ బుటిటి, యింటిలో సందుగొట్టుటయేని లగ్గు.

తే. పనికి మాలుటయును గాదు పాడు పనులు, సేఁత పాడుపనులు గావు చెడ్డపనులు
చెడ్డలందును మిక్కిలి చెడ్డ గోవు, హింసనేఁత యిద్దానికి నెవఁడు సైఁచు. 354

ఉ. ఎన్నఁడు వాఁడు చిన్నతనమే మొదలెంతయు దుండగీఁడుగా
నున్న కతాన దెబ్బరుచి యొక్కరునైన్ గనఁజేయరైరి యే
మున్నది దెబ్బ బాధ యిసుటూహకు వానికి నెట్లు వచ్చు? సం
పన్నుఁడు క్షుద్వ్యథన్ దెలియువాఁ డగునే? పరిక్రుతంబు నట్టిదే. 355

క. తల్లియుఁ దండ్రియు నమ్మని, పల్లిం గల మునుల నెల్ల బతిమాలుదు రే
పిల్లలఁ గొట్టిన శాపం, బల్లన నిడువారొ? పొలియునని భయపడుచున్. 356

తే. దుండగీఁడే యగునుగాక బండయగును, గాక వెకలి యగునుగాక కష్టుఁడగును
గాక సుతు సేమ మెంచును గన్న కడుపు, కసుపుతీపికి నర్థ మొక్కండు గలదె? 357

తే. అందుకే యనిశోని మొదట నసలు పుట్ట, కుంట పుట్టినచో వెనువెంటఁ బొలియు
నంతవఱకె వచించె దురంతమైన, సంతుఁగూర్చి నిషేధించు శాస్త్రమందు. 358

ఉ. సంతతిగల్గ లేదనెడి స్వాంతపు దుఃఖము కొన్ని నాళ్ళు స
త్సంతతి కాకపోయెనని తాపము పిమ్మటఁ గొన్ని నాళ్ళు శ్రీ
మంతులకున్ దదన్యుల కమర్చెడి, సంతతి కోసమై కడున్
వింతతపంబులన్ సలుపు వీఱిఁడులన్ గన వింత పుట్టెడిన్. 359

మ. మలమూత్రమ్ముల యందు లేశమును బ్రేమంబున్ గనం జేయఁ డే
ఖలుఁడున్ వానిసిగూడ మంచివని వక్కాణింపఁగాఁ జేయు బి
డ్డల నోలింగని ప్రేమఁ బెంచెదరు కట్టా! యెంత దుర్మోహమో?
బలవద్దైవము సృష్టి సాఁగదని దుర్భ్రాంతిం బరికల్పించెబో? 360

తే. అందులోఁ దండ్రి దుర్మార్గుఁడైన కొడుకు, పీడుటకు నొప్పికొనఁగాని వెఱ్ఱిప్రేమ
తల్లిఁబట్టుక బాధించు, దాని నిట్టి, దట్టిదని నిర్ణయింప శక్యంబు గాదు. 361

క. సమవాయకారణంబగుఁ, గొమరునకున్ దండ్రి, తల్లి కుమ్మరి ఘటి క
ట్లమరు నిమిత్తంబై, ప్రేమము హెచ్చగుకతము దెలియు మహితులుగలరే. 362

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. జననీఋణమ్ము దీరుచు, పనియే కష్టమ్ము గాని బహుసులభమ యా
జనకుఋణము దీర్చెడిపని, జననిని బట్టి జనకునకు సత్కృతి గలిగెన్. 363

తే. అంతియేకాని వైదేఁడు లరుగు పిదప, గొంత గల్పించుకొను తండ్రికెంత మేలు
చేసినను జాలుఁ దల్లికిఁ జేయవలయు, నేమిచేసిన నది తీర దెవ్విధమున. 364

తే. అందు కేకాదె? సన్న్యాసియగుతరుణము, నందుమాత్రాజ్ఞ వలయునండ్రంతెకాని
జనకునాజ్ఞను గుఱించి లేశము స్మరింప, రంబికాకష్ట మిదమిత్థ మనఁ దరంబె? 365

వ. ప్రసంగవశమ్మునఁ జాల దూరము వచ్చితిమి కొమరుండెట్టివాఁడైనను దల్లిదండ్రులు
వాని సేమమ్మునె కోరుదురనునది ప్రస్తుతము. 366

క. కొమరునకు బుద్ధివచ్చెన్, గ్రమముగ వేదమ్ముఁ జదువుఁ గ్రతువు లొనర్చెన్
బ్రమదంబు నిండునని యా, యమ యాయన నెమ్మనమ్మునందిముడు నెడన్. 367

క. ఒకనాఁ డొకయావు నిండుకడుపు గలనడిమివయ సనూనంబగు మం
చికొమరు దానిని గొట్టఁగ, నొక విప్రుఁడుచూచె దుఃఖ ముల్లము నిండన్. 368

క. వలదనినఁ దన్నుఁ గొట్టెన్, ఖలుఁడని యతఁ డెఱుఁగుఁగానఁ గాదనక ఖలున్
ఖలత నెనకొల్పి సన్మార్గులలోఁ జేర్చుటయె సుళువగుంగా కనుచున్. 369

జాబాలికి నొకద్విజుఁడు హితవు గఱపుట.

వ. స్థూలంబగు నొక వేణుదండంబు కేలంగొని యతనిడగ్గఱి సగౌరవంబుగా నిట్లని
బుజ్జగించి యభినందించి వెండియు, 370

క. నా దండముతో శిరమున, మోఁదినచో దిమ్మదిరిగి మూల్గుచుఁ జచ్చెన్
నీ దండమ్మది మిక్కిలి, నాదారుగనుండెఁ జూడు నాదారువనన్. 371

వ. ఆ నిష్కరుణుం డతని ప్రోత్సహించుట మనంబునకు వెగటుగాఁ గన్పట్టె
యంతర్గతంబున. 372

తే. ఇతఁడు బ్రాహ్మణుఁడయ్యును హింస ప్రోత్స
హించుకత మేమొ? నాకు బోధించ దించు
కేని నాచేయుపనిని దుష్కృతి యటంచుఁ
దెల్పుటకు వేఱుభంగిని దెల్పుటొక్కొ? 373

వ. అని కొండొక యోజించి. 374

క. ఇదివఱలో నెవరేనియు, నిది మంచిది గాదటన్న హెచ్చుగ రుష నా
మదిఁ బొడమెడి దిప్డేమో, మది శాంతము గాఁగ నుండె మందద లవమున్. 375

వ. అని యవ్విప్రున కిట్లనియె. 376

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. బ్రహ్మకొలమ్మునం బొడమి పాపముఁ బున్నె మెఱింగి గోవు పు
ణ్యమ్మున కాలవాల మని యాత్మఁ దలంపవు చంపు మంచు సా
యమ్ము వచింతు వెంతటి దయారహితాత్ముఁడ వొక్కొ? గోసహ
స్రమ్ముల నేను గొట్టితిఁ గర మ్మిటు ప్రోత్సహియింప రెవ్వరున్. 377

ఆ. నన్నుఁ బ్రోత్సహించినాఁడవు పలువురు, నాయొనర్చుపని యనర్హ మనిరి
నీవు పలుక వట్లు చావఁ జేయఁగ నహా, యమ్మగూడఁ దెల్పి తఘము గాదె?

క. నినుఁ జూచుటయే తడవుగ, మనమున ననుతాప ముబికి మల్లడి గొను నో
యనఘా! నీ వెందుల కి, ట్లనుకూలముగా వచించి తానతి యీవే 379

వ. అని యంతం బోక సాష్టాంగమ్ముగాఁ గాళ్ళంబడి ప్రార్థించు నా జాబాలముని
కుమారు నంతరంగపు మార్పు గమనించి యమ్ముని యిట్లనియె. 380

క. ఛందానురోధమున మా,ర్గం దెల్పు మటంచు గాదె కోవిదు లది నీ
యం దుపయోగించితి నీ,డెందమ్మున దానఁ గృప గడిందిగఁ బొడమెన్. 381

క. పలువురతోఁ బాటుగ నే, వలదని వారింతునేని వారిబలెనె నీ
యలుకకుఁ బాత్రుఁడ నగుదున్, ఫలియింపక నాదుపూన్కి నమ్మయిపోవున్. 382

క. మంచిపని గాని లేక య,కించనకృతి గాని చేయు కీలెఱిఁగి నివా
రించినఁ గోపించెడివాఁ, డంచితమం చది గనియన హర్షము చెందున్. 383

తే. ఈ యుపాయమ్ముగూడ దురాయతి గల, చోటఁ బనిసేయు దీవు విశుద్ధవంశ
జాతుఁడవు గానఁ బనిచేసె సత్కులంపుఁ, జేవ యారక పోదు విశిష్టవంశ్య! 384

క. ఏకర్మమ్ముననో నీ, కీకలుషము చుట్టుకొనియెఁ గృతపుణ్యులు స
ద్ధీకులు నీతలిదండ్రు ల,నేకాధ్వరముల నొనర్చి నెగడి రెఱుఁగుదున్. 385

వ. ఆయధ్వరమ్ములుఁగూడ హింసాదూరమ్ములని వెండియు. 386

ఆ. బ్రహ్మ మొదలు నేఁటివఱకు వేదము వేది, రెండు నెడము లేక యుండుకొలము
నందుఁ బుట్టినట్టి యనఘాత్ముఁడవు గండ,కిని జనించు గ్రావమునకు దీటు. 387

ఉ. మంచికొలమ్మునం బొడము మానిసి శీలమునందు రిక్తుఁ డం
చెంచరు విజ్ఞు, లామనుజు నీచ్యునిగా గణియింతురు, గండకిన్
గాంచనయేని పుట్టువును, గ్రావము లక్షణశూన్యమయ్యెఁ బూ
జించెద రార్యు, లే నెఱిఁగి చెప్పితి నీదునభాజనార్హతన్. 388

వ. అని లేవనెత్తి గౌరవించుటయు శుభకాలం బరుదెంచు కతన నమ్ముగ్ధుండు దుర్వి
దగ్ధుండు గాక యమ్మునికిఁ బునఃపునఃప్రణామమ్ము లాచరించుచుఁ బశ్చా
త్తప్తంబగు మనమ్ముతో సగద్గదంబుగ నిట్లు విన్నవించె. 389

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. చంపఁగ లేదుగాని పెలుచం బలుచందములన్ వృషంబులన్
దెంపరినై యహేతుకమ తేఁకువఁ దక్కి బడల్పడంగ నా
లింపక యేరు వల్దనిన; లేకిని జావఁగ గొట్టినాఁడఁ బా
పంపుఁ బ్రవృత్తి నా కటులు పాఱున కేకతనన్ జనించెనో? 390

ఆ. ఎంత పెఱిఁగె నొక్కొ? యేనోమహారాశి, యది హరించు నేయుపాయమున మ
హాత్మ! నాకుఁ దెల్పు మంతరంగము మల, మల మఱుంగు నగ్గి మండినట్లు. 391

ఉ. పుట్టితి బ్రహ్మవంశమునఁ, బుణ్యులు తల్లియుఁ దండ్రియున్, గడున్
దిట్టలు తాత లధ్వరసుదీక్షితులౌట శ్రుతిప్రబంధ మం
దట్టిఁడఁ గానుగాక యొక యక్షరమేనియు నాకు రాదు చాఁ
గొట్టుట యొక్కటే తెలియు గోవుల; నావలిలోక మెంచమిన్. 392

క. గతము గతమయ్యె నిఁకఁ జిం, తితమై ఫలమేమి గూర్చు నే నిది మొదలే
వ్రత మొనరించి తరింతునొ?,కృతసుకృతా! తెలియఁ జెప్పవే! దయకలిమిన్. 393

క. పుట్టినది బ్రహ్మకులమయి, కట్టిఁడినై కటికజాతికన్న నధమతన్
బట్టి చరించితి నాకున్, బుట్టగతులు గలుగు టెట్లు భూసురవర్యా. 394

వ. ఇట్లు నిష్కళంకమ్మగు మనమ్ముతోఁదనపాపమ్మునకుఁ జింతించు నా జాబాలి
కాబ్రహ్మణుం డిట్లను. 395

ఉ ఎప్పుడు నీకుఁ గల్గినదొ యేవము పాపముపట్లఁ బాప మ
ల్లప్పుడె యంతరించె నిఁక నాత్మ నలందుర నేల? గోవులన్
జెప్పిరె విప్రులన్ బలికె శిష్టతపట్టున శాస్త్ర, మానుడిన్
దప్పక గోసమర్చఃవిధానమునం గడతేఱుటొప్పగున్. 396

క. భగవంతుఁడౌ మహేశ్వరు, మొగముల నైదింటఁబుట్టె మొదవులయిదు వ
ర్ణగతుల నెగడెడి నవ్వా, నిఁ గొలిచి తరియింపు మీవు నియతాత్ముఁడవై. 397

క. ఎఱుఁగక చేసిన పాపము, విఱిగి సురుఁగుఁ బ్రాచితముల విను మీపై నీ
శ్వరునియనుగ్రహ మబ్బున్, గఱువలు శిరసావహించుగౌరవ మొదవున్. 398

వ. కృచ్ఛ్రచాంద్రాయణాదివ్రతంబులవలనఁ దొలఁగని పాపంబు లిప్పటికి జని
యింపలేదని యెఱుంగుము. ఒక్క విశేషంబు వక్కాణింతు నాలింపుము. 399

తే. ప్రాచితంబులు గలవని పాపములను, బుద్ధిపూర్వకముగఁ జేయు బుద్ధిహీనుఁ
డెన్నఁడునుదరియింపఁ బోఁడెఱుఁగ కీవొ,నర్చితివిగానఁ బ్రాచితంబెఱుఁగఁ జేతు. 400

తే. పంచగవ్యంబు జీవనోపాధి నెఱప, నీవు పాశుపతవ్రతశ్రీ వహించి
సర్వపాపాపనోదంబు సంగ్రహించి, సకలమునిపూజ్యభావం బెసంగ మనుము. 401

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. పాశుపతవ్రితంబన? భస్మోద్ధూళనము యథాశాస్త్రంబుగ నాచరించి ప్రివర్తించు
టయే; దానికి నుపచరించుభస్మంబు కడుంగడుఁ బ్రియత్నపూర్వకముగ సేకరింప
వలయుఁ దద్విధానంబు సర్వం బాగమమ్ములు వచించుసని వెండియు. 402

చ. జపతపముల్ పొనర్చుటకుఁ జాలినవారల మాటటుండ నే
నిపుణత లేని మోఅకులు నేమముమై భసితవ్రితంబు పూ
ని పడయరాని సద్గతికి నిచ్చెనఁ గూర్చికొనంగవచ్చు భూ
తిపరులు పూజ్యులెల్లెడల, దేవుఁడు వారల మెచ్చు నిచ్చలున్. 403

తే. భూతిరుద్రాక్షధారణమున ఘటింప, రాని పుణ్యమ్ము లేదని నేను జెప్ప
నేల? వేదమ్ము ఘోషించు నెఱిఁగి దాని, సేవన మొనర్చు పుణ్యమ్ము చెప్ప నెవఁడు 404

తే. భూతిచే భూతబాధలు నీతిబాధ,లును దొలంగుటయే కాదు లోకపూజ్య
తయుఁ గలుగు రోగములు డుల్లు ధన్యభావ, మబ్బు భూతికిసాటి లే దపని నెంచు. 405

క. ఎవఁడు "త్రియంబక" మంత్రిం,బు విధివిధానముగఁ బల్కి భూతి నలఁదు వాఁ
డవు నపమృత్యువిదూరుఁడు, శివునకు వాసియెడఁ గృప విశేషించు నెదర్. 406

క. భూతికి రుద్రాక్షులకు న,నేతాదృశమైన మైత్రి, యీ రెండిటిచేఁ
బాతకములు పరుగిడుఁ బు,ణ్యాతిశయము గల్గు నొలయు నైశ్వర్యంబుల్. 407

వ. ఇట్లు జాబాలికి నవ్విప్రోత్తముం డుపదేశించిన నాజాబాలి విధివిహితంబుగఁ
బాశుపతవ్రతం బాచరించి కృతంబగు పాపంబువలన విముక్తుండై ఋషిశ్రేష్ఠుండై
జగత్పూజ్యుండై యలరె, 408

క. ఇది వినెడి వారలకు నెడఁ, గడయుంచెడి వారలకు నఖండసుకృతసం
పద గలుగు శుభపరంపర, లొదవు ననారోగ్యభార ముడుగున్ బెలుచన్. 409

వ. అనంతరంబు శౌనకాదులు సూతుఁగాంచి యిట్లనిరి. 410

తే. ఆంజనేయుని, రుద్రుని యంశమందు, రట్టులగుటకుఁ గారణం బఖిలమును స
విస్తరమ్ముగ నీవల్ల వినఁగవలయు, నాపుకు నతండు వచియించెఁ గోవిదుండు.

క. రావణు నెఱుఁగనివారలు, భూవలయమునందు లేరు భూతేశునిచే
నేవేవో వరములు గొని, కావలుఁడై వాఁడు సురలఁ గారించెఁ బోరిన్. 412

క. అన్నయగు కుబేరునిపై, మున్నరకం జేసి యేగి పుష్పకమును గై
కొన్న చరిత్రము మీరలు, విన్నదియే యంలిచరిత వినుతు మునీంద్రుల్. 413

—• రావణుని పుష్పకము స్తంభించుట •—

చ. అతఁడల పుష్పకమ్ముపయి నాత్మవరూథినితోడ నెక్కి ప
ర్వతము లరణ్యముల్ నదులు రమ్యతరమ్ములు పట్టణమ్ములు

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

ద్ధతుఁ డరయన్ జనన్ దఱ చహార్పతి తేజుఁ; డొకంటఁ బుష్పక
మ్మతికినయట్టులై కదల కట్టై చలింపక నిల్చె, నిల్చినన్. 414

తే. చేత నైనంత యత్నమ్ము చేసి విసివి, తనదు పరిచారకులచేఁ గతమ్ము దెలియ
నెంచి పంపుడు నవ్వార లేగి విన్న,వించి రల రావణునితోడ వినతు లగుచు. 415

వ. మహారాజా ! యేదో యొక తెల్లనికొండయు, దానియందు విలక్షణమైన యొక
కోటయుఁ గనంబడీయె, దానియెత్తు మిగుల నతీతప్రపంచకంబగుట నింతయంత
యని వచింప శక్యము గాదు నావుడు, రావణుండు పుష్పకంబుతో భూమికి డిగి
యాకోటద్వారంబుకడ కరుగుటయు. 416

ఉ. అచ్చట నొక్క వానరుఁ డహర్పతి తేజుఁడు దండ మొక్కఁ డ
త్యుచ్చము నూతఁ జేసికొని యొండొకహాలికు భాతి పూర్తిగా
నచ్చుపడంగఁ గన్పడిన నాతనివైఖరిఁ జూచి రావణుం
డెచ్చగ నవ్వుపుట్ట "హిహిహీ" యని నవ్వి వచించె నీగతిన్ 417

చ. ఎవఁడవు నీవు? గడ్డమున కేటికి దండముఁ బోటు వెట్టి తిం
దెవరు వసింత్రు పుష్పక మదేమిటి కిక్కడ నాఁగె నన్ను నీ
వెవరొ యెఱుంగవో? జగములెల్ల జయించిన రావణుండ, నీ
సనిధమునందుఁ బుష్పకము చట్టన నాఁగె నదేమి హేతువో. 418

క. కదలదు మెదలదు మంత్రం, బెదియేనియుఁ దగిలినట్టు లిక్కడ నాఁగెన్
విదితంబ నాదు శౌర్యం, బిది నా కవమాన మెట్టు లియ్యది సైతున్. 419

క. రావణువిమానముఁ టా? దే,వావళి కద్దానిఁ జూడ నడలుఁ టా? యవురా!
యీవిషయంబున నాఁగుట, కీ వెఱుఁగుదు వేని సుంత హేతువు చెపుమా. 420

వ. నావుడు నవ్వానరాకారుండు నీవు శివభక్తుండ వగుటంజేసి కల తెఱంగు వాక్రు
చ్చెద, నేను నందికేశ్వరుండ సదాశివునకు నమ్మినబంట నని యెఱుంగుము, వల
యాకారమ్మున నున్న యీ వరణమ్మున 'మత్ప్రభువులు పార్వతీపరమేశ్వరులు
విహరించుచున్నవారు. ఇయ్యది తాత్కాలిక వానరుండనగు నాతోఁకవలన నేర్ప
డిన సాలంబు, నీకకాదెవ్వరికిని నభేద్యంబు, నలంఘ్యమ్మునని యెఱుంగునది,
మఱియొక్కటి వినుము. 421

—. నందికేశ్వరుఁడు రావణుని శపించుట .—

చ. నగితివి నీవు నన్నుఁ గని; నాకతనం జెడు నీదులంక, నీ
కగును బరాభవంబు; కులమంతయు వానరజాతిచేఁ జెడున్
బొగరునకున్ ఫల మ్మిదియ పొమ్మన రావణుఁ డాముకల్మి లె
క్కగొనక కొండనెత్తుటకుఁగా బ్రియతించెను బాహువింశతిన్. 422

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. చేతుల నిర్వదింట శశిశేఖరుకొండ పెకల్చునంత నా
శీతగిరీంద్రపుత్రి శివుఁ జిత్తము తత్తఱమంది బిగ్గగాఁ
గాతర కౌఁగిలించి గిరికంపిత మాటకు హేతు వేమనన్
నాతికి శంకరుం డను విన న్మన మేని వచింతుఁ బ్రేయసీ! 423

చ. ఎఱుఁగుదు రావణున్; మిగుల దృప్తుఁడు వాఁ; డిపు డిగ్గిరీంద్రమున్
గరములచేఁ బెకల్చుటకుఁగాఁ బ్రయతించుటచేఁ జలించుఁ ద
త్తఱపడఁబోకు మోతరుణి! దాని నడంచెదఁ జూడుమంచు శం
కరుఁ డదిమెన్ బదాంగుళిని గట్టిగ దైత్యవిభుండు క్రుంగఁగన్. 424

ఆ. కదలలేఁడు మెదలఁగాలేఁడు కప్పచం, దమున నిఱికికొనియె దైత్యవిభుఁడు
కొండక్రిందనుండి కొనియాడఁ దొడఁగె న,మకముఁ జమకమును గ్రమముగఁ జదివి.

ఉ. వేద మశేషమున్ జదివి విజ్ఞతఁ గాంచినప్రోడయాట న
య్యాదిమపూరుషున్ గిరిశు నాగమసూక్తుల సన్నుతింప నా
హ్లాదముఁ జెంది శంకరుఁ డహార్యభరం బఱ వ్రేలు దీసె నా
మోద మెలర్ప రావణుఁడు వోయెను వచ్చినత్రోవ వెంబడిన్. 426

ఆ. కలుగుఁగాక కొన్నికర్జమ్ములఁ బరాభ,వంబు జిష్ణు వంత వనటఁ గుంది
ఉద్యమంబు మాను టొప్పదటంచు రా,వణుఁడు తిరుగు జయము వడయుపొంటె.

తే. కార్తవీర్యార్జునునితోడఁ గయ్యమునకు, నేగినప్డు పరాభవం బింతకన్న
మిన్నగా సంభవించె నామీఁద వాలి, వలనఁగూడఁ బరాభవప్రాప్తి దొడరె.

క. నరవానరులన్ దక్కఁ ని, తరులవలనఁ జావు లే దతని కట్లగుటన్
జరియించె మూఁడు లోకము, లరి వెట్టిరి యెట్టివీరు లల దైత్యునకున్. 429

ఉ. అచ్చరమచ్చెకంటుల యొయ్యారము లారయుచున్ జగమ్ములం
దెచ్చట నడ్డులేమిఁ దన యేల్బడి దిక్పతు లొప్పి లోపలన్
మచ్చరమున్నఁ బైకి నణుమాత్రముఁ గన్పడనీక గొల్వ స
ర్వోచ్చము గాఁగ రావణుఁడు యుద్ధవిశారదుఁ డేలె లోకముల్ 430

ఆ. అందగత్తె యెచట నగుపడ్డ నద్దాని, బొందుదాఁక నిద్రఁబోఁడు వాఁడు
బలము గల్గువాఁడు ప్రభుఁ డట్టిఁడైనచో, బ్రదుక శక్యమగునె? ప్రజల కెందు.

చ. జనకుఁడు జన్నమున్ సలుపుశాల జనించెను సీత నాఁగ న
వ్వనరుహగేహ, యాపెచెలువం బనవద్యము విన్నదాది దై
త్యునకు మనంబువోయె నలతొయ్యాలిపై, శివభక్తుఁ డౌట ని
మ్మనుచు విదేహుఁగోర నతఁ డంకిలిఁ జెప్పెఁ బురారిచాపమున్, 432

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

క. పురహరు చాపంబెత్తుట, భరమగుట మెఱింగి యట్టిపనికిఁ జొరక ము
ష్కరుఁడు యతించుచునుండెం, "జుర" ధాత్వర్థం బొనర్ప సురవైరి పార్థన్. 433

క. జరిగెనటు కొంతకాలము, పరిణయమయ్యెన్ విదేహభవ కటుపై నా
వరవర్ణిని రామునితోఁ, నరణ్యమున కేగె నసుర హరియించె నటన్. 434

క. హరియించి యబ్ధిమధ్యన్, వఱలెడి తనలంకయందు వామేక్షణ ము
ష్కరుఁ డల్ల దైత్యుఁ డుంచెన్, నరుఁ డేగతినేగు జలధి నడుమకుఁ బెలుచన్. 435

మ. శివుకోదండము ద్రుంచుఁగాక, మునులం జీకాకు గావించు దు
ర్వ్యవసాయాత్మిక తాటకం దునుముఁగా, కల్లంత నే పోక భా
ర్గవరామున్ విజయించుఁగాక, యలలంకాపట్టణంబేగి యె
ట్లు విదారింపఁగలాఁడు రాముఁడు నిశాటున్ రావణున్ దుర్మదున్. 436

చ. మొదల సురల్ సురారిభయమున్ బడలేమని కుయ్యివెట్టు న
య్యదన రమేశ్వరుండు సురలందఱు కోఁతులుగా జనించి మీ
ర్కదనమునందుఁ దోడుపడఁగా వధియింపఁ గలాఁడ సోఁకు నే
నిదె నరజన్మ మూని యను పెల్లరు మీర లెఱింగినట్టిదే. 437

తే. నందికేశుఁడు నాఁడు వానరునిరూప, మంది తనతోఁక కోటగా నలవరించి
ద్వారమున నున్నయప్డు శాపం బొసంగెఁ,గాదె పౌలస్త్యునకు నది కారణముగ.

క. శివుని యపరావతారం, బవునందీశ్వరుఁడు హనుమయై జనియించెన్
బవరమున రావణాసురు, ని వధింప న్వశమె? రామునికి నటుగామిన్. 439

క. శతయోజనములవారిధి, నతిలఘుగతి గోష్పదంబున నట్టులు దాఁటెన్
మతిమంతుఁడు హనుమంతుఁడు, క్షితిసుత గలచోటు దెల్పె శ్రీరామునకున్.

క. రామునకుఁ గీర్తి దెచ్చుట, కై మానెంగాక హనుమ యలరావణుఁ దా
నే మట్టువెట్టఁగలఁ డని, రామాయణవేత్త లెఱుఁగరా? వచియింపన్. 441

క. సుర లెందఱేని జనియింతురుగా కటు వానరులయి ధూర్వహుఁడు పరా
త్పరునంశ మాంజనేయుఁడు, శరధిం దరియింపఁజేని నడి యెటు తెలియన్. 442

వ. అదియునుంగాక రేపు రామరావణయుద్ధమగు ననఁగాఁ దత్పూర్వదినంబునాఁటి
గండమ్ముఁ దప్పించి రామలక్ష్మణులఁ గాపాడిన మహనీయుం డెవ్వండు, హను
మంతుండ కదా ? యనుటయు మునులు. 443

క. ఆగండమ్మది యెట్టిది,యో? గాడుపుఁగొడుకుకతన నొగిఁ దప్పుట యె
ట్లో? గూర్మి యెసక మెసఁగన్, యోగీంద్ర! వచింపు వినెద మొప్పుగ మాకున్.

వ. నావుడు సూతుం డిట్లు వక్కాణించె, మహాత్ములారా! వినుండు. 444

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

క. ఐరావణమదధారా, వారణబాహాబలైకవర్ధిష్ణుమహో
దారపరితాపుఁ డలరున్, మైరావణదైత్యనిభుఁ డమందుం డనిలో. 446

—• మైరావణుండు మాయచే రామలక్ష్మణుల హరించుట •—

వ. స్కంధావారమ్మునం దాంజనేయుండు దనవాలంబు పెంచి తత్పరిధియందుఁ బరితిరాత్రియు రామలక్ష్మణులు నిద్రించుతఱి జాగరూకుండై కాపాడుచుండు, రావణునివరిధానమితుండు మైరావణుం డెట్లేని తనమాయాబలంబున దాశరథుల వధింపందలఁచి యందులకుఁ దగిన మాయావుల భృత్యుల నియోగించుటయు వాండ్రు చనుదెంచి యాంజనేయవాలకల్పితంబగు సాలంబు దుర్భేదంబగుటచే లోనికిం జొరఁ దెరువులేమి వాండ్రిలో విభీషణునిరూపున నొక్కరక్కసుం డరుదెంచి మరుత్సూనునకు నత్యంతమ్ము మంతనం బుపదేశించు నాఁడునుం బోలె నిట్లనియె. 447

తే. చెప్ప నక్కఱ లేదు మాయప్ప! నీకు, మాయరక్కసులకు నీవు మారకుఁడవు
కాని యెపుడేమిమూఁడునో! కన్ను గలిగి, చూచుచుండంగవలెఁజుమీ? శూరవరుల.

క. అని బోధచేసి చన వుం, డినకతమున రాముఁ దమ్మునిన్ లక్ష్మణుఁ గ
న్గొన నడ్డులేని వాఁడగు, టను లోనికిఁ జనియెఁ దాఁ దటాలునఁ బిదపన్. 449

వ. గాఢనిద్రలోనున్న రామలక్ష్మణులఁ దన మాయాబలకల్పితంబగు నొకపేటికయం దిమిడ్చి యవ్వలనున్న రక్కసులకుఁ బదిలంబుగ నందిచ్చుటయు వారలు పాతాళమ్మునకుఁ గొనిపోయి మైరావణున కొప్పఁజెప్పిరి. విభీషణాకారమ్మున వచ్చిన మాయావి యారూపమ్మునన మెల్లఁగా నరిఁగె. మఱియుఁ గొంచెము సేవునకు విభీషణుం డరుదెంచి రామలక్ష్మణులు జాగ్రత్తసుమీ! యని హెచ్చరించుటయు మారుతి కనుమానము పుట్టె. 450

ఉ. ఇప్పుడకాదె? వచ్చితివి హెచ్చరికం బొనరించి యేగి తే
మప్ప! క్షణమ్ములో మరల నాగతిచేసితి వెన్నఁడిట్టు రా
వొప్పరికింపఁ గాచికొనియుంటిని గంటికి ఱెప్పరీతి నేఁ;
నిప్పగిదిన్ బొరింబొరిగ నీనిసి వచ్చుకతం బెదొకదా! 451

వ. నావుడు విభీషణుండు నేఁడేదియో ప్రమాదంబు వాటిల్లంబోలునని సంభావించుండై చయ్యన లోనికింజని రామలక్ష్మణు లందుఁ గనరామికి దుఃఖితుండై క్రమ్మఱ వచ్చి యచ్చెరుపాటుతో. 452

మ. హనుమా! యెంతప్రమాద మిప్పటిలె మాయాకోవిదుల్ రక్కసుల్
నిను వంచించిరి నాదురూపమున; నిన్నిద్రింబు నీరక్ష, దు

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ర్జన మూర్ధన్యులు రక్కసుల్, తుదకు రంధ్రిమ్మం బ్రికల్పించి శే
మనుకొన్నట్ట మఱియేమి లాభ, మెటు లీ యత్యాహితం బాగుటల్. 453

వ. ఇఁక నిప్పు డేమనుకొన్నను గతజలసేతుబంధనంబ కాని ప్రయోజనకారి కాఁబోదు. ఈ కృత్యంబు పాతాళాధిపతి మైరావణునిదే కాని యన్యంబు గాదని వెండియు. 454

చ. చరచర నీవు పోవలె నిశానమయుం బదివోక మున్న దు
ర్భర మలచోటి కేగుటకుఁ జాలినవాఁడవు నీవ దానికిన్
దెరు వొకఁడుండె నా కెఱుక, దెల్పెదఁ బోదము రమ్మటంచు స
త్వరము గ వెంటఁబెట్టుకొని తాఁ జనె రావణుతమ్ముఁడమ్మెయిన్. 455

వ. అట్లు తీసికొని చని మానససరస్సుంబోని సరస్సును నందలి యొక సువిశాలమ్మగు పద్మంబును జూపి వెండియు. 456

క. ఈపద్మనాళరంధ్రము, నాపాయమ్ముగను జొచ్చి నవయక చనుచో
నాపురమగుపడు దైత్యుం, డేపురమునఁ గాపురమ్ము నెల్లపు డుండున్. 457

వ. అని యుపదేశించుటయు మరుత్సూనుండు వైళమ్మ తన్నాళవీథి నతిసూక్ష్మాకారుండై పాతాళమ్ము చొచ్చె. 458

క. గతమందు సీత వెదకిన, మతిమంతుఁడు హనుమ వెదకె మాటికి సీతా
పతి సూర్మిళాపతిని దు, ర్మతి రక్కసుఁ డుంచుచోటు మర్మ మెఱుఁగమిన్. 459

క. అఱిమఱి గుళ్ళున్ మఱి గో, పురములు మఠములును నంతిపురములు రచ్చల్
చొరరానిచోటు లెల్లను, మరుత్సుతుఁడు వెదకఁ దొడఁగె మఱిమఱి మఱియున్.

వ. ఇఁక నక్కడ రామలక్ష్మణుల నొక కాళికాదేవాలయమ్మున భద్రపఱచునంత వారలు మేలుకాంచి యచ్చెరువడుచు. 461

క. ఎచ్చట నిద్రించితి మెటు, లిచ్చటి కే తెంచితిమి యిదేటి విచిత్రం
బచ్చుపడె నెవ్వఁడేగతి, నిచ్చటికిం దెచ్చెఁ దెలియ నెట్లొనఁగూడున్. 462

వ. ఇట్లు విచారించుచుండిరి. ఆంజనేయుండు రామలక్ష్మణుల నన్వేషించు నెడల మొట్టమొదటన ద్వారపాలకుం డడ్డమై. 463

—॰ ఆంజనేయ మత్స్యవల్లభుల యుద్ధము ॰—

చ. ఎవఁడవురోరి? కోఁతివలెనే గనుపట్టెదు చెయ్యువెన్న మా
నవుఁ డనిపించు నిప్పురమునం గల దేవని నీకు ద్వారమం
దవనము సేయు న గ్గనియు నావలికి న్ననుఁ గాదటం చెటుల్
జవమునఁ బోఁదలంచెదవు? సాహస మింతటి దెట్లు నీ కరే? 464

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. ఇట్లు త్రోవ కడ్డంబై వెనుకకు మరల్పఁ గడంగు మత్స్యవల్లభు నాత్మోద్భవుం డని యెఱుంగక ప్రళయకాలకాలహస్తస్తంభగు దండంబుం బురుడించు బాహుదండం బెత్తి ప్రహరించుటయు నతం డుగ్రభంగి మహోగ్రుండై తలపడియె నిట్లిరువురును సంకులంబుగ ముష్టియుద్ధం బొనర్చునెడ మత్స్యవల్లభుతల్లి కామరూపిణి చారులవలన విని యయ్యెడ కరుదెంచి రథ్యాదీపంబుల కాంతివలన నాతఁడు తన మనోహరుండగు నాంజనేయుం డని నిశ్చయించి కొమరుం జేరం జీరి మంతనమ్ముగ నిట్లనియె. 465

మ. తనయా! యీబలియుండు నీజనకుఁ డుద్యద్ధైర్యసారుండు దు
ర్జనమూర్ధన్యనిహంత ధన్యజనమూర్ధన్యుండు గణ్యుండు నీ
కు నవధ్యుం డెఱుఁగంగఁ జెప్పితి నిదే కోపంబు ప్రాపింప కొ
య్యన క్రముక్కుం జనుఁ దప్పుఁ జేసినటు లయ్యార్యు న్నుతింపం జనున్. 466

వ. అని హనుమంతు దిక్కు మొగంబై. 467

చ. కొమరునిమీఁదఁ గూడునొకో కోపము మారుతపుత్ర! బాహుయు
ద్ధమునకు నిన్ను డీకొను నుదారు లటంచు జగానఁ గల్గిరే?
కొమరుఁడుగాన సిద్ధపడెఁ గూరిమి చూపు మనుగ్రహించి యు
ద్ధము విరమింపు మిప్పటికి ధన్యత గల్గెను వీరమాతకున్. 468

తే. వీరపత్ని నిందనుకను వీరమాత, నైతి నేఁటికి ధన్యత్వ మింతకన్న
నేమికావలె సాధ్వియా నింతి కింత, మాత్రమే కోరఁ దగ్గది జైత్రతేజ. 469

ఉ. నావుడు నాంజనేయుఁడు మనంబున నేవము పుట్టి యిస్సిరో!
భావజుచెయ్వు లేనెఱుఁగ భామరో! అస్ఖలితుండ నాకు నె
ట్లీవు, కళత్రమాతఁ డెటుఁ లీనరవర్ణి కపత్య, మేటికీ
రోవెలఁదుల్ వచించు నుడి రోయక నే విని సైఁప నేర్చెదన్. 470

వ. పదంపడి గర్హించుచు మత్స్యవల్లభుఁడు తల్లిదిక్కు మొగంబై, 471

ఉ. కోఁతి యితండు వీని కెటు కొడ్కతఁ డంబరో? యేరు విన్న ని
స్సీ! తగదంచు నవ్వారి ప్రసిద్ధపరాక్రమశాలినైన నా
చేత వధింపఁగాఁబడుట సిద్ధము వీనికిఁ జావు మూఁడె నేఁ
డోతలి! యద్దురాకు, మిది యుద్ధము, నాతికి బాఁతె వచ్చుటల్. 472

వ. నావుడు నప్పరమపతివ్రతాశిరోమణి యిట్లను, 473

చ. ఎఱుఁగరు మీర లిర్వురును, నీచరితంబు మదేకవేద్య; మో
చిరతర బ్రహ్మచారి! యొక స్వేదపుబొట్టు సముద్రమందు నాఁ

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

డఱిముఱి నీవు దాఁటునెడ నంగమునుండి పడన్ గ్రసించి దు
ర్భరు సుతుఁ గంటి వెంటనె పరంతపు, నెవ్వ రెఱుంగ రీకథన్. 474

వ. అని కొమరుని కేలు వట్టికొని. 475

క. మ్రొక్కుము తండ్రికిఁ బిమ్మటఁ, దక్కినయది చూడనచ్చుఁ ద్వరపడు మనఁ బెం
పెక్కిన భక్తిని గొమరుఁడు, మ్రొక్కన్ దీవించెఁ దండ్రి ముదమొదఁ గదురన్.

వ. ఇట్లు తండ్రికొడుకులకు వైరం బుడిగించి యాసాధ్వి హనుమంతుం గాంచి మ్రొక్కి వినయవినమితాంగియై యిట్లనియె. 477

క. నే నొక్క దైత్యవనితను, మీనంబగు మంచు శాప మీ నొకఋషి య
ట్లైన నీరధి నుండు నెడన్, మానుగ సీతోడ సంగమము ప్రాపించెన్. 478

తే. ఇపుడు మరల నీదర్శన మిచటఁ గలిగె, నేదియో కార్యముఁడక యిటకు రాక
సంభవింపదు రామలక్ష్మణుల కిపుడు, సంగరపుఁదఱి యేమయ్యె సంగరంబు? 479

వ. వినవలతు నావుడు హనుమంతుండు. 480

ఉ. కంటికి ఱెప్పనై యెపుడుఁ గాచెద దాశరథిద్వయంబు వా
ల్గంటిరొ! రేయివేళ; నటు గాచుటచే సుఖనిద్రఁ గాంతు రా
దంటలు, నేఁటిరాత్రి యొకదైత్యుఁడు వంచనకల్మి వారి నే
వెంటనొ నన్నుఁ బాపె నిట వచ్చుట చెప్పె విభీషణుం డొగిన్. 481

వ. అక్కతమ్మునం జేసి తదుపదిష్టమార్గమ్మున నిటకు వారల నన్వేషింప వచ్చితి, నాకు వార లెక్కడ నున్నదియు సుంత తెలిసినచో. 482

ఉ. ముప్పది మూఁడుకోటుల సమూహము దేవత లేగుదెంచినన్
దప్పక వారిఁ దోలి యల దాశరథిద్వితయంబుఁ దెత్తు నీ
విప్పుడు చేయఁ దగ్గ దిదియే చపలాక్షిరొ! దైత్యమాయచే
ముప్పది మూఁడె నాదుబలముం జలముల్ మఱి యేమి చేసెదన్. 483

వ. నావుడు మంతనమ్మున నద్దనుజాంగన కల తెఱంగు వచించుటయు నాంజనేయుండు.

తే. కాళికాసేవకై నీటికడవఁ గొనుచు, నేగు పరిచారికాజట నెనఁగుపుష్ప
మందు మూఁగెడి తుమ్మెద లందు నొక్క, తుమ్మెదయి చొచ్చెఁ గాళిగేహమ్ముఁ బెలుచ.

వ. అట్లు చొచ్చి కాళీమహాదేవికి బలి యిచ్చుతలఁపుతో నాయంబికకుఁ బశ్చాద్భాగంబున రామలక్ష్మణుల డాఁచిన పేటికం దెఱచి చూచిన నందు నిరాయుధులును ధైర్యమాత్రసహాయులును నగు దాశరథులు ప్రత్యక్షంబగుటయుఁ బరమానందంబున నోలలాడి యాంజనేయుండు. 486

క. నను మోసపుచ్చి మిముఁ దెచ్చిన దైత్యునిఁ గాళికిఁ బలి చేయుదు నిదె గ
న్గొను రామచంద్ర! యన దీవన లిడె రాముండు, పొంగె వనచరవరుఁడున్. 487

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తే. అంత వేకువజామున నరుగుదెంచె, నరబలి యిడంగ నలదైత్యనాయకుండు
కాళికాదేవిప్రోలనే గాలికొడుకు, డాఁగి కూర్చుండె నొకమెల్కఁలాగు లోఁగి.

హనుమంతుఁడు మైరావణుం జంపుట

క. మైరావణుండు సాక్షాత్కారపుమిత్తియొ యనంగఁ గరవాలకరా
ఘోరుపటుహస్తుఁడై యరు, దేరం గని హనుమ గఱచె దితిజుని కరముల్. 489

వ. అబ్బిలుకరూపున నున్న హనుమచే దష్టంబై యద్దనుజుం డిక్కడి కియ్యది రాఁగతం బేమి యని కరవాలంబు క్రిందడించి యోజించునంత నిజరూపమ్మున నవ్వానికరవాలమ్ము గైకొని మైరావణు శిరంబు బలివెట్టుటయు రుధిరంబు గర్భాలయంబెల్ల నిండి కాలువగట్టునంతఁ బ్రాకారాంతశ్చారులైన రక్కసు లిది తమ ఱేఁడు బలియిడిన రామలక్ష్మణులరక్తంబని యానందించిరి. అనంతరంబు హనుమంతుం డారాజపుత్రులతో నిర్భయంబుగ నలనిశాంతసమయంబున నవలికి నేగునడి గనిపెట్టమిం జేసి. 490

క. అనిలోఁ బని లేకయె వచ్చిన త్రోవను గీశనాథుసేనకడకుఁ జ
య్యనఁ జేరిరి,సంతోషంబున మునిఁగిరి వానరులు "నమోనమ" యనుచున్. 491

శా. ఆయీ గండము రామలక్ష్మణుల కయ్యార్యాసతీభర్త సు
శ్రీ యంశమ్మగు నాంజనేయుఁడెకదా? చేవన్నివారించె స
ద్ధేయుం డీతఁడు లేకయున్న నలశక్తుల్ గూలు సౌమిత్రి యా
ప్త్యాయంబుం గని యెట్లు తా బ్రతికెడిన్ వ్యాఖ్యాన మింతేటికిన్ 492

తే. ఆంజనేయావతారమం దట్లు హరుఁడు, నందికేశునిశాపమ్మునకు ఫలమ్ము
గలుగఁగాఁ జేసె నందికిఁ గాలకంధ, రున కభేదం బెఱుంగరే? మునులు మీరు. 493

మ. హరునంశం బను కారణమ్మునఁ గదా? యయ్యాంజనేయుల్ జగ
త్త్రయసం బొప్ప భజించు దాశరథి కత్యంతమ్ము భక్తుండు శం
కరు పూర్ణాంశము, బ్రహ్మచర్యమునకుం గాణాచి, రక్షస్తమో
హరుఁ డెవ్వాఁ డిల సాటి యాహనుమ కిందం దెంచు లోకత్రయిన్. 494

వ. ఇయ్యది యమ్మహేశ్వరు ననంతమ్ములగు లీలలయం దాంజనేయావతారలీల, దీని శ్రవణమననాదు లనంతశ్రేయోదాయకంబులని సూతుండు శౌనకాదులకు వచించె. అనంతరంబు మునులు సందేహాందోళితాంతరంగులై. 495

క. రాముఁడు రక్షస్స్వాముల, నేమియి నిర్జించె? విలయ మొప్పట్ల శివ
స్వామిదిగద? రుద్రునితో, నేమియు సంబంధ మించుకేనియు లేదే? 496

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

—॰ పరమేశ్వరుని సర్వాధిక్య కథనము ॰—

క. రామాయణములు పెక్కులు, గా మహిఁ గానంగఁబడెడిఁ గతలొకటి కొకం
జేమాత్రముఁ గలియవు త, త్సామాన్యము గుదురు టదియు సామాన్యంబే. 497

తే. భారతపు సంగరమ్మునఁ బార్థుచేతఁ, జంపఁబడి రెండవో మహాక్షత్త్రివరులు
గాని శివుఁడు శూలముగొని కసిమసంగి, నట్టివారలె వారెల్ల నందురు బుధులు. 498

తే. భారతముఁగూడ నందు కుపశ్రుతిగనె, పలుకుఁ గాని తదన్యథా పలుకదుగద!
ద్రోణపుత్త్రుఁ డక్షోహిణిఁ ద్రుంచుటయును, శివుకతమ్మున ననుట ప్రసిద్ధమ నిసి.

ఉ. రాముఁడుఁగూడ నట్టులె పరాక్రమధుర్యుఁడె యయ్యు నాఁటిసం
గ్రామమునందు రుద్రునిపరాక్రమ మూఁతగఁ జేసికొన్నయ
ట్లెమెటఁగాని మున్ను విన మేమునిదొ వచియించె సీత గా
రీమహిళాంశమం చదియుఁ దృప్తి ఘటింపదు మాకు నెమ్మెయిన్. 500

వ. మాకీ సందియమ్ము దీర్పవలయు నావుడు సూతుం డిట్లు వక్కాణింపఁ దొడంగె.

శా. త్రుంచెన్ రాముఁడు రావణాసురుని, రుద్రుం డయ్యెనిన్ దోడు గా
వించన్ లేదని యెట్లు చెప్పుట? మహావీరుండు *నాభస్వతుం
డెంచన్ రుద్రుఁడ కాఁడె? యాతఁ డట లేనేలేనిచో రావణున్
ద్రుంచన్నేర్చునె? రాముఁ; డీవిషయమున్ దోషజ్ఞు లూహింపరే. 502

క. హరుసత్త నెఱుఁగకే దా, శరథి శరధియొద్దనందు శంకరు భక్తి
స్ఫురణము పొంపిరివో సం, గరాంతమునఁ బూజ సల్పఁగాఁ గడఁగెడినే. 503

తే. బ్రహ్మహత్యానివృత్తికి రాముఁ డట్లు, సల్పి యుండునటన్నచో సత్యమ యగు
నదియుఁగూడ ఫలమ్మగు నన్యఫలము, లేదని వచింపఁగా జిహ్వ లేచు టెట్లు. 504

క. అదిగూడ మిథ్యయను కో, విదమానులు నంద్రుగాక విజ్ఞులు తాదృ
గ్గగనములు విశ్వసింతురె, యెదోగతిని బదము విఱుచు టేరికి హితమా? 505

ఉ. చక్కని రాజమార్గములు సంమలత్రోవల నీసడించు, స
మ్యక్కృతికర్త నాకుజు హృదంతరభావము మార్చి యర్థముల్
పెక్కురు పెక్కుభంగుల నవీనులు చెప్పిన లాభమేమి? యా
మిక్కిలికంటిదేవర సమిజ్జయ మిచ్చుట మిథ్య యెట్లగున్. 506

క. రామేశ్వరమును గాశియు, నీమహిఁ దీర్థములకెల్ల నెక్కుడు సాక్షా
ద్రామకృతమాటఁ గాశిక, యో మన్నించెదరు దీని, దుష్కల్పనమే? 507

*టిప్పణి :— నాభస్వతుండు = మరుత్సుతుండు, ఆంజనేయుఁడు.

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

చ. హరి హరునంశమా, హరిసదంశము రాముఁడు, రామనామ మా
హరుఁడు జపించుఁగా కదియు నాత్మసమన్విత మయ్యెడిం బరా
త్పరునెడ రామశబ్దమది తద్దయు శక్తము గాఁగ శబ్దసం
స్కరణ మెఱుంగువేత్తలు జగమ్మెఱుఁగన్ లిఖియింప లేదొకో? 508

తే. ఎవనియందు మానులు రమియింతు రతఁడు, రాముఁ డీశబ్దమదియుఁ బరాత్పరునికె
వాచకంబగు నాపేరు పంక్తిరథు న,పత్యమునకు వసిష్ఠుండు పరఁగఁ బెట్టె. 509

క. అది తారకమాటకుఁ గత, మిఁదియే దశరథు నపత్యమే యనుకొని కో
విదులు భ్రమింపరు పూర్వం, బిది పరవాచకమటంచు నెఱుఁగుందు మునుల్. 510

తే. నామకరణంబు సేయు సందర్భ మెఱుఁగు, వారు క్రొత్తశబ్దంబుల సేరి పెట్ట
రప్పటికె సిద్ధమైనట్టి యాహ్వాయము నె, పెట్టుచుందు రెఱుంగరే? విజ్ఞమతులు. 511

క. సంతానార్థి యగుచు శ్రీ,మంతుఁడు దశరథుఁడు శివునుమాపతి వేడన్
సంతు గలిగెఁ బేరిడె ధీ,మంతులు మీ రెఱుఁగుఁ డిది సమన్వయము మునుల్. 512

తే. సవ మొనర్చె ననుటకూడ సత్య మదియు, శివుఁ బరాత్పరు గుఱిచేసి చేసినదిను
కాదటన్నచో దక్షునికతకు దశర,థుండు లక్ష్యమ్ము గాక యెట్లుంగఁ గలఁడు?

క. పరమార్థం బెఱుఁగక కొం,దఱు తమకుం దోఁచినట్లు నానాగతులన్
విరచింతురు శంకల నల, పురాణముల నడుగ సకలమున్ దేలుఁగదా? 514

క. పదునెన్మిదింటిలోనం, బడి శంకరుఁ జెప్పు దీనిఁ బట్టియె పరునిన్
విదితముగఁ దెలియనగుఁ గొ, విదులకు సర్వమ్ము దెలియు విస్తరమేలా. 515

క. రామేశ్వరతీర్థం బడి, భూమిని గలయున్నినాళ్ళు భూతేశుని శ్రీ
రాముఁడు నిలుపుట తప్పద, యేమూఢ్కి రచింత్రుగాక యేయే వ్యాఖ్యల్. 516

తే. ఒకఁడె పరాత్పరుండనఁ జిక్కు లేదు, గాని పేళ్ళిడి యాధిక్యకల్పనంబు
సేయ నుంకించుపట్టున శివునకున్న, బలము లే దన్యులకుఁ జెప్పవలెనె యిదియు.

—• ఆంజనేయుఁడు శివాంశం బనుట •—

మ. నరుసారథ్యము పూని భారతసమిన్నాట్యంబు నాడించు శ్రీ
హరి సాక్షాదవతారమైన విభుఁడే యాసించి సాయంబు శం
కరు సాన్నిధ్యము క్రీడికిన్ గలగతిన్ గల్పించి యస్త్రమ్ము చే
కుఱఁజేసెన్ దనకర్జమందుఁ గొనఁడొక్కో? రాముఁ డూహింపుఁడీ. 518

ఉ. ఎన్నివిధమ్ములం గనిన నీశునిసాయము భారతంబునం
దున్నటులే రఘూద్వహున కున్నది, చక్క విమర్శఁ జేయ హె

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

చ్చున్న దటంచుఁ జెప్పనగు, యుద్ధపురంగమునందుఁ జాటుగా
నున్నటులాయె నం, డిచటనో? యటు గాదని చెప్ప నేటికిన్. 519

సీ. ఆంజనేయునివల్ల నాయె సుగ్రీవుతో, మైత్రి యన్మాటను మఱవరాదు
పదపడి వార్ధి గోష్పదముగా దాఁటిన, దాంజనేయుఁడెకదా? యది యటుండ
ససహాయుఁడై లంక యఖిలంబు వెదకిన, దెవ్వఁడు? జానకి నెవఁడు గాంచెఁ
గాంచి లంకను గాల్చి, "కని రమ్మటన్నఁ గాల్చి వచ్చె" ననియెడి వచనమునకు
తే. నెవఁడు కాణాచియై రాము నెఱుఁగనట్టి, పామరులుగూడఁ బూజించుస్వామియైజ
గంబు నెల్లెడ వెల్గు నా ఘనమహంబు, శివునిదే కాక మఱియు నిం కెవని దవని.

మ. అల బ్రహ్మాస్త్రము సైత మెవ్వని కశక్యమ్మైనటు ల్లేదొ వాఁ
డిలలో మారుతిఁదక్క నొడ్లు గలరే? యీశక్తి రుద్రాంశచేఁ
గలిగెన్ గాని తదన్యథా గలుగునే? తల్లంక వాలానలో
జ్జ్వలకీలన్ దగులంగఁ బెట్టు టది సాక్షాద్రుద్రు చైదంబకా? 521

క. వాలాగ్ని నాంజనేయుం, డాలంకన్ దగులఁబెట్టు టారయ నాకున్
ఫాలాగ్నిఁ బురత్రితయము, గాలుచు ఫాలాక్షుచెయిదిగాఁ గనుపట్టున్. 522

సీ. ప్రత్యేకముగఁ బది ఫాలాక్షుపాలయ్యె, నింక నెన్మిదిగదా? యిందు మిగిలె
నవి విష్ణు నాదిత్యు సంబిక నగ్నిని బ్రహ్మను గూరిచి పలుకుఁ గాని
యాపలుకుటగూడ హరునికిఁ గొండొక చోటిచ్చియే యని సూరివరులు
కనిపెట్టఁగలరు లేదనుకొంద మచ్యుతుఁ డభవుమిత్రుఁడు సూర్యుఁ డతనికన్ను
తే. ఆలు చండిక యగ్ని ఫాలాక్షి బ్రహ్మ, యభవు సర్గమ్మునకు నెల్ల నాదియగుటఁ
బెద్దకొడుకని చెప్పుట దద్దయుఁ దగుఁ, గావునఁ బురాణములు కాలగళు ధనంబు.

ఉ. అట్టి పురాణమూర్తి శివునందున రామున కున్న భక్తి, యా
దట్టుని యింటియాపెయెడఁ దద్దయు రామునకున్న భక్తి, య
ప్పట్టున గృష్ణదేవునకుఁ బాటిలు నిక్కపుభక్తి, మద్గురుం
డెట్టెటు చెప్పెనో? తెలియు నెల్లపురాణము లాకళించినన్. 524

తే. ఆంజనేయులు లేనిరామాయణంబు, కర్ణుఁ డుండని భారతకథయుఁ బోలెఁ
జప్పనగు సీతకును రామచంద్రునకును, బుత్రుఁడే యాంజనేయుండు పూజ్యతముఁడు.

ఉ. ఈతఁడు రుద్రునంశము మహేశ్వరుపౌరుష మర్ధమే, మరు
జ్జాతుఁడు పూర్ణపౌరుషుఁడు, చానమొగమ్ము నెఱుంగనట్టి వి
ఖ్యాతుఁడు వర్ణిశబ్దమునయందలియర్థ మితం డెఱుంగు స
ర్వాతిశయుండు రాముమరియాదను నిల్పె నెఱుంగుఁడీ ఋషుల్. 526

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

ఉ. పేరికిఁ గోఁతి, రావణుని పీఁచమణంప నటుల్ జనించెఁ, బ్ర
జ్ఞారుచిరుండు వ్యాకరణశాస్త్రమునందుఁ; గవీశ్వరుండె కా
దారయఁగాఁ గవీశ్వరుఁ, డహర్పతిశిష్యుఁడు, రాముశౌర్య మి
వ్వీరుకతమ్మున న్నెగడి విశ్రుతి కెక్కె దిగంతరమ్ములన్. 527

మ. కవితాశక్తిని మించు నాకుజుని; విజ్ఞత్వమ్మునం దన్ననో;
శివునే మించుఁ బరాక్రమమ్మునకు నాస్తిక్యంబె సాక్షాచ్ఛివుం
డవతారం బిటు లెత్తినాఁ డనుట తథ్యంబయ్యెఁ దత్తద్గుణ
పరిణతత్వమ్మున నాంజనేయునరి నా రాఁడల్ల భూతేశుఁడున్. 528

ఉ. ఈతనిసాయమే జయము నిచ్చెను రామున; కీతఁడేకదా!
సీతకుఁ బ్రాణము న్నిలిపె జీవిత మిట్టిది గానరాను స
ర్వాతిశయుండు నిస్సముఁడె యయ్యును గర్వ మెఱుంగఁ డిట్టివి
ఖ్యాతుని మూఁడుకాలములయందు మఱొక్కనిఁ జూడ మెన్నఁడున్. 529

క. తనకున్ మిత్రుఁడు నారా,యణుఁ డయ్యసఘాత్మునంశ మగురాముం డం
చును జేసె సాయమును న,య్యనలాత్ముం డెఱుఁగుఁడయ్య యనిలాత్మజుఁడై. 530

వ. నావుడు శౌనకాదులు సూతుం గాంచి. 531

క. శివుఁ డాంజనేయుఁడై రణ,భువి సాయముఁ జేసె రాజపుంగవునకు మా
ధవునంశమ్మగు రామున, కవితథ మీమాట పోలదన రెవ్వారున్. 532

క. ఆకారణమున శంభుఁడు, శ్రీకాంతునికన్నఁ గడు విశిష్టుఁడనికదా!
వాకొనఁగ వలయు నగుచో, శ్రీకంఠునివిల్లు విఱిచె శ్రీరాముఁ డెటుల్. 533

తే. శంకరుఁడు త్రిపురమ్ములు సంహరించు, నప్డు వాడినవిల్లది యట్టి సార
వంతమగు దాని విష్ణునియంశమైన, రాముఁ డలవోక విఱిచె బీరము రహింప.

ఆ. శివుఁడు హనుమయగుచుఁ జేయుసాయము నిక్క,మైనయట్లె హరుశరాసనంబు
విఱుచుటయును సూత! విశ్వసనీయమే, యగుఁగదా! సమన్వయం బదెట్లు? 535

వ. నావుడు సూతుండు మునులకిట్లను, ఆర్యులారా! యియ్యది సీత, 536

తే. ఆటవస్తువులం దొకయాటవస్తు,వుగను గైకొనునట్టిదంచుఁగద? విందు
మక్కతమ్మున దాని సారాంశమెల్ల, సురిఁగియుండుట తెల్లమై యరయ నగును.

క. ప్రీతగిలి బెండువడియెఁ బు,రాతనుచాపంబు దాసి రాముఁడె కాదే
స్ఫీతబలుఁ డెక్కువెట్టిన, పీతబలం బగుచు నిల్లె విఱిగెడిదె నుఁడీ. 538

చ. ఇతరులు శర్వుచాప మనుహేతువునన్ భయమంది ముట్టఁగా
జతన మొనర్పఁ బోరనుటె సత్యము రాముఁడు పీరవాళ్ళి వి

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

శ్రుతబలుఁ డెక్కుపెట్టుటకుఁ జూచెనో? బాణము గూర్పఁజూచెనో?
సితిగళుప్రాతచాప మది చేవకుఁ దక్కి చివుక్కునె న్వెసన్. 539

ఆ. కవులు దానిఁ బెద్దగాఁ జేసి చిలవలుఁ, బలవ లతికి కృతులు వ్రాసినారు
అంతమాత్ర శివునియాధిక్యమునకు లోపంబుగలుగఁబోదు వాస్తవముగ. 540

తే. కొంద ఱిట్లు వాదించుటగూడఁ గలదు,గాని యది పూర్వపక్షోక్తిగా లిఖించి
రెఱుఁగుఁ డెంతటి బలశాలియేని కవులు, రావణునిగూర్చి యేరీతి వ్రాసినారొ.

క. తుదివిజయం బెవ్వరిదో, యది సర్వము నిర్వహించి యాశ్రయమునకుం
బొదలించు మేల్మికీరితి, నిదియె విమర్శింపఁ దేలు నేకతలందున్. 542

క. మతి చెడి పరనారీసం, గతికిం బాల్పడుకతానఁ గడుఁ దేలికయై
హతమాయెఁ గాక రావణుఁ, జతుర్దశభువనము లెదురఁ జాలునె యొంటన్. 543

వ. రావణునింగూర్చి *మహాతపస్వియని నిరసూయుం డాంజనేయుండే వచించె. 544

తే. దుర్గుణము లున్న శూరుల దోర్బలమ్ము, వన్నెకెక్కదు కర్ణునివంటిజోదు
తుదకు నేమయ్యె నతఁడు పార్థునికి దీటు, గాకపోవుట కొండున్నె? కారణంబు. 545

వ. కర్ణుం డెన్నియో సుగుణంబులు గలవాఁడే యయ్యు దుర్యోధనునికి బాసటయై
యతఁ డొనర్చుకుచేష్ట లనుమతించుటంజేసి విజ్ఞలోకమ్మున కతనియెడ ద్వేషం
బుదయించి యతని గుణవత్తను బయటికి రానీయనియట్లె, రామునిగుణవత్త కట్టి
ప్రతిబంధక సామగ్రియు లేమింజేసి స్వతస్సిద్ధపరాక్రమాదిగుణములు శతశస్సహ
స్రశఃప్రథితమ్ములై సర్వోన్నతత్వసంపాదకంబులయ్యె నను నది సారాంశమని
సూతుండు శౌనకాదులకు వక్కాణించి వెండియు. 546

క. రామానుగ్రహలీల స, దా మోదకరంబు దీని నాలించినవా
రేమి పఠించెడి వారలు, నేమి సకలమైన సిరుల నెనయుదురు ధారిన్. 547

వ. ఇట్లు నొడువు సూతుని శౌనకాదులు బహువిధంబుల నుతించి పూజించిరి.
మరల నొక్కెడ శౌనకాదులు సూతుం గనుంగొని మహాత్మా! నష్టసంతానులగు
వారి కాదోషం బేవ్రతంబుకతన నివర్తించు నట్టివ్రతం బున్నచో దానిని వినఁ
గోరెద మనవుడు సూతుం డిట్లు చెప్పం దొడంగె. 548

భక్తేశ్వరవ్రతము

క. ఎఱుఁగుదు రేకద? దేవకి, పరిణయమునఁ గంసుఁడు కులపాంసనుఁ డాపెం
గరవాలమున వధింపం, ద్వరపడుకత, పిదప వినుఁ డనంతరచరితన్. 549

---

* వాల్మీకి రామాయణము సుందరకాండ చూ.

వ. వసుదేవుండు సత్యప్రతిజ్ఞుం డనువిశ్వాసమ్మునఁ గంసుండు దేవకిం జంపక యొప్పరికించెఁ బిమ్మట నేఁటేఁటం బొడమిన శిశువుల నొడలితడి యాఱకమున్న కంసునికి నర్పించుచుపూనికతో వసుదేవుం డుండునంతఁ బ్రథమగర్భంబు ధరించిన దేవకి యంతర్గతంబున. 550

క. సంతసమున్ గలిగించెడి, నింతులకున్ గర్భ మేను నింతి నయితిఁ గా
సంతయు గర్భము మదికిన్, సంతసము నొసంగ దిదియు జాఱుట లగ్గా. 551

తే. కంటఁ బడినపిదపఁ గంసుచేతికి నిచ్చి, యలనృశంసుసలుపు హననమునకుఁ
బాలుపఱచుకన్నఁ బరమదుఃఖం బొందు, గలదె? భ్రంశమగుట గడు హితంబు.

వ. ఇట్లు విచారించుచు, 553

ఉ. బంధు లొసంగు నూడిదలు పాయసముఖ్యము లేవిగాని యా
చందనగంధి ముట్టదు విచారపు హేతు వెఱుంగవార లే
మిం దలిరాకుబోణి నెలమిం దిను మంచు వచింప రిట్టు లే
గెం దొలిచూలుకాలము సఖీమణి, కుద్భవ మందెఁ బుత్రుఁడున్. 554

వ. వసుదేవుండు తా నొసర్చిన సమయమ్ము గణించి వెంటన తనవాల్గంటిని గొమరుం దనప్రతిజ్ఞానిర్వహణంబునకై కొనిపోవుటకై సమ్మతింపం జేయ నిట్లను. 555

మ. జలజాతేక్షణ! చావు పుట్టువులకున్ జ్ఞానుల్ పిచారంబు బి
ట్టైలమిన్ బొందరు, పుట్టు చావుకొఱకే యేర్పడ్డ దట్లే మృతిన్
జ్ఞులు జన్మించుటకే యటందు; రెపుడో గోల్పోవుప్రాణంబు నీ
లలితుం డిప్పుడ కోలుపోవుత వృథాలాంపట్య మిందేటికిన్. 556

క. ఎనిమిదవ గర్భ మెట్లుం, దునిమెడి, నీదుష్టు మనదుదుఃఖము వృథగాఁ
జనదు క్షమియింప దఘు మెవ్వని నది తాఁగట్టికుడుపు వగవఁగ నేలా. 557

క. తనప్రాణము రక్షించెడి, పనికై మనుజన్మఁ డెట్టి పాతకమైనం
బొనరించుఁ గంసుఁ డిప్డిం,దునకై యీనిసువుఁ జంపు దోస మెఱిఁగియున్. 558

వ. బాగుగ విచారించిన నీదోసం బంతయు నాకాశవాణిది గాని యతనిదిగాదు. 559

చ. అతని వినాశకాలమని యట్టిదియే యగుఁగాక ముందుగా
నతనికి నేల చెప్పవలె? నంబరవాణి, జగంబునందునన్
మృతులగు వారికెల్ల రకు మృత్యు విటుల్ ఘటియించు నంచు నీ
పె తెలుపుచున్నదే! యితనిఁ బేరిడి యిట్లు వచింపనేటికిన్. 560

వ. ఇందుల కేదియో మహత్తరంబగు కారణం బుండు నయ్యది మనకు గోచరంబు గాదు. 561

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

శా. కంసుం డెంత ప్రయత్నముం సలిపి డాఁగం బోయినం గాలుచే
హింసింపంబడు నీయపత్య మచటం హేతుత్వముం గాంచు మీ
మాంసింపం బనిలే దపత్యముల సమ్మాంసాది కర్పించి యా
శంసాపాత్రుఁడ నౌట భావికి శుభాశాస్థాన మా నుగ్మలీ. 562

తే. ఇపుడు వెనుదీయుచో మన కపయశం బ,టుండ నల్ల నృశంసుని మండిపాటు
కిర్వురము నాహుతిగఁ బోక యెట్లు తప్పుఁ, గాన నాలసింపక పసికందు నిమ్ము.

వ. ఇట్టు లనేకవిధంబుల నబ్బాలెంతరాలి కొప్పఁ జెప్పినను గడుపుతీపిచే నాపె నాపసి
కందు నీయనేరకున్న నెట్లో కైకొని కంసునికడకుఁ గొనిపోయి యొప్ప
గించుటయు నతండు వసుదేవుని సమయవాక్యపరిపాలనంబున కమందానంద
బును నత్యంతాశ్చర్యంబును బొంది రాక్షసస్వభావుండయ్యు నిట్లు యోజించె. 564

తే. ఎనిమిదవ గర్భమని యె మన్మృతికి హేతు,వంబర మ్మానిసువుఁ జంపి యఘము నపయ
శమును నేనేల కొనవలెఁ జంపవలయు, వానినే పట్టుపట్టి యప్పట్టునందు. 565

వ. అని కృతనిశ్చయుండై వసుదేవు నుద్దేశించి. 566

క. నీతనయుం బ్రీతనయా!, మాతకడకుఁ గొంచుఁ బొమ్ము మహనీయము నీ
చేతఃప్రవృత్తి నాకుం, బ్రీతింగలిగించె నిన్ను మెచ్చఁదరంబే! 567

తే. వీని నొక్కనినే కాదు వినుము వీని,తోడ నేస్వపసుతుల నేఁ దునుము వాఁడఁ
గాను బెంచికొనుండు మీసూనుల నల,యెనిమిదవవాని విషువక యే నధింతు. 568

వ. అని మగలనొసంగుటయు వసుదేవుండు సంతసించి నినువుం గొని బాలెంతరాలి
కిచ్చి గతంబు నొడువునంత నాపె యపారంబగు మోదంబు పొంగి పొరలఁ
గొండొకసేపు పారవశ్యంబున నేమియు ననక డిల్లవడి యుండెఁ బదంపడి వసు
దేవుండు. 569

తే. ఇప్పటికి నీదునన్న ప్రవృత్తి మనకుఁ, జాల ననుకూలమౌగ నుండె నోలతాంగి
యెప్పుడెటుమాఱునో యెఱుంగు టెట్టులవ్య, వస్థితమనస్కు లదయు యుభయద మయగు.

వ. కానిమ్ము యెన్నియో నేఁడులకుఁ బిదపఁగాని వీనివలసి భయము మన కుండదుగదా.
అప్పటి కేవి యెట్లు మాఱునో యెవ్వరి కెఱుక? నా సత్యపరివర్తనంబు నృశంసుం
డై నను నీయన్నను గొంత దయాళుఁడగువానిఁగ నొనర్చె. మనుజుం డెవ్వండు
గాని సర్వదా సత్యంబును వదలక వర్తించుట శ్రేయస్కరంబు. ఇదియే నేఁడు
నీకును నాకును నవశ్యము ననుభవింపవలసిన దుఃఖమ్మును వారించె. 571

క. సత్యంబువలన మనుజుఁడు, నుత్యుండగు మంచి తేజునుం గను నర్వా
న్నత్యస్థానంబగు నొక, సత్యముతోఁ దూఁగ వెన్ని సవనంబులు నబలా. 572

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. ఇట్లమందానందంబున నాదంపతులు సుఖంబుగ సంతానసౌఖ్యంబు ననుభవించుచుఁ
గొండొకకాలంబు హేలగాఁ గడపుచున్నంత. 573

—• నారదుఁడు కంసు నుద్బోధించుట •—

క. పని గట్టుక నారదుఁ డెం,దునకో కంసుఁ గననేగి దోస మెఱిఁగియున్
మునిజనమాన్యుం డిటు లా,తనికిఁ దుర్బోధ చేసెఁ దజ్ఞులు దెగడన్. 574

క. వినినాఁడవా! లేదో? నీ, పనిఁ బట్టం దలఁచి రలసుపర్వులు హరియే
జనియించెడినఁట? తగు శ్రద్ధను గైకొన వెట్లు ముప్పు దప్పెడి నీకున్. 575

తే. పురుషకారంబు ముఖ్యంబు పురుషకార, రహితుఁ డాపదపాలగు రాజనీతి
తెఱఁగెఱింగియు నీవింత తెలివిమాలి, యుంట నామది కాశ్చర్య మొదవఁ జేసె.

చ. అగునది కాక తీర దను టంత వివేకము గాదు, దైవమే
తగు నొనరింప సర్వమని తజ్ఞుఁ డుపేక్ష వహింపఁ డీ వెటో
పగతుర దేవకీసుతులఁ బల్వుర వీడఁ దలంచి తష్టమం
బగు నలయాపె గర్భమున కన్యలు తోడగుచో భరంబగున్. 577

క. మన మెట్లనుకొందుమొ యా,ట్లనె కార్యక్రమము నడుచుటయు నడువమియున్
బనుపడు జాగ్రత్తగ నెం,దును మనుజుఁడు వర్తిలమిని దోసఁగులు పొసఁగున్.

వ. శిశుహత్యాదోషంబని నీ వొప్పరికించుటకును నవకాశంబు లేదు. నీబావ వసు
దేవుం డీనిసువుల ప్రాణంబులు నీకిచ్చి తనభార్యను గ్రీతనుగా నొనరించుకతనఁ
దద్దోషం బాతనిది కాని నిన్నుఁ బ్రధానముగా సంక్రమింపదని వెండియు. 579

తే. ఎపుడు పుట్టిన శిశువుల నపుడె నీవు, మారణ మొనర్పుటయె వీలు మసలితేని
ముప్పు రావచ్చు నిది నీకుఁ జెప్పినాఁడ, నని వచించి నారదుఁ డేగె నంత వాఁడు.

వ. స్వతోదుర్మార్గుండును నిష్కరుణుండు నగుటంజేసి మున్ను వదలిన శిశువునే కాక
పదపడి జనించిన శిశువుల నైదుగురంగూడఁ బుట్టినతోడన వధించె, నిక్కతన
మహావిపదబ్ధిలో మునిఁగి సర్వదా పార్వతీపరమేశ్వరుల స్మరించు నాసాధ్వికిఁ
బార్వతి స్వప్నసాక్షాత్కారము ననుగ్రహించి యో దేవకీ! యిట్లేల విపన్న
రాలవై కృశించెదు? భక్తేశ్వరవ్రతం బను నొక్కవ్రతమ్ము గల దయ్యది సర్వ
విధమ్ములగు నాపత్తులను దొలంచు; నందును బ్రకృతము నిన్నలంచు వంధ్యాత్వ
దోషనివారణంబునకుఁ బెట్టిన పేరసి చెప్పి మఱియును. 581

ఆ. ఆవ్రతంబుమహిమ మబలరో! యిదిమిత్థ మనుచు నేమిచెప్ప నంతకుండు
నికటమునకు వచ్చి నే రాను బొమ్మన, భయముగదిరి పాఱు భటులతోడ. 582

వ. తొల్లి పాండ్యదేశాధీశ్వరుండు చంద్రపాండ్యుం డనువాఁడు తనభార్య కుముద్వతీ

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

సతితో సంతానార్థంబు తపం బొనర్ప నేనును మహేశ్వరుండును బ్రత్యక్షమై నీకు దీర్ఘాయుష్మంతుఁడు గాని కొడుకు గావలయునా? దీర్ఘసౌమంగళ్యము లేని కూఁతురు కావలయునా? యని యడుగ నాపుణ్యదంపతులు కొమరునే కోరికొనిరి. పదంపడి కుఱ్ఱనికి వివాహంబు జరిగినపిమ్మట భార్యాభర్త లేకశయ్యాగతులై నిదిరించుచుండఁగా జరిగిన విశేషంబు వినుము. 583

చ. యముఁ డరుదెంచి యాగృహముద్వారము తట్టుడు నానృపాల పు
త్రిమహిళ లేచి యెవ్వరని రోష మెలర్ప వచించునంత నే
జముఁడను నీదుభర్త యసుసంచయముం గొనవచ్చినాఁడ నా
యము నొగిఁ బొమ్ము పొమ్మనియె ద్వారము తీయక ధైర్యధుర్యయై. 584

వ. ఆపె కట్టి ధైర్యమునకుఁ గలకారణ మాపెతల్లి తనకూఁతున కిట్టివిపత్తు రాఁగల దని దైవజ్ఞులవలన విని వారివల్లనే భక్తేశ్వరవ్రతము తన్నివారకమనియు నెఱింగి పెండిలికి మున్న తా నీవ్రతం బొనర్చి తద్వ్రతమంత్రపూతంబు లగునక్షతలు కూఁతుశిరమ్మునం జల్లె, నది కారణంబుగాఁ దనకు వైధవ్యంబు రాదని యెఱుంగుకతన నాపెకు జముని ధిక్కరించునంతటి ధైర్యంబు గలిగె నని వెండియు. 585

క. తలుపుం దీయక రాట్పుత్రి, యలుకం గలిగించు మాట లాడుటకు జముం
డలిగి పదఘట్టనంబులఁ, దలుపు పగుల నడిచి చొచ్చెఁ దద్గేహంబున్. 586

ఆ. అట్లు సొచ్చునంత నావ్రతాక్షతలు ధరించు కారణమున నృపకుమారి
కండ యగుచు శూలి యహిరూపమునఁ గాలు, కాలుగఱచి చంపె క్షణములోన,

వ. పిమ్మటఁ జిత్రగుప్తుఁడు లోనగు జముని యాప్తులు పరమేశ్వరునిఁ బలువిధములఁ బ్రార్థించి సుప్రసన్నుం జేయ మరలఁ బరమేశ్వరుం డతని ప్రాణమ్ముల ననుగ్రహించి, యిది మొదలు నీవు భక్తేశ్వరవ్రతంబుతో నేలవలేశ లేశాంశము సంబంధ మున్నను వారల కకాలమృత్యుదోషంబులు గలిగింపక జాగ్రత్తగ నీయధికారమ్మునఁ బ్రవర్తించునది, యని యాజ్ఞ యిచ్చెఁ గావున భక్తేశ్వర వ్రతం బొనర్చితివేని నీకు సౌమంగల్యాభివృద్ధి యగుటయే కాక ప్రకృతంబు బాధించుచున్న వంధ్యాత్వదోషంబు గూడ నివర్తించు నని తద్వ్రతవిధానం బుపదేశించునంత దేవకి మేల్కొని తనభర్త కీయుదంతంబు వినిచిన నాయలఘుం డాపెచే యథోక్తంబుగ నావ్రతం బాచరింపఁ జేసె. 588

క. కాలముఁ గర్భము నొకనై, యాలలనకుఁ జూలు నెనిమిదవయది యొదవెన్
బాలుఁడు కృష్ణుఁడు వొడమెన్, శ్రీలలనాధవునియంశచేఁ గంసునకై. 589

క. వ్రత ముపదేశించిన పార్వతి నందుని సతి కడుపున బాలికయై పు
ట్టి తనదుమాయన్ గృష్ణుని, బ్రతికించెన్ గంసువలనిభయము నుడుపుచున్. 590

వ. ఆవ్రతవిధానంబుగూడ నిట సంగ్రహమ్ముగ వివరింతు నాలకింపుఁడు, శరత్కాలమ్మునఁ గార్తికపూర్ణిమనాఁ డీవ్రతంబు కర్తవ్యంబు, దీని నాచరింప నధికారిణులు స్త్రీలు, వ్రతము సేయ నుద్యమించుసాధ్వి ముందుగా భర్తయాజ్ఞను బడయవలయు, మంచిగంధముచే శివుఁ బసపుచే గౌరిని నిర్మించి యిసుకచే వృషభమ్మును నిర్మించి ధ్యానావాహనాదులచేఁ బూజింపవలయు, నాయీపూజ స్వగృహంబుననేని లేక దేవాలయంబుననేని చేసికొనవచ్చును మఱియును బదివేల రంధ్రములు గల వెదురుపాత్రము నల్లించి దాసని ముప్పదిమూఁడు బంగారు దారములతోఁ జుట్టి నానావిధములగు పిండివంటలు వండి వాని నావెదురు తట్టయందిడి మధ్య నొక దోసె నలంకరించి దానియందు నావునేతితో దీపము వెలిఁగించి వెదురుతట్టతోఁగూడ ముత్తైదువకు వాయన మొసంగవలయు నని మఱియును.

ఆ. ఈవ్రతమ్మునకును నితరవ్రతములకు, భేదమున్న యది మహోదయంబు
దాతయును బ్రతిగ్రహీతయు నుభయులుఁ గొందు రనుచుఁ జెప్ప నింపుమీఱ.

క. దేవకి యీవ్రతమునఁ జిర, *జీవితమున కిక్కయైన శిశువుం గనె లో
కావన మొనరిచె నాతఁడు, శ్రీవిష్ణునియంశ మగుచుఁ జెన్నలరారెన్. 593

క. భర్తేశ్వరవ్రతంబా, సక్తిన్ జదివినను విన్న జనులకుఁ దత్క
ల్పోక్త ప్రకారమున సు, వ్యక్తులు దీర్ఘాయువులును నగుదురు పుత్రుల్. 594

తే. ఐదువ తనమ్ము గోరెడి యతివలేమి, దీర్ఘజీవి సంతతిఁ గోరు తెఱవలేమి
గొడ్డుతనమును నెట్టెడి కొమ్మలేమి, యీవ్రతము చేసి ధన్యత్వ మొనయఁ గలరు.

చ. జనని వ్రతం బొనర్చి కద ? చల్లెను నక్షత లాత్మజాతపై ;
దినకరపుత్రుఁ డాపెకడ దీనుఁడు గావలసెన్ దదక్షత
ప్రణయముకల్మి; నింక నిది భక్తి మెయిన్ స్వయమాచరించు వా
రనయము సేవిపత్తులకు నంకక వర్ధిలు టేమి చిత్రమా. 596

తే. కలవువ్రతములురోజుకొక్కటివరుసను, నన్నియును భద్రముల నిచ్చునట్టివయగు
నందులోన భర్తేశ్వరునర్చనంబు, చెప్పి వేఱొక్క వ్రతమునుజెప్పఁగలదె.

ఉపమన్యుచరిత్రము

వ. మరలఁ బురాణశ్రవణ కుతూహలులకు శౌనకాదులకు సూతుండిట్లనియె. 1

క. శ్రీకృష్ణుఁడు కొమరులకై, శ్రీకంఠునిగూర్చి తపము చేసి కృతార్థుం
డై కాంతలతో సుఖమున్ గైకొను నా లీల వినుఁడు కథన మొనర్తున్. 2

* తచ్ఛ్రుత్వా దేవకీదేవీ చకార వ్రతముత్తమమ్। శివప్రసాదాద్దేవక్యా జాతోఽహం పాండవాగ్రజ॥ అని స్కాందమునందుఁగలదు. వ్రత చూడామణి, పాండవాగ్రజా! అముక్తాభరణ వ్రతము. చూ.

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

తే. తనకు రుక్మిణియందు నుదారమూర్తి, కలిగెఁ బ్రద్యుమ్నుఁడై మున్ను గరళకంఠు
కంటిమంటను గ్రాఁగిన కంజయశరుఁడు, పెరుఁగుచుండెఁ దల్లియుఁ దండ్రిగరువడఁగ.

తే. సవతి యానందమును జూచి సత్యభామ,
జాంబవతి, మిత్రవింద, లక్షణయు, మొదలు
గాఁ గలుగు భార్యలును వారుగాక తక్కు
గలుగు కాంత లసూయచేఁ గలఁక చెంది. 4

క. మంతనమునఁ గృష్ణునితో, సంతానము రుక్మిణికి నొసంగితి వేము
గాంతలమె! మాకు నుండదె, సంతుపయిం బ్రేమ యెరుసు సల్పుట తగునే? 5

—• శ్రీకృష్ణుని భార్యలు సంతానమునకై వేగిరించుట •—

క. దక్షిణ నాయకునకుఁ బద్మాక్షులు పలుమంది యుండుటది యుక్తమె తా
నీక్షింపవలయు నాతఁడు, పక్షాపక్షములు రానిపగిది సుముఖుఁడై. 6

క. ఒకకంట వెన్నయును వేఱొకకంటను, సున్నమైన నువిదలలోన
దికమకలు పుట్టునది యెంతకుఁ దేలేదపుడు చెడుఁగదా సుఖమనఘా! 7

తే. సకల మెఱిఁగిన నిన్ను బోఁటికి వచింపఁ, దగినబోటియునుండునే? దాఁపలేక
ఆత్మగతము నివేదింతు; మవల నీదు, చిత్తమును మాదుభాగ్యము చెప్పనేల! 8

వ. ఇట్లు లాయాప్రియురాండ్రు తమతమ మనోరథంబు సంతానవిషయకంబు నివే
దించుకొనుటయు శ్రీకృష్ణుండు. 9

క. సంతానమ్మేకాని యు, నంతాపరిపాలనాది కైశ్వర్యము దు
ర్దాంతము జ్ఞానము! కాని యొకింతయు శివుకరుణ లేక యెవ్వని కబ్బున్? 10

తే. కలుగుఁగాక సంతానము కలుగుమీఁద, దానికాయురాదికములు తారసించు
భాగ్య మభవునికరుణయే ప్రాపుగాఁగ, నున్న సంసారి సుఖములనొందఁగలుగు.

క. ఒకయింతి గనిన సంతా, నకదంబంబునకు వలయు నానా శ్రేయో
నికరము బోలెఁడువలయున్, సకియలు వేలున్న నాకు సౌఖ్యం బెట్టుల్. 12

ఉ. ఈశ్వరుఁగూర్చి ఘోరతప మే నొనరించెదఁగాక, నాకు వి
శ్వేశ్వరుఁ డింతమందికిని నింతులకుం గరుణించు సంతు త
చ్ఛశ్వదపత్యవైభవము శత్రుభయంకరమై ప్రతాపస
ప్తాశ్వుఁడు కృష్ణుఁ డన్న యశ మబ్బఁగఁ జేయునుగాక వీఁకమై. 13

క. బహుపుత్రులఁ గనవలెనని, బహుశ్రుతులు వల్కుచుదురు తపస్వులు సాక్షా
దిహపరములు రెండును సుఖ, బహుళము లగుఁ గానఁ దగు నపత్యము వలదే?

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

చ. ఇతరుల కేమిగాని నృపు లెందఱు కాంతలనో వరించుటల్
సుతబహుళత్వసిద్ధి కని సూరులు చెప్పుదు రొక్క తండ్రి క
న్సుతు లొకవేళ శత్రులగుచున్ గలహింతురుగాక అన్యు లు
ద్ధతిఁ దమపైకి వచ్చునెడ సందఱుఁగూడి యడంతు రవ్వారలన్. 15

క. బహుభార్యాకత్వము దు, ర్వహమే యగుఁగాక భూమిపాలురకు సుఖా
వహమే బహుభార్యాకుఁడ, నిహపరసుఖకరము సంతు నింకఁ బడయుదుర్. 16

క. శంకరు నారాధింతు శి, వంకరమగు సంతతిన్ బ్రపంచార్థ మ్మే
వంకయుఁ బొసఁగనిదాని స, లంకృతగేహమ్ముఁ గాంతు లక్షులకొలఁదిన్. 17

చ. అని యుపమన్యునాశ్రమమునందుఁ దపం బొనరింప నేగె మా
నినులయుపోద్బలమ్ము తనసిష్టకు దోహదమాచరింప; నం
చనఘుఁడు సూతుఁ డమ్మునుల కాదటఁ జెప్పుచునుండ వార లి
ట్లని రుపమన్యుఁ డెవ్వరు? మహామహుఁ డేమి? యతండు ధీవరా? 18

—॥ ఉపమన్యుని బాల్యదశ ॥—

తే. కృష్ణునంతటివాఁ డాశ్రయించుపాంటె, నెవనియాశ్రమమున కేగె నీశ్వరేశ్వ
రుండు తన్మౌని యెంతఘనుండొ? వినఁగ, వలయు నానతి మాకు నీవలయుననఘ?

ఉ. అనవుడు సూతుఁ డిట్టు లను నమ్మునిచిత్రచరిత్ర మెంతయే
నిని గల, దీశ్వరాంఘ్రియుగ నీరజ బంభరి తాంతరంగుఁ డ
మ్మునిజనమౌళి చిన్నతనమున్ దన మాతులగేహమందుఁ గ
డ్పెను దనతల్లితోడఁ గడు బీదకుటుంబమునందుఁ బుట్టుటన్ 19

తే. మాతులుండు వశిష్ఠుండు మౌనిమౌళి, తండ్రిచిన్నప్డు గతియించెఁ దల్లితనయుఁ
గొంచు నన్న వసిష్ఠుని గొల్చి కుట్ర, తోడ జీవించుచుండె నేగోడు లేక. 20

క. అనఘుఁడు వశిష్ఠ మౌనికి, ధనధాన్యములేమి, గోవితతి యేమి, శత
మ్మనుకూలురు సుతు లమ్మని, జనాధిపుం బోలఁ జాలు సన్మను లేరీ? 21

తే. చదువుసంద్దెలతో నెప్డు చాల ముచ్చ, టకు మనికిపట్టుగా నుండు సకలుపాత్ముఁ
డమ్మహాముని పేరు విన్నంత మాత్ర, నఘము పరుగిడుఁ బుణ్యమ్ము లనుసరించు.

క. ఉపమన్యుం డచ్చటనే, తపసియగు వసిష్ఠమౌని దయమైఁ బెంపన్
గృపణత లేశము లేక త, న పసితనము గడపెఁ దా జననితో నెలమిన్. 23

తే. ఇతని తల్లికిఁ బెత్తనం బిచ్చె నలవ, శిష్ఠుసోదరి కాపెపైఁ జెలిమి మెండు
గాఁగ వర్తిల్లెడి వసిష్ఠుగారిభార్య, యగునరుంధతి; వారియన్యోన్యమైత్రి. 24

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

వ. మిక్కిలి వర్ణనీయము, నాఁటికాలమ్మున బ్రాహ్మణుల యైశ్వర్యము చాల భాగము గోధనముం బట్టియుండెడిది. వశిష్ఠునకు నూర్వురు కొమరులు. 25

ఉ గోవులుకూడ నూటికిఁ గొంచెము తక్కువా? హెచ్చా? పాఁడికిఁ
దావలమల్ల యాశ్రమము స్థానము పంటకుఁ గూడ, నామహా
భావుని మేనయల్లుఁడు సభాజనపాత్రుఁడు మేనమామ భ
వ్యావసథమ్మునం బెరిఁగె నమ్మ స్వయమ్ముగఁ బ్రోవు చూడఁగన్. 26

ఉ. పెత్తన మాపెయే సలుపుఁ బేరి కరుంధతి యున్న నేమి ? త
త్సత్తనుబట్టి పాల్పెరుగుఁ దద్దయు మీఁగడ లోనుగాఁగ న
స్మత్తనయుండటంచు నుపమన్యున కెచ్చుగఁ బెట్టు మానిరా
ట్పుత్త్రికు లందుకున్ గినిసి పొచ్చె మొకం డొనరించి రమ్మొయిన్. 27

తే. చల్లఁ జేయని పూర్వమే మెల్లమెల్ల, దధిఘటమ్ముల మీఁగడఁ దడవి నూర్వు
రేమియు నెఱుంగనివిధాన నెటకొ పోఁదొ,డంగి రుపమన్యునకు నది బెంగగొలిపె.

తే. చూచి చూడక తనతల్లి లేచుటాది, మరలఁ బన్నుండువఱ కుపమన్యునకును
మీఁగడయొ? వెన్నయో? పెట్టమెక్కి బలియు, టడ్డువడి చిక్కిపోవుటయనుఘటించె.

క. ఈకొంచెతనము పిల్లల, దేకాని వశిష్ఠుఁ డతని దేవియు సుతరా
మేకొంచెమును నెఱుంగరు, వాకొన దాపెయును నెట్లు వాకొన ననువా? 30

ఉ. వారలయిల్లు నాకిళులు వారలగోవులు వాండ్రపాఁడి య
వ్వారలదే సమస్తమును, వాండ్రను గాదని బిడ్డ కెచ్చుగా
నారసి పెట్టుటప్పిదము నానిసువుల్ గసిపెట్టి అత్తపై
నేరము చెప్ప కిప్పనియె నేరము చెప్పుటకన్న మిన్నయా. 31

వ. అని యెంచి ప్రారంభించుటయు. 32

క. ఉపమన్యుఁ డంతకున్ మును, విపరీతము గాఁగ మెక్కు విధ మదియు హఠా
త్తపగత మగుటయు నదియే, నెపమున నానాఁటఁ జిక్కి నీరసమెచ్చెన్. 33

క. వెన్నయు మీఁగడ బావలు, తిన్నా రది నాకు లేదు తేతె మ్మనుచున్
జిన్నతనమ్మున నేడ్చుట, యు న్నందనుఁ గొట్టెఁ దల్లి యుదయించురుషన్. 34

వ. అట్లు గొట్టి యంత నూరకుండక. 35

క. "పెట్టినవారల కెప్పుడుఁ, బుట్టుటయే సాక్షి" వాండ్రు పూర్వజనిమెడం
బెట్టిరి యొరులకు; నీవో, పెట్టవు నీకెట్లు దొరకుఁ బెరుగుందొరకల్. 36

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

చ. అదియునుగాక పూర్వభవమందు శివార్చన యెన్నఁడేని నీ
వెదఁ గుదురైన భక్తి నొకయించుక చేసినవాఁడవేని నీ
కెదియును లేదు నాక పరమేశ్వరుఁ డిచ్చెడి నట్టి పున్నెము
న్నది మఱి వాండ్రి కన్సుఁ దననందనుఁ దల్లి వచింప బాలుఁడున్. 37

శా. పంచాబ్దంబులవాఁడె యయ్యు నెటులో ప్రారబ్ధభాగ్యంబు యు
త్కించిద్దోహద మాచరింప జననిన్ దీనాననం గాంచి నే
నంచద్భక్తిని బోయి కాంచెద శివుం డన్ దేవుఁ డెందుండు? నా
కించం బాపఁగలాఁడె? వాసి నడుగన్ గేల్మోడ్చి సేవించెదన్. 38

వ. ఇట్లు ప్రశ్నించుటయుం దల్లి విసుగుతో నిట్లను. 39

చ అడవులలోనఁ గొండగుహలందున నొక్కపు డుండు సూర్యునం
దుడుపతిబింబమందుఁ బొలుపొందు నొకప్పుడు, నిన్నువంటి కు
ఱ్ఱఁడు గనఁజాల, డాతఁడు పరాత్పరుఁ డెంతటి యోగులేనియున్
జడులె తదీక్షణమ్ము నెడ, శంభుఁగనుంగొను టంత తేలికే! 40

వ. ఇట్లు తల్లి నొడువుటయు. 41

చ. తెలతెల వేఁగుచో బయలుదేఱి నెటో ముకునూటితో ప్రివఁ గొం
డ లనక ముండ్లు నాక గహనంబులు పట్టి శివున్ గనుంగొనన్
దలఁ పొకయశ్వమై తనకు దారిని జూపి వహింప, గేహమం
దలి తనతల్లి వీడి ప్రమదం బలరారఁగ నుత్తరాశకున్. 42

ఆ. ఎంతసేపు శివుని నీక్షించి పూజించి, పాలు మీఁగడయును జాలినంత
యిమ్మటంచు వరము నేఁ గొందు ననుచింత, డక్క నొండు లే దతనికిఁ జింత. 43

సీ. ఏచెట్టునీడనో యెలమిమై హాయిగా నెండ మిక్కుటమైనయెడఁ బరుండు
నేకాయయో? పండో? యొటనేనియు లభింపఁ దిను లేసచో జలంబునె గ్రసించు
మబ్బు పట్టినతఱి మలబిలంబుల వాన వెలియునంతకు నుండి వెలికి వచ్చు
చెంచువారలతోడ స్నేహమ్ము గావించు వ్యాఘ్రాదిభయము త న్నంటకుండ

తే. ఐదువత్సరములబాలుఁ డాత్మ నిట్లు, పాలమీఁగడ లార్జించు భ్రాంతిపుట్టి
శివునిఁ బ్రత్యక్ష మగునట్లు చేసికోఁ ద, లంచి వేఱొక్క చింతను డించి మించి. 44

చ. అడిగిన నెట్టికోరికయు నర్థుల కిచ్చెడివేల్పు కొండలన్
బడి నవయంగ నేమిటికొ? భార్యయు బిడ్డలు వాని కుండిరో?
గొడవ యిదేది లేకయె యొకొండును గొండొకకొండ నుండునో?
యడుగకపోతి నమ్మ నపు డడ్గినఁ జెప్పెడి దాపె సర్వమున్. 45

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

శా. ఏరూపమ్మున నుండునో? అతఁడు లేనే లేదొ రూపంబు? సం
సారం బుండిన జీవనం బెటులొ? సాక్షాత్కారముం గోరి యె
వ్వారే నేగిన దర్శనం బిడునొ? ద్వాఃపాలు రెవ్వర్ లోనికిన్
బోరా దందురొ? యేమొ? నావిశయముల్ పోఁగొట్టువా రెవ్వరో? 46

—• ఉపమన్యున కడవిలో నారదుఁడగుపడుట •—

వ. ఇట్లు నానాగతుల సంశయించుచు నడవింబడి మహేశ్వరదర్శనలాలసుండగు
మనంబుతోఁ బ్రయాణించు నాక్షీరకంఠునకు నయ్యాది దేవతాసంచార యోగ్యం
బగుటం జేసి యటఁ బర్యటించు నారదుం డగుపట్టి వాని కిట్లను. 47

చ. కడుఁ బసివాఁడ వీ విటులు కానల నొంటిఁ జరించె దేల? యి
క్కడ నడయాడు ఘోరమృగకాండము ని న్మననిచ్చునే? మదిన్
దడ యుదయించు వానిభయదధ్వను లించుక విన్న, నీ వెటుల్
వడఁకు లవంబు లేక యిట వర్తిలె దక్కజ మయ్యె నర్భకా! 48

క. తలిదండ్రులు గలవాఁడవొ, కలవాడవయేని యిట్టి కారడవులకున్
దలఁకకనిను మిన్నక వారలు విడుతురె? యెంతయున్ దరం బిది దరమే? 49

వ. వినవలతు నీ చరిత్రంబు సంగ్రహమ్ముగా వివరింపుమనుడు నుపమన్యుండు. 50

తే. తల్లి యున్నది పోయెను దండ్రి యెపుడొ, అలవసిష్ఠునకగుదు మేనల్లుఁ డేను
పాలు మీఁగడ లవి నాకుఁ జాలఁ బెట్టు,మనుచు నేనేడ్వ మాయమ్మ యనియెనిట్లు.

క. శివపూజ సలుపుజంతువు, లవు భాగ్యము నోచినట్టి; వన్యప్రాణుల్
భువి దారిద్ర్యముకతమున, నవయున్ జని కనుము శివు వనమ్ముల యందున్. 52

క. అని నాకుపదేశించినఁ, గనవచ్చినవాఁడ శివుఁడు గనుపడఁ డెచటన్
బనిమీఁద నెచటికేనియుఁ, జనియుండెనొ? యేమొ! లేకిచటనే లేఁడో. 53

చ. శివుఁ డెటులుండు నంచడుగఁ జెప్పెడిదేమొ! మదంబ; ఆపె నే
"నెవఁ డతఁ డెట్టులుండు"నని? యించుకయే నడుగంగలేదు నీ
వవుదువొ? యేమొ? ఆశివుఁడ వానతి యిమ్ము మహాత్మ! కానిచో
శివుఁ డెటులుండునో? యెచటఁ జిక్కునొ? సుంత వచింపు మర్మిలిన్. 54

వ. అని దీనమ్ముగ నత్యంతాసక్తిని బతిమాలుకొను నప్పసికుఱ్ఱ నెక్కుడుగాఁ
బరీక్షింప మనసు రాక జాలిపడి జ్ఞానదృష్టిచేఁ గడచిన యావద్విషయమ్ము
నెఱింగి. 55

చ. ఎవనికొ? పూర్వజన్మమున నెక్కుడు బిల్వదళాలచే సుమా
ధవు యజియించువానికె పదంపడి యీదృశమైన బుద్ధి సం

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

భవమగు, నవ్వశిష్ఠముని మామఁట? వీనికి, వీఁడు నాకు బం
ధు వెటులు కాఁడు, పుత్రులము తోయజసూతికి నేను నాతఁడున్.

క. పాలకొలకు శివు వేడెడి, జాలి యగు న్నాకు, వీని శైశవసుశ్రీ
చాలన్ బ్రశంసనీయము, వాలాయము వీఁడు లోకవంద్యుం డగుఁబో?

తే. పూవు పరిమళించునుగద! పుట్టి తోనె, బాలుఁడగుఁ గాక వృద్ధుఁ డెవ్వా
వీనిజన్మంబు ధన్యంబు వీనిఁగన్న, తల్లిదండ్రులు ధన్యులు ధన్యతములు.

వ. అని మిక్కిలి సంతసించుచు నమాయికశీలుండగు నలకుబ్జునికి వశప
మ్మతో నిట్లను.

క. పసివాఁడవు శివుఁడనఁగా, వసుధేశుఁడొ? లేక రెడ్డొ? పండితుఁడో? యే
పసికుఱ్ఱయొ? వృద్ధుఁడొ? మా,నసమం దెవ్వఁడని యెంచినాఁడవు? కుఱ్ఱా!

క. మూఁగురు!మూర్తుల పేళ్లే, నీ గుఱుతుగ నెఱుఁగవీవు, నీ కెటువలె న
య్యాగమవేద్యుఁ బరాత్పరు, నేఁ గనెడియుపాయ మెట్లు నేర్పుదు? నిను

తే. వడుగు కాలేదు మంత్రమే నిడుదమన్న, శివుఁడు దేవుఁ డెఱుంగుము చెప్ప
నారచుం డండ్రి నన్ను విన్నావొ?లేదొ?ప్రతికథను నాదు పేరుండు యతిని

తే. ఎవరికేని కలహమ్ముల నెవ్వఁడేని, పెట్టుచో వాని నాపేరఁ బిల్తు రింత
కన్న ననుఁగూర్చి చెప్పదుఁగాక నీకుఁ, దెలియ దేనుండు స్వర్గాన దేవవ

వ. అని యప్పసిపాపనికి సులభంబుగా నెంతవఱకు గ్రాహ్యంబగు నంతవఱ
చరిత్రంబు నొడివి శివుంగూర్చి మరల నిట్లనియె.

చ. అతనికె మూఁడుకన్ను లలరారును ఫాలమునం దొకం డెటో!
అతికిరి కన్ను, దానఁ గల దగ్గియటందురు, దాని నెప్పు డా
సితిగళుఁ డుంచు గోప్యముగ, శీర్షమునన్ గడు లేఁత శీతర
శ్మి తనరు, నే ఱొకం డచటఁ జెన్నలరున్, శివుఁడన్న నాతఁడే!

క. ఇరువురు కొమరులు సాక్షా, త్పరమేశ్వరియైన భార్య పరిచర్యాత
త్పరులగు ప్రమథగణంబులు, పొఱిఁబొరి సేవింప శివుఁడు పొలుచున్ గే

క. వెలిబూది మేనినిండన్, గలయం బూసికొను నొక్కగళమున నే
దలరున్ రుద్రాకలమా, లలతో సర్పములు భూషలవి యాయనకున్

చ. మనకు భయమ్ము లేదవి యమాయికసర్పము లేరి నెప్పుడే
నిని గఱవంగఁ బూనెనని నే వినలే, దితరుల్ వచింప రా
యన యవి యట్టివౌటనె భయంపడ కట్లు ధరించు నిట్టిల
చ్చనములు గలు దేవరనె శంకరుఁ డండ్రు శివుం డటం డ్రిలన్.

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY.
Jangamwadi Math, VARANASI,
Acc. No. 8232

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi

Digitized by eGangotri and Sarayu Trust. Funding by of-IKS

CC-0. Public Domain. Jangamwadi Math Collection, Varanasi